హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ఉదయం • హైదరాబాదు • సోమ వారం • 11-4-1977,

THE ANDHRA PATRIKA

Regd. No. H/HD 231

Licenced to Post Without Prepayment

సంపుటం: 64 సంచిక: 11 పుటలు: 6 వెల: 30 పైసలు

మీకు కావలసిన గాల్వనైజుడు, బ్లాక్ షీట్ పైపులకు మరియు పి.వి.సి. పైపులకు సంప్రదించండి:
శ్రీ వెంకటేశ్వర యంటర్ ప్రైసెస్
ఆధర్ రైజుడు హోల్ సేలు డీలర్సు
కళింగ / భారత్ / అపోలో
38/50, మస్తాన్ స్ట్రీటు, పోస్ట్ నెం. 432
కర్నూలు - 1

లోక్‌సభ, అసెంబ్లీల కాలపరిమితి

5 ఏండ్లకు తగ్గించడానికి రాష్ట్రపతి ఉత్తర్వు చాలు: శ్రీ సుందరయ్య సూచన

విజయవాడ, ఏప్రిల్ 11: లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల కాలపరిమితిని ఆరు నుంచి అయిదేండ్లకు తగ్గించేందు కుద్దేశించిన రాజ్యాంగ సవరణబిల్లు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొందాల్సిన అవసరంలేదని మార్క్సిస్టువక్తం నాయకుడు, పాలిట్ బ్యూరో సభ్యుడు అయిన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఇక్కడ సమాచార్‌కు ఆదివారం వాడు తెలియచేశారు.

42వ రాజ్యాంగసవరణ చట్టంలోనే, అందు లోని ఏ నిబంధనలను జరపడం కష్టమని తోచినా దానిని రద్దుచేసే అధికారం రాష్ట్రపతికి ఇవ్వబడిందని అన్నారు. అలాచేస్తే 43వ రాజ్యాంగ సవరణను ఉభయసభలో ఆమోదించేందుకు కాంగ్రెస్ సహకారాన్ని అర్థించాల్సిన అవసరం జనతా ప్రభుత్వానికి ఉండదన్నారు.

తమ వాదానికి మద్దతుగా 42 వ రాజ్యాంగ సవరణ చట్టంలోని 59 వ క్లాజును ఆయన ఉదహరించారు. ఈ క్లాజు ఒకటవ సబ్ సెక్షన్‌లో రాష్ట్రపతికి అలా అధికారం ఇవ్వబడి ఉన్నదన్నారు. (ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించిన రెండేండ్ల అనంతరం ఇలాంటి ఉత్తరువు చేసే వీలుండదు.) ఇలా రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తరువును వీలయినంత త్వరలో ఆ తర్వాత ఉభయ సభల ముందు ఉంచాల్సి ఉంటుంది.

జనతాపార్టీ ప్రభుత్వం ఈ నిబంధనను ఉపయోగించి లోక్‌సభ, శాసనసభల కాలపరిమితిని ఆరేండ్లకు పెంచే నిబంధనను రద్దు చేస్తూ ఉత్తరువు జారీ చేయమని తాత్కాలిక రాష్ట్రపతిని కోరాలి శ్రీ సుందరయ్య సూచించారు. అలా చేయడం నైతికంగా సమర్థనీయమేనని ఆయన అన్నారు. చట్టరీత్యా వచ్చే చిక్కుల విషయంలో కూడా రాజ్యాంగమే జాగ్రత్త పడగలదన్నారు. రాష్ట్రపతి ఉత్తరువులను కోర్టులు విచారించేందుకు వీలులేదన్న వంగతి గుర్తు చేశారు.

ప్రజానుకూల చర్యలకు మార్క్సిస్టుల మద్దతు

జనతా ప్రభుత్వం అమలు జరిపే ప్రజా అనుకూల చర్యలకు తమ పార్టీ పూర్తిగా బలపరచాలదని శ్రీ సుందరయ్య అన్నారు. పారిశ్రాతంత్రాల పునరుద్ధరణ, పైపై నిబంధనలు, పత్రికల మీద విధించిన నిర్బంధాలను తమ పార్టీ బలపరిచిందన్నారు.

మరికొన్ని బాంకుల జాతీయం చేసే విషయం ప్రస్తావించి, కేవలం జాతీయం చేయడం వల్ల ఒరిగేదేమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాంకులను కొన్నింటిని జాతీయంచేసింది. అయితే దానివల్ల ధనికులే లాభం పొందారు. ఈ విషయాన్ని కొత్త ప్రభుత్వం పరిశీలించి అలా జరగకుండా చేయడం అవసర మన్నారు.

అర్థికరంగంలో కొత్త ప్రభుత్వం నత్త నడక నడుస్తోంది. అత్యవసర పరిస్థితి అమల్లోఉన్న కారణంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కొన్ని ఆనర్థదాయకమైన చట్టాలను రద్దుచేసినా, కార్మిక వర్గాలకు లాభించే చర్యలు ఇంకా తీసుకోలేదన్నారు. నిర్బంధ డిపాజిట్ పథకాన్ని రద్దుచేసి, బోనస్‌చట్టాన్ని సవరించి ఉండాల్సిందన్నారు.

యుద్ధకాలంలో తప్ప మరెప్పుడు భవిష్యత్తులో ఏ ప్రభుత్వమూ అత్యవసర పరిస్థితి ప్రకటించడానికి వీలులేకుండా రాజ్యాంగంలోని 352 వ అధికరణాన్ని జనతాప్రభుత్వం సవరించాలని కోరారు. అప్పుడు కూడా ప్రాథమిక హక్కులన్నీ రద్దు కాకుండా చూడాలన్నారు.

అయితేళ్లు అధికారంలో ఉండేందుకు ప్రజల నుంచి అధికారం పొంది, కాలపరిమితి తీరిపోయినా ఇంకా కొనసాగుతున్న శాసన సభలను రద్దుచేయాలన్న శ్రీ జయప్రకాశ్ నారాయణ కోర్కెను శ్రీ సుందరయ్య బలపరిచారు. పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వ విధానం బలపడేందుకు ప్రజాప్రతినిధులను వెనక్కు రప్పించే హక్కు ప్రజలకు ఉండాలని వాదించారు. ఏ నియోజక వర్గంనుంచి ఎన్నికైన అభ్యర్థినైనాసరే అతనికి వోటు వేసిన వోటర్లలో 50 శాతం మంది గనుక కోరితే తప్పనిసరిగా ప్రజాప్రతినిధి వెనక్కు వచ్చే నిబంధన అవసరం అన్నారు.

ఆయా పార్టీలకు పోలైన వోట్ల దామాషా లోక్‌సభ స్థానాలను పార్టీల మధ్య పంపిణీచేసే దామాషా ప్రాతినిధ్యం పద్ధతి అమలు చేయడం బాగుంటుందని సూచించారు. అలాచేస్తే ఏ పార్టీకి మూడింట రెండువంతుల మెజారిటీరాదని, ఏ పార్టీ తన ఇష్టం వచ్చినట్లు, రాజ్యాంగాన్ని సవరించేందుకు వీలుండదని అన్నారు.

దేశంలో రాజకీయ పార్టీల ధృవీకరణ సమీపభవిష్యత్తులో సాధ్యం కాదన్నారు. ఇతర పార్టీలు అంత బలంగా లేనప్పుడే ఇది సాధ్యం. జనతా, కాంగ్రెస్ పార్టీలలోనివారు, దక్షిణ వక్ష శక్తులు ఒకట్టై రెండు పార్టీలు ఏర్పాటు చేసినా, మూడోశక్తి— కమ్యూనిస్టులు— ఉండనే ఉంటుందన్నారు.

శ్రీ దప్పరీ అభిప్రాయం

లోకసభ, రాష్ట్ర అసెంబ్లీల కాల పరిమితిని ఆరేండ్లకు పెంచడానికి మంచి కారణమంటూ ఏమీ లేదని, ఎమర్జెన్సీ మరోక సంవత్సరము పొడిగించబడవచ్చు గనుక ఆసంవత్సరకాలంలో ఎన్నికలేమీ జరుగరాదని పార్టీ కట్టబెడుతుందనే వాదాన్ని ఆయన తిరస్కరించారు. రష్యాలోగల సంబంధాలను తెంచేసుకుంటే వచ్చే ప్రమాదకరమైన ఫలితాలను జనతా ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. అలాగే తన విదేశాంగ విధానంలో మతదురభిమానాన్ని ప్రదర్శించలేదని, అలా ప్రదర్శిస్తే 45 ముస్లిం దేశాలను దూరం చేసుకున్నట్లే, వారి కోపానికి గురి కాగలదని అన్నారు.

బాలట్ పెట్టె ద్వారా ప్రజలు నియంతృత్వ దోరణులను తిరస్కరించారని, ఇక్కడ జనతాపార్టీ విజయం ప్రపంచంలోని నియంత శక్తులకు ఒక గుణపాఠం కాగలదనిఅన్నారు.

దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని సి.పి.ఐ, నక్సలైట్లు బలహీనపరచారని ఆరోపించారు. ఇకముందు జరిగే పోరాటం జనతాపార్టీ, వామపక్ష ప్రజాస్వామ్య శక్తుల మధ్యేనన్నారు.

పాకిస్తాన్‌లో మరో 6 గురి కాల్చివేత

ఇస్లామాబాద్, ఏప్రిల్ 11: పాకిస్తాన్‌లో ఆదివారం జరిగిన మర్పణలలో మరో ఆరుగురిని కాల్చివేసినట్లు, ఈ రెండు లోజల్లో ఇలా కాల్చివేయబడినవారిసంఖ్య 48 కి పెరిగినట్లు తెలిసింది.

కరాచీలో పోలీసులు ప్రతిపక్ష ప్రదర్శకులపై కాల్పులు జరుపగా 5 గురు చనిపోయారు. ముల్తాన్‌లో పోలీసులు కాల్పులు జరపగా ఒకరు మరణించారు. లాహోర్ కాల్పులలో మరణించిన దవుత్యోద్యోగి ఎమెన్ దవుత్య కార్యాలయంలోని స్టీవీ పాటెన్సియరీఅబ్జల్లా ఆలీ అల్ హమ్మనీ అని వారు పేర్కొన్నారు.

ఈ మాజీ ప్రధాని, ఆయన భార్య ఏదో సొంతపనిమీద అనధికారికంగా లండన్ వచ్చారు. లంకాస్టర్ గేటు దగ్గర హైడ్‌పార్కు సమీపాన వీరు కారుఎక్కబోతూ ఉండగా సర్జిమ్ ఆలియా వాడుగా కనిపించిన యువకుడొకడు వారిమీద పలుసార్లు కాల్పులు జరిపారు. అతని వయస్సు 20 లోపేనని అంటున్నారు. అప్పుడు ఆరాధనకు శ్రీ హమ్మనీ నడుపుతున్నాడు.

సంతాన నిరోధక వాక్సిన్ ప్రయోగ పరీక్షలకు గండుకోతుల దిగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 : మూడేండ్ల క్రితం "ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆన్ మెడికల్ సైన్సెస్" వద్ద తయారు చేసిన సంతాన నిరోధక టీకాలతో ప్రయోగ పరీక్షలు జరిపించడానికి గిని నుంచి 25 గండు కోతులను దిగుమతి చేసుకున్నట్లు ఈ ఇన్‌స్టిట్యూట్ బయోకెమిస్ట్రీ విభాగం ప్రధానాచార్యులు శ్రీ జి. పి. తల్వార్ తెలియజేశారు. ఈ గండు కోతులలో 5 మగ 20 ఆడ కోతులున్నాయి. రెండు నెలల క్రితమే ఇవి వచ్చాయి. వాటిని ఇక్కడ ఈ సంస్థ జంతుశాలలో వుంచారు. ప్రయోగాలు విజయవంతమయాక స్త్రీలకు వాడి చూస్తారు.

ఈ టీకాలు (వాక్సిన్) ప్రయోగ పరీక్షలన్నీ పూర్తవడానికి ఐదేండ్లు పట్టవచ్చునని శ్రీ తల్వార్ చెప్పారు. ఇప్పటివరకు అరు దేశాలలో 54 మంది స్త్రీలకు ఈ వాక్సిన్ వాడి చూడగా ఫలితాలు ప్రోత్సాహకరంగా కనుపించాయి.

జాగ్రత్త కోసం ఎంపిక చేయబడిన ప్రథమ దశ పరీక్షలోని మహిళలకు ట్యూబెక్టమీ చేశారు. ఇక వారు గర్భం ధరించలేరు. రెండవ ఘట్టం పరీక్షలు 8 మంది సాధారణ మహిళల విషయంలో బోంబాయి ఆసుపత్రిలోను, ఈ ఇన్‌స్టిట్యూట్ వద్దను ప్రారంభమయాయి. మూడవ దశ ప్రయోగం ప్రపంచంలోని పెక్కు కేంద్రాలలో వందలాది స్త్రీల విషయంలో జరుపబడుతాయి.

ఈ వాక్సిన్ సురక్షితమయినది, సమర్థవంతమయింది, అని తేలింది. ఏ విధంగాను మత్తు, బద్ధకం కలిగించదు. దీర్ఘ కాలం వాడితే ఏవయినా ఇలాంటి లక్షణాలు రావచ్చు నేమోనని గండు కోతులకు ముందుగా వాడి చూడబడినవారు. గండుకోతుల శరీర అవయవ నిర్మాణంలో గర్భధారణకు సంబంధించిన విభాగాలు ఇంచుమించు స్త్రీలలో వలెనే వుంటాయి. గండుకోతులకు పుట్టే పిల్లలు శారీరకంగాను, మానసికంగాను ఆరోగ్యకరంగా వుంటాయో లేదో పరీక్షించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పుట్టకురుపు వ్యాధి అదుపుకు కూడా ఈ వాక్సిన్ ఉపయోగపడవచ్చని డా. తల్వార్ అభిప్రాయం. అయితే దీని గురించి ఇంకా చాలా పరిశోధన జరగాల్సి వున్నది.

లండన్‌లో ఉత్తరఎమెన్ మాజీ ప్రధాని కాల్చివేత

లండన్, ఏప్రిల్ 11: ఉత్తర ఎమెన్ మాజీ ప్రధాని అబ్దుల్లా అహమద్ అల్ హజారీ, ఆయన భార్య, అదేశం దవుత్యోద్యోగిని ఆదివారంనాడు ఇక్కడ ఎవరో గుర్తు తెలియని వ్యక్తి కాల్చి చంపేశాడు. పోలీసులు ఈ సమాచారం తెలియ చేశారు. మరణించిన దవుత్యోద్యోగి ఎమెన్ దవుత్య కార్యాలయంలోని స్టీవీ పాటెన్సియరీఅబ్జల్లా ఆలీ అల్ హమ్మనీ అని వారు పేర్కొన్నారు.

ఈ మాజీ ప్రధాని, ఆయన భార్య ఏదో సొంతపనిమీద అనధికారికంగా లండన్ వచ్చారు. లంకాస్టర్ గేటు దగ్గర హైడ్‌పార్కు సమీపాన వీరు కారుఎక్కబోతూ ఉండగా సర్జిమ్ ఆలియా వాడుగా కనిపించిన యువకుడొకడు వారిమీద పలుసార్లు కాల్పులు జరిపారు. అతని వయస్సు 20 లోపేనని అంటున్నారు. అప్పుడు ఆరాధనకు శ్రీ హమ్మనీ నడుపుతున్నాడు.

డి. ఎం. కె. అధ్యక్ష పదవికి కరుణానిధి రాజీనామా

మద్రాసు, ఏప్రిల్ 11 : శ్రీ ఎం. కరుణానిధి ద్రవిడ మున్నేత్ర కజగం (డి. ఎం. కె.) అధ్యక్ష పదవినుంచి రాజీనామా చేయటానికి నిశ్చయించినట్లు ప్రకటించారు.

ఆదివారం పొడవుగా ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన రాజీనామా లేఖను పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఆర్. నెడుంజెలియన్‌కు పంపానని, రాజీనామాను ఆదివారం నుంచే ఆమోదించవలసినదిగా అభ్యర్థించానని శ్రీ కరుణానిధి తెలియజేశారు.

పార్టీ సర్వసభ్య మండలిలోను, కార్యవర్గంలోను చాలామంది సభ్యులు తాను అధ్యక్షుడుగా కొనసాగాలని కోరుతున్నప్పటికీ అతి సన్నిహితులైన మిత్రులు కొందరు తనను తొలగించటానికి సంతకాల ఉద్యమం ప్రారంభించినట్లు, తనకు విశ్వాసనీయంగా తెలియవచ్చిందని శ్రీ కరుణానిధి చెప్పారు. అలాంటి ఉద్యమం, కొద్దిమందే ప్రారంభించినప్పటికీ, పార్టీ క్రమశిక్షణను, జక్కతను చెడగొడుతుందన్నారు. పార్టీని కాపాడటం కోసం అధ్యక్ష పదవి నుంచి వైదొలగుతూ తన రాజీనామాను ఆమోదించవలసినదిగా పార్టీ ప్రధానకార్యదర్శిని అభ్యర్థించానని ఆయన తెలిపారు. తాను అధ్యక్ష పదవిని నిర్వహించిన సమయంలో సహకరించి పని చేసినందుకు ప్రధానకార్యదర్శి, కోశాధికారి, సర్వసభ్యమండలి కార్యవర్గము తదితర కార్యనిర్వాహకులకు శ్రీ కరుణానిధి కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ కరుణానిధి రాజీనామాపై నిర్ణయం తీసుకునేందుకు డి. ఎం. కె. జనరల్ కౌన్సిల్ త్వరలోనే సమావేశమవుతుందని పార్టీ కోశాధికారి శ్రీ కె. అంబళగన్ విలేకరులకు చెప్పారు.

అధ్యక్షుని రాజీనామా విషయంలో పార్టీ నియమావళిలో ఏమీలేదని, ఉన్నతపదవిలో వున్నవారు తమ రాజీనామాను తన తరువాత ఉన్నతపదవిలో వున్నవారికి సమర్పించవలసి వుంటుందని, రెండవ స్థాయిలో వున్న వ్యక్తి ఆ రాజీనామాను ఆమోదించడమో లేదా జనరల్ కౌన్సిల్ ముందు వుంచడమో చేయవలసి వుంటుందని, ఏది ఏమైనా శ్రీ కరుణానిధి అధ్యక్షులుగా వుండాలో పోవాలో నిర్ణయించవలసింది జనరల్ కౌన్సిలేనని శ్రీ అంబళగన్ చెప్పారు. ఈ సమస్య విషయంలో తాము తటస్థులనే నన్నారు.

ఎన్నికలలో వోడిపోయిన తరువాత పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, తాను రాజీనామా యిస్తామన్నామని, అయితే పార్టీ కేంద్ర కార్యవర్గం అందుకు అంగీకరించలేదని శ్రీ అంబళగన్ చెప్పారు. శ్రీ కరుణానిధి రాజీనామా తమకు విభ్రాంతి కలిగించిందన్నారు.

వాతావరణము

హైదరాబాదు, ఏప్రిల్ 11 నగరంలో బుధవారం వాతావరణం వివరాలు.
గరిష్ఠ ఉష్ణోగ్రత 39 సెం.
కనిష్ఠ ఉష్ణోగ్రత 25 సెం.
గాలిలో తేమ 17 శాతం



జనతాపార్టీ నాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి శనివారం నాడు హైదరాబాదులో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించినప్పటి చిత్రం. ఆయనకు కుడివైపున శ్రీ శీతల్‌సింగ్ లాన్కరీ, ఎడమవైపున శ్రీ యడవల్లి శివరామశాస్త్రి ఆసీనులై వున్నారు.

9 మందితో గుజరాత్ జనతా ప్రంట్ మంత్రివర్గం నేడే పదవీ స్వీకారం

అహ్మదాబాద్, ఏప్రిల్ 11: గుజరాత్‌లో శ్రీ బాబూ భాయ్ పటేల్ నాయకత్వాన జనతాప్రంటుమంత్రివర్గం నేటి ఉదయం 9—30 గంటలకు పదవీ ప్రమాణ స్వీకారం చేస్తుంది.

ఈ నూతన మంత్రివర్గంలో 9 మంది మంత్రులు వుంటారు. వీరు అంతా కేబినెట్ హోదా కలవారే. 1975 జూన్‌లో అధికారంలోకి వచ్చివుండిన ప్రంట్ మంత్రివర్గంలో సభ్యులుగావుండినవారే.

నూతన మంత్రివర్గ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ శ్రీయుతులు మానెక్ లాల్ గాంధి, కేమూభాయ్ పటేల్, భాయిలాల్ కంట్రాక్టరు, నవీనచంద్ర బరాట్, పోపట్‌లాల్ వ్యాస్, లల్లూభాయ్ షేట్, నావల్‌భాయ్‌షా, మక్రాండ్ దేశాయి.

కొంతకాలం తరువాత మంత్రివర్గం విస్తరణకు అవకాశం వుందని శ్రీ బాబూ భాయ్ పటేల్ చెప్పారు.

కేరళలో 13 మంది కొత్తమంత్రులు నేడే ప్రమాణ స్వీకారం

తిరువనంతపురం, ఏప్రిల్ 11: కేరళలో మరో 13 మంది కొత్తమంత్రులు సోమవారంనాడు ప్రమాణస్వీకారం చేస్తారు. వీరితో కాంగ్రెస్ అధ్యర్యాన ఏర్పాటైన మంత్రివర్గం బలం 15 కాగలదు. ఇది వరకటి శ్రీ అచ్యుతమేనన్ మంత్రివర్గ బలం కూడా ఇంతే.

కొత్తమంత్రుల జాబితాను ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్ ఆదివారం సాయంత్రం గవర్నరు శ్రీ వాంచూకు సమర్పించారు. అనంతరం వీరిని మంత్రులుగా నియమిస్తూ రాజభవనం నుంచి ఒక ప్రకటన వెలువడింది. శ్రీ కరుణాకరన్ మినహా నలుగురు కాంగ్రెస్‌వారు, సి. పి. ఐ. అభ్యర్థులందరు, కేరళ కాంగ్రెస్‌కు చెందిన శ్రీ ఇ. జాన్ జాకబ్ మొదటిసారి మంత్రులు కాబోతున్నారు. మిగతా 7 మంది ఇదివరకటి మంత్రివర్గంలోని వారే. మంత్రుల అందరిలోనూ చిన్నవాడు శ్రీ పూమెన్ చండి. వయస్సు 33 సంవత్సరాలు. అందరిలోనూ పెద్దవాడు శ్రీ జాన్ జాకబ్. ఆయన వయస్సు అరవై మూడేండ్లు.

ఈరోజు ప్రమాణస్వీకారం చేసే మంత్రుల పేర్లు: వీరు శ్రీ ఎం. కె. హేమచంద్రన్, పూమెన్ చండి, కె. శంకరనారాయణన్, కె. కె. బాలకృష్ణన్ (వీరంతా కాంగ్రెస్), పి. వి. వాసుదేవన్ నాయర్, జె. చిత్తరంజన్, కందలాత్ కున్హంబు- (సి. పి. ఐ.), కె. ఎం. మణి, కె. నారాయణ కురుప్, ఇ. జాన్ జాకబ్ (కేరళ కాంగ్రెస్), కె. అవూ బదిర్ కుట్టినాహ్ (లీగ్) జేబీ జాన్, కె. ఎంక జాక్సన్ (ఆర్. ఎస్. పి.)

జి. ఎస్. ఐ. 4 వ తరగతి సిబ్బంది "ధరణా" నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 11: జియలాజికల్ సర్వే కార్యాలయాలముందు 26,27 తేదీలలో "ధరనా" జరపాలని జిఎస్ఐ 4వ తరగతి సిబ్బంది సంఘాలు, ఇతర ఉద్యోగుల సంఘాల నిర్ణయించాయి. ఈ సంఘాల సమాఖ్య దక్షిణాది ప్రాంతం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. రామకృష్ణయ్య ఆదివారంనాడు ఈ విషయాన్ని ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేశారు.

మే 23 నుంచి 28 దాకా వరుసగా నిరాహారదీక్షలు కొనసాగిస్తారని కూడా ఆయన పేర్కొన్నారు.

ఆఫీసు గుమాస్తా భార్యపై అఘాయిత్యం: అధికారి అరెస్ట్

లక్నో, ఏప్రిల్ 11 : ఉత్తరప్రదేశ్ వ్యవసాయశాఖకు చెందిన ఒక అసిస్టెంట్ డైరెక్టరు, తన ఆఫీసు గుమాస్తా భార్యను అక్రమంగా నిర్బంధించి, అత్యాచారం జరపటానికి యత్నించిన ఆరోపణలపై అరెస్టు చేయబడ్డారు.

పోలీసు కథనం యీ విధంగా వుంది: ఆ అసిస్టెంట్ డైరెక్టర్ గుమాస్తాను, గుమాస్తా భార్యను తన గృహంలో టెలివిజన్ కార్యక్రమం చూడటానికి ఆహ్వానించారు. కొంత సేపైన తరువాత వీరిద్దరి మీద ఆయన గుమాస్తాను బయటికి పంపి, అతని భార్యను చెరచటానికి యత్నించాడు.

అధికారి చర్యకు చిత్తరపోయిన ఆయువతి, ఆ భవనం మహాడవ అంతస్తు నుంచి దూకింది. తీవ్రంగా గాయపడిన ఆ గుమాస్తా భార్యను తరువాత ఆస్పత్రిలో చేర్చారు.

గ్రామీణుల ఇళ్లదగ్గరే వైద్య సౌకర్యం: గవర్నర్ సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 11: గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వారి ఇళ్లవద్దే వైద్య సౌకర్యం లభించేట్లు చూడాలి. గ్రామీణ వైద్యశాలలలో ఆలోపతితోపాటు, హోమియోపతిని కూడా కలిపి వైద్యంచేసే అవకాశాలు కలిపించాలి అని రాష్ట్ర గవర్నరు శ్రీ బి. జి. దివాన్ ఆదివారం ఇక్కడ సూచించారు. డా. జయసూర్య హోమియో ప్రభుత్వ వైద్య కళాశాల సదస వార్షికోత్సవం, డా. హనియన్ 222 వ జన్మదినోత్సవ సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన ఈ సూచన చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్లు సొంత ప్రాక్టీసు ప్రారంభించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉద్యోగాల్లో చేరి కొంత కాలం వారు పనిచేయాలి. అవి వారికి శిక్షణా కేంద్రాలు కావాలి అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఆలోపతి వైద్యానికి జరిగే బడ్జెట్ కేటాయింపులలో 10 శాతం హోమియోపతి, ఆయుర్వేదం వైద్య విధానాల అభివృద్ధికి వినియోగించాలి అని కూడా శ్రీ దివాన్ సూచించారు.

కేంద్ర ప్రభుత్వ హోమియోపతి సలహాదారుడు డా. జగల్ కిశోర్ ప్రసంగిస్తూ రాష్ట్రాలలోని కేంద్రఆరోగ్య సభకం కేంద్రాలలో ఒక హోమియోపతి డాక్టరును, ఒక ఆయుర్వేదం డాక్టరును నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దేశంలో హోమియో కళాశాలల నుంచి ఉత్తీర్ణులై వచ్చే డాక్టర్లకు ఉద్యోగావకాశాలు ఇందువల్ల మెరుగు కాగలదని అన్నారు. హోమియోపతి వైద్యం కనిపెట్టిన డా. హానిమన్ ప్రతిష్ఠ ఉండగానే ఈ చికిత్సా విధానం భారతదేశంలో 1810 లో అడుగు పెట్టిందన్నారు. హోమియోపతి వైద్యం ఏయే సందర్భాలలో, ప్రాంతాలలో అనుసరించవచ్చునో నిర్ణయించాలన్నారు. వైద్యం అనేభాజ్యమైనది. అందులో హోమియోపతికి ప్రముఖ స్థానం ఉంది అని చెప్పారు.

ప్రారంభంలో ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ బి. సి. గంగోపాధ్యాయ డా. హానిమన్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాలు డా. పి. నాగభూషణం గవర్నరుకు స్వాగతం చెప్పారు.

4 పార్టీల విలీనం సమస్యపై నిరయానికి ఢిల్లీలో సమావేశం

కలకత్తా, ఏప్రిలు 11

విలీనం సమస్యపై నిర్ణయానికి జనతా పార్టీలోని నాలుగు పార్టీలు ఈ నెలలోనే ఢిల్లీలో సమావేశమవుతాయని కేంద్ర విద్యా మంత్రి శ్రీ పి. సి. చుందర్ ఆదివారం యిక్కడ జరిగిన ఒక సభలో ప్రకటించారు. తమది మిశ్రమ మంత్రివర్గం కాదని, ఒకే పార్టీదని తెలిపారు.

కేంద్రమంత్రి శ్రీ ఫెర్నాండెజు ఆదివారం కిశోర్‌లో మాట్లాడుతూ జనతాపార్టీ ప్రభుత్వం సమ్మతతో కలసి కట్టుగా పనిచేస్తుందని విశ్వాసం వెలిబుచ్చారు. మే 1వ తేదీన నాలుగు పార్టీల విలీనం జరిగితే ఇక వేర్వేరు పార్టీల పేరుతో పిలవడం ఇర గదని స్పష్టం చేశారు. సి. ఎల్.డి కూడా చివరకు జనతాలో విలీనం కాగలదనే భావిస్తున్నామన్నారు. భిన్న సిద్ధాంతాలవల్ల నిశ్వాసం గలవారు వర్గాలుగా ఏర్పడడం పెద్ద సంస్థలో సహజమేనన్నారు.

సమ్మెలు, లాకౌట్లపట్ల శ్రీ ధారియా ఆందోళన

పూనే, ఏప్రిల్ 11: దేశంలోని కొన్ని ప్రాంతాలలో సమ్మెలు, లాకౌట్‌లు, జరుగుతుండటంవల్ల కేంద్ర వాణిజ్య, పౌర సరఫరాలు, సహకారశాఖల మంత్రి శ్రీ మోహన్ ధారియా తమ ఆందోళనను వెల్లడించారు.

ఆదివారం యిక్కడ మహారాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల మండలి సమావేశంలో మాట్లాడుతూ ఆయన యిలా చెప్పారు.: "అవాంఛనీయమైన పద్ధతులను కనిపెట్టేందుకు నా మంత్రివర్గంలో ఒక నిఘా విభాగము ఏర్పాటు చేయబడింది. అక్రమ లావాదేవీలు జరిపే వారిపై, వారిని ప్రోత్సహించేవారిపై చర్య తీసుకోవడం జరుగుతుంది. వారిజాబితా తయారు చేయబడుతుంది. నిఘావిభాగానికి సంబంధించినవారు నాకు తప్ప యితరుల కెవ్వరికీ తెలియడానికి వీలుండదు.

"ఉత్పత్తిని, ఎగుమతులను పెంపొందించే యువపారిశ్రామిక వేత్తలకు అడికారులను అడ్డు రానివ్వము. వ్యాపారుల, పారిశ్రామిక వేత్తల నిజమైన కష్టనష్టాలను వింటాము. ధరల స్థిరీకరణ కృషిలో సహకరించాలని వ్యాపారుల కోరుతున్నాను.

సమ్మెలు, లాకౌట్ల అధ్యాప్త పరిస్థితికి పోనివ్వరాదు. సమస్యల పరిష్కారానికి కమిటీలను ఏర్పాటు చేయాలి."

ఎగుమతులను పెంచే, స్వావలంబనను సాధించే దృష్ట్యా నూతన దిగుమతి విధానమును సరళీకరణ ప్రయోజనకరమైనదిగా చేయడం జరుగుతుందని, ఈ విధానం ముసాయిదా ప్రస్తుతం పరిశీలనలోవుందని శ్రీ ధారియా చెప్పారు.

మహారాష్ట్రలో కాంగ్రెసు ప్రభుత్వం రాజీనామా యివ్వాలని శ్రీ ధారియా, తమకు సత్కారం జరిపిన సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. ఐదేండ్ల పదవీ కాలం పూర్తి చేసిన రాష్ట్ర కాంగ్రెసు ప్రభుత్వాలన్నీ కూడా బహిరంగా రాజీనామా చేయాలని, అధికారంలో వుండేందుకు నైతిక హక్కు వాటికి లేదని ఆయన అన్నారు. మహారాష్ట్రలో మెజారిటీ లోక్‌సభ స్థానాలను జనతాపార్టీ గెల్చుకున్నది గనుక ప్రస్తుత ప్రభుత్వము ప్రజా మద్దతును కోల్పోయిందన్నారు.

దేశంలో గరల పరిస్థితిని గురించి చర్చించేందుకు కేంద్రమంత్రి మండలి తాలూకు ఆర్థిక వ్యవహారాల ఉపసంఘం నేడు ప్రధాని శ్రీ మురార్జీ అధ్యక్షతన ఢిల్లీలో సమావేశ మవుతోంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు వీలుగా శ్రీధారియా యిక్కడ యీ రోజు కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు.

వినోదపు పన్నువల 7 లక్షలు ఆదాయం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11: ఈ సంవత్సరము వినోదపు పన్ను మూలంగా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీకి రు. 7 లక్షలు ఆదాయము వచ్చిందని గత సంవత్సరము దీనివలన వచ్చిన ఆదాయము 3.5 లక్షలని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ డి. వెంకటేశ్వరరావు తెలియజేశారు.

జనంమీదుగా బస్సు పోయి 7 గురి మృతి

కలకత్తా, ఏప్రిల్ 11: దక్షిణ కలకత్తాలో ఆదివారం మధ్యాహ్నం కాలిబాటమీద నడుస్తున్న జనంమీదుగా ఒక ప్రైవేటుబస్సు పోయి ఫలితంగా ముగ్గురు పిల్లలతోసహా ఏడుగురు చనిపోయారు. మరో 24 మంది గాయపడ్డారు. వీరిలో 8 మందికి తీవ్ర గాయాలయాయి.

ముందువెడుతున్న ఒక శకటాన్ని దాటవేసుకొని పోవడంలో ఒక స్కూలుముందు ఈ బస్సు పేవ్‌మెంటు మీదకు పోయింది. బస్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవరు పరారీలో వున్నాడు.

విజయనగరంలో చర్మాల శుద్ధి పదును కర్మాగారం

బొంబాయి, ఏప్రిల్ 11: ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో చర్మాల శుద్ధి, పదును చేసే కర్మాగారానికి మే 12న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవంచేస్తారని ఆంధ్రప్రదేశ్ టానరీస్ లిమిటెడ్ అధ్యక్షులు శ్రీ కె. జయభారతరెడ్డి ఆదివారం యిక్కడ చెప్పారు.

ఈ ఫాక్టరీలో సాలీనా 2 లక్షల చర్మాలను శుద్ధి చేసి పదును చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఆఫీసు గుమాస్తా భార్యపై అఘాయిత్యం: అధికారి అరెస్ట్

లక్నో, ఏప్రిల్ 11 : ఉత్తరప్రదేశ్ వ్యవసాయశాఖకు చెందిన ఒక అ

డాక్టరు కావాలనుందా ?

1970 నుండి 1976 వరకు 732 మంది డాక్టరయినారు

మా పద్ధతి వదిలి, ఈ రికార్డును దేశం మొత్తంలో ఏ సంస్థా సాధించలేదు.

1976 లో మెడికల్ సంస్థల్లో ఉత్తీర్ణులు :

10052 10073 10106 10192 10219 10223 10249 10274
10280 10306 10324 10371 10381 10400 10427 10444
10467 10468 10514 10577 10617 10624 10632 10647
10736 10823 10848 10849 10870 10888 11005 13052
13055 13082 13111 13112 13113 13195 13197 13212
13214 13271 13302 13307 13348 13400 13622 13839
13887 13930 13957 13959 14003 14063 14112 14249
14321 14358 14377 14420 14421 14450 14604 14695
14839 14892 14894 14900 14994 15160 15247 15248
15261 17199 17215 17242 17269 17342 17370 17459
17739 17744 17830 19001 19010 19014 19019 19037
19038 19039 19040 19053 19065 19099 19175 19176
19184 19310 19361 19440 19467 19882 19912 20038
20081 21062 22239 22433 22674 22751 23001 23195
26106 26151 26369 26465 28007 28031 28048 28052
28054 28138 28171 28210 28245 28273 28274 28280
28314 28319 28339 28341 28350 28374 28382 28490
28504 28524 30304

ఈ విధంగా నివరంలను వివరించినా ప్రచురించినా ? వాస్తవం చూడండి. నేడే ఒక కార్డు వ్రాయండి పూర్తి వివరాలకు :

అడ్మిషన్లు: ఏప్రిల్ 25 నుండి

బాలికలకు మాత్రమే హాస్టలు వసతి గలదు.

రవి కళాశాల

బ్రాడీపేట : : గుంటూరు-2

స్థాపితం : 1957

C. V. N. రావు M.A.,
డైరెక్టర్

ఫోన్స్ : 20917, 21192, 21545

C. రూపాదేవి M.A., M.Ed,
ప్రిన్సిపాల్.

Suvarna

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

(ఇంజనీరింగు డిపార్టుమెంటు)

సిటీ ఇంజినీరు వారి కార్యాలయము,
వార్మల్ డివిజన్ నెం. 1,
మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు,
ముషీ బజారు, హైదరాబాదు — అతి. వ్రా.

No. 7/PRS/77

టెండరు నోటీసు

No. 1/CE/DB/77—78 — Dated. 4—4—1977

వరుస నెం.	పని పేరు	పని పూర్తికి కాల పరిమితి	టెండరు పెట్టుటకు అర్హత
1.	1977—78 సంవత్సరమునకు గాను ఇంజనీరింగ్ డివిజన్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదుకు నిర్మాణపు సామాగ్రి వస్త్రాలు సరఫరా చేయుట.	1 నెల	రిజిస్టర్డ్ అయ్యి కాంట్రాక్టర్లు మరియు, ఫర్నులు, ఏజన్సీ మరియు క్వారీవాళ్ళు మొదలగు

1. మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదువారు రిజిస్టర్డైన కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు 19—5—77వ తేది సాయంత్రం 3—00 గంటల వరకు సిటీ ఇంజనీరు, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారిచే అందుకొనబడి అదేరోజు సాయంత్రం 4—00 గంటలకు తెరువబడును. టెండరుదారుని యొక్క ప్రతినిధులు టెండరు తెరచు సమయమున హాజరు అగుటకనుమతింపబడెదరు.
2. టెండర్లు అందుకొను నిర్ణీత తేది అసాధారణ సెలవు దినమైనచో, సదరు టెండర్లు ఆ మరునాడు ఇదివరకే నిర్ణయించబడిన కాలము వరకు అందుకొనబడి, పైన తెలిపిన విధముగా తెరువబడును.
3. ఆసక్తిగల టెండరుదారులు టెండరు నోటీసు వగైరాలయొక్క నెట్టు ఒకటికి అమ్మ కవువన్నుతో సహా రు. 5—15 చెల్లించి సిటీ ఇంజనీరు మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారికి దరఖాస్తు చేసినచో వివరమైన టెండరు నోటీసు, షెడ్యూళ్లు, స్పెసిఫికేషన్లు మరియు ప్లానులు సన్నంజి చేయబడును. ఈ నిర్ణీత సొమ్ము స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారి పేర మునిసిపల్ కార్పొరేషన్ ఖజానాలో చెల్లింపవలెను. సదరు చలానా టెండరు డాక్యుమెంట్లకై వంపు ధరఖాస్తునకు జతపరిచి పంపవలెను. మనీయార్డర్లు, చెక్కులు, అంగీకరింపబడవు. ధరఖాస్తు సొమ్ముగా ఏదైనా షెడ్యూళ్ల బ్యాంకు నుండి పొందిన డిమాండు డ్రాఫ్ట్ అంగీకరింపబడును. టెండరు షెడ్యూళ్ల సన్నంజి కొరకు చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇచ్చుటగానీ, లేక సరిపెట్టుట గానీ జరుగదు.
4. టెండర్లు డిపార్టుమెంటువే సన్నంజి చేయబడిన నిర్ణీత ఫారములలో మాత్రమే దాఖలు పరచవలెను. టెండర్లు సీలువేసిన కవర్లలో ఉంచి, పైన భాగమున పైన తెలిపిన పని కొరకు "టెండరు" మరియు తెరచుతేది వ్రాయవలెను.
5. టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు సిటీ ఇంజనీరు మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారి కార్యాలయమునకు 15—4—77 తేదికి మించకుండా చేరవలెను. ఆపైన తరువాత అందుకొనబడిన దరఖాస్తులు సాధారణముగా పరిశీలింపబడవు. టెండరు డాక్యుమెంట్లు సిటీ ఇంజనీరు యొక్క డ్రాయింగ్ బ్రాంచి మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారి కార్యాలయమునందు 16—4—77 నుండి 18—4—77వ తేదీ వరకు ఆఫీసు పనివేళలలో అమ్మకమునకు లభింపగలవు.
6. అనర్హులు టెండరుదారులపైన తెలిపిన, ధరఖాస్తు సొమ్మును టెండరు నోటీసులో తెలిపిన విధముగా చెల్లించి, సదరు టెండరును తప్పక జతపరచి పంపవలెను. చెక్కులు గానీ లోఖ్యపత్రాలు గానీ అందుకొనబడవు. ధరఖాస్తు సొమ్ము చెల్లింపుయొక్క చలాను లేక డ్రాఫ్ట్ నెంబరు కవరుపై భాగమున తప్పక వ్రాయవలెను. పై విధానమైన సమాచారము లేకుండా అందుకొనబడిన టెండర్లు నిరాకరింపబడును.
7. 5, 6, నరతులను అనుసరించని టెండర్లు అచ్చితముగా నిరాకరింపబడును.
8. బిజదువు పొందిన టెండరుదారుల యొక్క రన్నింగ్ బిల్లుల నుండి కంట్రాక్టు విలువలో 7½శాతం సొమ్ము దరిమిలా సెక్యూరిటీ డిపాజిటు మరియు అదనపు సెక్యూరిటీ డిపాజిట్లుగా తీసుకొనబడును.
9. మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదులో సహాయ నిబంధనల ప్రకారం గతంలో రిజిస్టరుకాని టెండరుదారులు, అవసరమైన లాంచనములను పూర్తి చేసి నిర్ణయించబడిన మొత్తమును చెల్లించి, టెండరు డాక్యుమెంట్లు కొనుగోలుకు ముందుగా తమ పేర్లను రిజిస్టరు చేయించుకొనవలెను.
10. సకారణములను తెలుపకుండా ఏదైనా లేక అన్ని టెండర్లను నిరాకరించు అధికారమును స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారు రిజర్వు చేసుకొని ఉన్నారు.
11. టెండరు దారులు గతంలో తమకు ఇచ్చుటంటి పనులను నిర్వహించుటలో గల అనుభవమును తెలుప వలెను.
12. షెడ్యూలులో టెండరుదారులు మొత్తము సొమ్ముతో బాటు ప్రతి బిడ్డుకును వారి యొక్క రేట్లను అక్షరములలో మరియు అంకెలలో తెలుపవలెను.

(సం) టి. లక్ష్మణరావు,
బి. ఇ., బి.ఎం. ఇ., (సి. కాన్)
సిటీ ఇంజనీరు,
మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు.

పోయినవి

తి 4—4—77 కమ్మనులుండి హైదరాబాదు బస్సు ప్రయాణా సందర్భమున మూడు హైబ్రిడ్ పోయినవి. గుర్తించిన వారు టి. ఇ. టి. సికింద్రాబాదు—తిరిగి నాకు తెలియ పరచగలరు. తగిన బహుమతి పొందగలరు.

మిషినరీ

అన్ని రకములైన పరికరాలు హైజాలో పరిశ్రమించేవు, పింటింగ్ ప్రెస్ సామిల్లు యంత్రములు లభించును. వెంటనే సరుకు ఇవ్వబడును. వివరాలకు కొనుగోలు పత్రికా కూపన్ గమనించండి. MODI, 27/E, Post Office Street, Madras-1

టెక్నికల్ ఎడ్యుకేషన్

Classes "Vidyadarsh"
Phone: 4003.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే జరుపబడు అగ్రికల్చర్ అండ్ ఇంజనీరింగ్ లోయర్, హైయర్ పరీక్షలకు 4 నెలల శిక్షణ పొందుటకై 8వ క్లాసు స్కూలు లేక ఎస్. ఎస్. సి., ఇంటర్ మీడియట్ స్కూలు లేక సెకండరీ అయిన విద్యార్థులు విద్యార్థులు మండి దరఖాస్తులు కోరబడు చున్నవి. హాస్టలు వసతి గలదు. ఉద్యోగం స్వయంగా పొంద గలరు. ఈ కోర్సులలో స్కాలర్షిపు వారు అగ్రికల్చర్ డిపార్టుమెంటు లోను, హైస్కూల్సు నందు, పంచాయతీ సమితులలో టీచర్సుగను ఫీల్డుమెన్, ఫీల్డు అసిస్టెంట్స్‌గను మరియు ప్రాయింగు మాస్టర్సుగను పని చేసి నెలకు రు. 375 నుండి 600 వరకు జీతము పొంద వచ్చును. "పోస్టల్ ట్యూషన్" కూడా కలదు. ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్య ప్రాంతములలోను పరీక్షా సెంటర్లు కలవు. పూర్తి వివరములు, అప్లికేషన్స్ కావలసినవారు దిగువ ఏ చిరునామా నుండి యైనా రు.2—00లు. ఎం. ఒ. చేసి పొందవచ్చును.

PRINCIPAL,
S.S.V.I. Institute, (Estd:1968)
Meharnagar, Kakinada-3. OR
H.No. 194 S. R. T. (LowCost)
Sanjeeva Reddy Nagar,
Hyderabad-500038.

మూడవ అఖిలభారత పారిశ్రామిక వ్యవసాయ ప్రదర్శనలో సాంస్కృతిక కార్యక్రమాలు

1. బిహిస్, మింక్ కాయిదాలతో గెలుపొందినవారికి సిరిసిరిమువ్వ పిల్లలకు కృష్ణ, కాన్సెప్టు వారు బహుమతులు అందజేశారు.
2. ఆర్కు పోటీలలో, స్త్రీలకు కాయిదాలతో పోటీలలోను, 'సాహసగీతాల' పిల్లలకు వారు మరియు అండ్ మరియు కంజ్రెస్ వారు బహుమతులు అందజేశారు.
3. కైట్ మ్యూజిక్, క్లాసికల్ మ్యూజిక్ మరియు యాక్టింగ్ పోటీలలోను గెలుపొందిన వారికి 'బంగారక్క' పిల్లలకు జీతలక్ష్మి పిల్లలకు వారు బహుమతులు అందజేశారు. వారికి మా అభినందనలు. యువకులు పిల్లలు మా అభినందనలు.

బిహిస్ మరియు మింక్ కాయిదాల పోటీలలో గెలుపొందిన అభ్యర్థుల పేర్లు :

బ్యాడ్మింటన్— 1. పి. సెకండ్ బహుమతి 2. పి. మీనాక్షి.

కాగ్, కాంగ్, తలల మరియు కోలు

కాగ్:— 1. ఎల్. శంకరాచార్ ఎస్ 2. ఎస్. విజయలక్ష్మి

కాంగ్:— 1. దేవుడు

తలలు:— ఎస్. వెంకటేశ్వరరావు

కోలు:— 1 కె. వెంకటేశ్వరి.

విండ్ వాయిద్యాలు :

మువ్వలిచ్చాడు:— 1. బి. శంకర్
ట్రంపెట్:— 1. జి. తాతారావు
క్లారినెట్:— 1. పి. శంకరరావు
2. పి. బోగేశ్వరరావు.
సాక్సాఫోన్:— 1. ఎస్. సీతారాము
క్లారినెట్:— 1. అప్పారావు.

హార్మోనియం, లలితసంగీతం, క్లాసికల్ సంగీత విశేషాలతో ఇవ్వబడింది.

కైట్ మ్యూజిక్ పోటీలలో గెలుపొందినవారు :

1. ఇ. కుటుంబరావు. 2. పి. సుధాకుమార్
పిల్లలు ప్రాథమికం:— 1. జి. సుధాకుమార్. 2. సిహెచ్. రామకృష్ణ.

క్లాసికల్ మరియు మిమిక్రి పోటీలలో గెలుపొందినవారు :

క్లాసికల్ మ్యూజిక్: 1. పి. సుధాకుమార్ 2. ఎస్. పి. కె. ఆచార్య
మిమిక్రి:— 1. టి.ఎస్.ఎస్. ఆర్. శర్మ 2. కె. ఎస్. ఎస్. రావు.

క్విజ్:— క్విజ్ పోటీలో గెలుపొందినవారు :

సబ్‌జూనియర్:— 1 టి. వి. కె. కామేశ్వరి. 2. ఎస్. సిహెచ్. ఆచార్య.
జూనియర్:— 1. పి. సత్యనారాయణ. 2. ఎస్. కాళ్ళ శివరామయ్య.
సీనియర్:— 1. పి. సత్యనారాయణ. 2. ఎస్. కాళ్ళ శివరామయ్య.

సబ్‌జూనియర్:— 1. పి. శ్రీనివాసరావు.
2. బి.జయ్.
జూనియర్:— 1. ఎస్. అడిలిక్ష్మి (జీనియర్) 2. టి. శాంతి. ఎస్. లక్ష్మి
సీనియర్:— 1. బి. ఎం. సత్యనారాయణ (జూనియర్) 2. పి. సుధాకర్.

ఇంకా అనేకమంది తృతీయ, కన్సోలేషన్ బహుమతులు పొందారు.

ప్రముఖులకు విజ్ఞప్తి:— విశేషంగా విదేశ పారిశ్రామిక సమావేశాలలోను వివిధోత్పత్తులు వారి ప్రదర్శనలు అవకాశం కల్పించవలసిందిగా కోరుచున్నాం.

గుజరాత్‌లో జనతా పార్టీ ప్రమేయం: రాజు ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 : గుజరాత్‌లో జనతా పార్టీ ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను అనుసరించి కాంగ్రెసు ప్రభుత్వాన్ని పడగొట్టిందని సమాచార రాష్ట్రమంత్రి కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. జి. రాజు ఆరోపించారు.

ఇతర పార్టీల ప్రభుత్వాలను పడగొట్టేందుకు జనతాపార్టీ పూనుకుంటున్నదని, పార్టీ పిరాయింపులను ప్రత్యాహ్వానిస్తున్నదని ఆయన అన్నారు.

జనతా పార్టీ సభ్యుడు శ్రీ రామ్‌లాల్ పరక్ శ్రీరాజు ఆరోపణలు నిరాధారమైనవని, గుజరాత్‌లో కాంగ్రెసు ప్రభుత్వం దానంతటదే రాజీనామా చేసిందని అన్నారు. పార్టీ పిరాయింపుల నిరోధపు బిల్లును ఆమోదించి తీరుతుండగా కాంగ్రెసు పార్టీ యున్నారు

జహీరాబాదే ఇసామియా హిందీ ఆంధ్ర శాఖ అధ్యక్షుడుగా అజీజ్

హైదరాబాదు, ఏప్రిల్ 8 : జహీరాబాదే ఇస్లామియా హిందీ ఆంధ్రప్రదేశ్ మండల అధ్యక్షుడుగా శ్రీ మహమ్మద్ అబ్దుల్ అజీజ్ నియామకం జరిగినట్టు తెలుస్తోంది.

శ్రీ అజీజ్ ఉస్మానియా యూనివర్శిటీ పట్టభద్రుడు. ఖమ్మం జిల్లాకు చెందిన శ్రీ అజీజ్ జహీరాబాదే ఇస్లామియా ఆంధ్రప్రదేశ్ మండల వ్యవస్థీకరణకు పూర్వం ఆంధ్ర ప్రాంతానికి, ఆతరువాత తమిళనాడుకు జహీరాబాదే ఇస్లామియా అధ్యక్షుడుగా ఉన్నారు. ఆయన జహీరాబాదే ఇస్లామియా కేంద్రీయ సలహా సంఘ సభ్యుడు. కొంతకాలం జహీరాబాదే ఇస్లామియా హిందీ కేంద్ర సహాయ కార్యదర్శిగా కూడా పని చేశారు.

ఎమర్జెన్సీ కాలంలో శ్రీ అజీజ్ మద్రాసు సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన కేంద్ర సలహా సంఘం సమావేశానికి హాజరయి ఈ 7న హైదరాబాద్ వచ్చి తన పదవి బాధ్యత తీసుకొన్నారు. ఈ సంస్థ అధ్యక్షుడు అబ్దుల్ రబ్బార్ లతీఫ్ 1975 ఫిబ్రవరిలో మరణించారు. ప్రస్తుతనియామకంవరకు శ్రీ పఠాణి అన్వారుల్లాహ్ సహమ్మద్ తాత్కాలిక అధ్యక్షుడుగా ఈ కార్యభారాన్ని నిర్వహించారు.

సిద్దిపేటలో కలెక్టర్ శ్రీ చాంగ్‌సన్‌కు వీడ్కోలు

సిద్దిపేట, ఏప్రిల్ 8 : మెదక్ జిల్లా కలెక్టర్ చాంగ్‌సన్ బదిలీ అయిన సందర్భమున స్థానిక దాగ్ బంగాలాలో 4న రెవెన్యూ సిబ్బంది దుబ్బాక సిద్దిపేట పంచాయతి సమితి సిబ్బంది వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేశారు.

మెదక్ సబ్‌కలెక్టర్ బిడే, జిల్లా రెవెన్యూ ఆఫీసర్ సర్వారెడ్డి, ఆర్. డి. ఒ. ఎక్‌బాల్ అహ్మద్ శ్రీ చాంగ్‌సన్ సేవలను కొనియాడారు. స్థానిక అధికారులు కూడ ఈ సమావేశంనకు విచ్చేశారు. దేశాభివృద్ధి తోడ్పడవలసిందిగాను, కష్టపడి పని చేయవలసిందిగా శ్రీ చాంగ్‌సన్ అధికారులను కోరారు. (స్వ.వి.)

కమలాపురంలో షా ఖాద్రి ఉర్స్

కడప, ఏప్రిల్ 9 : కమలాపురంలో శ్రీ గఫార్ షా ఖాద్రి ఉర్స్ ఉత్సవం నైభవంగా నిర్వహించారు.

ఈ ఉత్సవంలో హిందూ ముస్లింలు కలసి పాల్గొనడం ఒక విశేషం. కార్యక్రమాలలో కవాలి, పుష్పవర్షం మొదలైనవి ఏర్పాటు చేశారు.

శ్రీ బహరుద్దీన్ షా ఖాద్రి భక్తులకు సందేశం ఇచ్చారు. (స్వ. వి.)

భాజీపేట రామకృష్ణ గ్రంథాలయ కార్యవర్గం

భాజీపేట, ఏప్రిల్ 9 : భాజీపేట శ్రీరామకృష్ణ గ్రంథాలయానికి ఈ క్రింది కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు:

అధ్యక్షుడు శ్రీ డి. సుబ్బరామయ్య శెట్టి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. నారాయణయ్య, కోశాధికారి శ్రీ మాలే సుబ్బయ్య, కార్యదర్శి శ్రీ మాశం శంకరయ్య, సభ్యులు శ్రీయుతులు బి. రామచార్లు, యర్రబల్లి మువులాలి సాహెబ్, బి. లక్ష్మిరెడ్డి, ఆర్. రామకృష్ణారెడ్డి, మాయారం వెంకటస్వామి, కరాళే సుబ్బరాయుడు, జి. రామకృష్ణారెడ్డి, ఇ. సి. మాబుసాబు.

విరసం కార్యవర్గ సమావేశం

హైదరాబాదు, ఏప్రిల్ 4 : వి. ర. సం. కార్యవర్గం ఇటీవల సమావేశమై తన ప్రణాళిక గురించి చర్చించింది. జూన్ 11, 12 తేదీలలో విజయవాడలో జరుగనున్న సర్వసభ్య సమావేశం ప్రణాళికపై తుది నిర్ణయం తీసుకుంటుంది.

పౌర హక్కుల కోసం విరసం కార్యవర్గం ఇచ్చిన పిలుపును సభ్యులు వెంటనే అందుకొని వివిధ రూపాలలో ఉద్యమించాలని కోరుతూ ఈ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

ప్రాచ్య కళాశాలల్లో పని చేసే వారికి యు. జి. సి. స్కేళ్లు

హైదరాబాదు, ఏప్రిల్ 10: ఆంధ్రప్రదేశ్ ప్రాచ్య భాషా విద్యాలయ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ పన్నాల రాధాకృష్ణ శర్మ, అధ్యక్షులు శ్రీ డి. రామ్మూర్తి, యు. జి. సి. స్కేళ్లు ప్రాచ్యకళాశాలల్లో పనిచేసే వారికి ఇప్పించాలని కోరుతున్నారు. వారి విజ్ఞప్తి ఈ విధంగా ఉన్నది.

లోగడ నాల్గవ ప్రణాళిక సంఘపు యు. జి. సి. వేతనాలను ఇచ్చినట్టే ఇటీవల ప్రకటించిన ఐదవ ప్రణాళిక సంఘపు యు. జి. సి. వేతనాలను ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాచ్య కళాశాలల్లో పనిచేయు అధ్యాపకులకు ఇప్పించ వలసినదిగా రాష్ట్రప్రభుత్వాలు పరిని అర్థించు చున్నాము. ఈ స్కేళ్ళను ఇప్పటికే ఇతరత్రగ్రి కళాశాలలకు అనుసరించిన జేసి యున్నారు. ఎన్నోసార్లు మనవి పత్రాలు సమర్పించినప్పటికీ, ఈ విషయమై ప్రభుత్వము ఇంత వరకు ప్రకటన చేయక పోవుట శోచనీయము. కాబట్టి ఐదవ ప్రణాళిక యు. జి. సి. వేతనాలను ప్రాచ్యకళాశాలలో పాఠ్యయులకు గూడా ఇప్పించి వీరిలోగూడా డిగ్రీకళాశాలలో ఉపాధ్యాయులతో సమానులకున్న విశ్వాసాన్ని కలుగ జేయగలరని ఆశిస్తున్నాము.

శ్రీ బొజ్జం నరసింహులు మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 10 : వృద్ధ స్వాతంత్ర్య యోధుడు కాంగ్రెసు కార్యకర్త శ్రీ బొజ్జం నరసింహులు (87) శనివారం ఉదయం గుండెపోటుతో మరణించారు.

సంగ్రహ వార్తలు

అక్కెట్టిపేటలో జనతా అడ్‌హాక్ కమిటీ

అక్కెట్టిపేట జనతా పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు ఇటీవల సమావేశమై తాలూకా అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. శ్రీ కె. వెంకట్‌రావు అధ్యక్షుడు, శ్రీ సత్యదేవరావు, పృథ్వీరాజు రేణుకా—ఉపాధ్యక్షులు, శ్రీ కె. నరసింహనారాయణ కార్యదర్శి, నందలాల్, శ్రీ ఎస్. బుచ్చన్న శ్రీ కట్టాబత్తి సీతారామయ్య, శ్రీ కె. కాంతారావు సహాకార్యదర్శులు.

టిటాఘర్‌లో శ్రీరామనవమి

టిటాఘర్‌లో వైష్ణవ బాల భక్త సమాజం మార్చి 27 ఉదయం నుంచి 28 సాయంత్రం దాకా 'శ్రీరామనవమి' కల్యాణ పట్టాభిషేక పూజా మహోత్సవాలు జరపేటట్లు జరిగాయి. సమాజం అధ్యక్షులు శ్రీ బాబూ రాజారావు, మేనేజరు శ్రీ కామాడి సూర్యనారాయణ వీటిని నిర్వహించారు. పశ్చిమబెంగాలులో ప్రత్యేకించి టిటాఘర్‌లో ఆంధ్రులను ఏకోన్ముఖులను చేయడానికి వీరు కృషి చేస్తూ ఉన్నారు.

రూర్కేలాలో శ్రీ 'జన్మ' మూకాభినయం

రూర్కేలాలో ప్రవాసాంధ్రులు ఉగాది పండుగలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ పోలా నరేంద్ర జనార్దనరావు (జన్మ) మూకాభినయం ప్రదర్శించి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. శ్రీ ఆర్. పి. సత్యనారాయణ ప్రత్యేక కళాశాలగానికి మూకాభినయం పరిచయం చేసిన ఘనత మన తెలుగు వాడికే దక్కడం గొప్ప విషయం అన్నారు. తన అభినయానికి సానిక నటుడు శ్రీ రాంబాబు చక్కటి వ్యాఖ్యతగా వ్యవహరించారు. అనంతరం బాలబాలికల వివిధ నృత్యధారణ పోటీ జరిగింది. విజయనగరం (పెండ్ర) ఆర్కెస్ట్రా లలిత సంగీతం జరేరీ చేశారు. కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని గ్రామాధికారుల విజ్ఞప్తి

ప్రభుత్వోద్యోగులకు ఇస్తున్న పెన్షన్ గ్రాట్యుటీ, తదితర సౌకర్యాలు తమకు కూడా వర్తింప చేయాలని కర్నూలు జిల్లా గ్రామాధికారుల సంఘం కార్యదర్శి శ్రీ లక్ష్మణరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తాత్కాలిక సమాయం, తదితర సౌకర్యాలు కోరుతూ, గ్రామాధికారులు కాలాన్ని వృథా చేయకుండ వుండాలని ఆయన వారిని కోరారు.

నిత్యావసర వస్తువుల ధరల అదుపు: ధారియా హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్10: నిత్యావసర సరుకుల కొరత వర్తిస్థితి అవకాశంగా తీసుకొనకూడదని యిత్తిన్నున్న ఆ సాంఘిక శక్తులపై గట్టిచర్య తీసుకొనటం అరుగుతుందని ప్రభుత్వం తమ సమాధానం లో రాజ్యసభకు హామీ యిచ్చింది.

ఢిల్లీలో ఏర్పడిన సిమెంటు కొరతను గురించి కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. పి. సింగ్ ప్రస్తావించినప్పుడు వాణిజ్య పారిశ్రమ సహకార శాఖామంత్రి శ్రీ మోహన్ ధారియా లిఖిత హామీ యిచ్చారు.

మార్కెట్‌లో సిమెంట్ కొరత చాలా తీవ్రమైన విషయంగా సభ్యత్వం భావిస్తున్నదనీ, తమిళనాడులో సిమెంటు ఫ్యాక్టరీలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడినదనీ కూడా శ్రీ ధారియా చెప్పారు.

ఈ అంశం పై విశ్లేషణ ఒక ప్రకటన చేయవలసినదిగా ఉపాధ్యక్షుడు శ్రీ రామ్‌నివాస్ మిర్దా మంత్రిని కోరారు.

కృష్ణసాగర్ వద్ద యువజన శిక్షణ శిబిరం

జూరుగంపాడు తాలూకాలోని కృష్ణ సాగర్ వ్యవసాయ క్షేత్రం వద్ద గిరిజనులకు వ్యవసాయంలోను, పశుపోషణలోను నిర్వహించిన ఐదవ 2 నెలల యువజన శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 7వ తేదీన ముగిసింది.

శిక్షణ పొందిన 21 మంది గిరిజన యువకులకు సర్టిఫికేట్లు ప్రదానం చేస్తూ శ్రీ పి. కె. యస్. మాధవన్ గిరిజన యువకులకు త్రాగుడు మానివేసి తమ తుల్యబ్బతిని తమ అరికి పరిచి తిని మెరుగు పర్చుకునేందుకు వినియోగించాలని కోరారు.

అంతకుముందు 2 రోజుల వ్యవసాయ శిక్షణ శిబిరం ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ మాధవన్ గిరిజన మహిళలు తమ పురుషులు వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించడంలో తోడ్పడాలని ఉద్బోధించారు.

నిర్యుద్ధ సంధి ఖరు టోపాతపాట

లాహోర్, ఏప్రిల్ 10: కాశ్మీర్ సమస్య పరిష్కారమైతే నిర్యుద్ధ సంధికి భారతదేశం చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ పరిశీలించగలదని ప్రధాన మంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో చెప్పారు. లేదా కాశ్మీర్‌సమస్యకు సంకల్పించబడే ఒప్పందంలో స్వయంనిర్ణయహక్కును, ఆదేపూర్వకమైన యంత్రాంగానికి అవకాశం కల్పించ బడినప్పటికీ తాను యీ సంధిని గురించి ఆలోచిస్తానని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఒకప్పుడంటేకుండా నిర్యుద్ధసంధి అంటే కాశ్మీర్‌లో యథాతథ స్థితిని అమోదించి నట్లే అవుతుందని భారత విదేశీవ్యవహారాలమంత్రి శ్రీ అతల్ బిహారీవాజపేయీ యిటీవల చేసిన సూచనపై వ్యాఖ్యానిస్తూ పాకిస్తాన్ ప్రధాని తెలియ జేశారు.

రామిరెడ్డి హత్యకేసులో రెండవ ముద్దాయి లక్ష్మిరెడ్డి అరెస్టు

కర్నూలు, ఏప్రిల్ 10: పెద్ద కొట్టాలపాడు గ్రామంలో ఇటీవల జరిగిన రామిరెడ్డి హత్య కేసులో రెండవ ముద్దాయి లక్ష్మి రెడ్డి ని పోలీసులు పట్టుకొన్నారు. రామిరెడ్డి ని హత్య చేయటానికి ఉపయోగించిన కత్తిని ఆయనవద్ద నుండి పోలీసులు స్వాధీనంచరచుకొన్నారు. దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

వైద్యము

ప్రైవేటుగా 25 సం.లు నిండినవారు ఎం.బి.బి.ఎస్. 35సం.లునిండినవారు ఎం.డి. డి.ఎ. కట్టగా వదలండి. ఏరియాదినిండుకోయినవారు అర్హులు. ప్రాస్పెక్టస్ రు. 2/—లు ఆఫీస్యుటోరియల్స్, ఒంగోలు—1.(ఎ.పి.)

కావలయును

"పెల్లుగరల్" కాలేజు.
శ్రీ లక్ష్మీ టోకూం.
క్లాత్, పాన్సీ, కంగ్,
రెడీయా షాపు.
గూడపేరు. కృష్ణా జిల్లా.

ఎడ్యుకేషనల్

బీదరికం కారణమయినా ఆర్థికపరిస్థితులు లేకపోయినా కాలేజీ ఫీజులు పాలిటెక్నిక్ ఫీజులు పాలిటెక్నిక్ ఫీజులు కాలేజీ ఫీజులు ప్రైవేటు వైద్యకళాశాలలు అర్హులు. ఫీజులు వివరాలు HLMS రు.40 HMBS రు.50 BMD రూ.50 HMDS రూ. 60 HMDS(USA) రూ. 150 RMP రూ.160 పోస్టలు ట్యూషను అవుతుంది. ప్రాస్పెక్టసు ఉచితము.

శ్రీ వాసిలంపా హోమియో డిస్పెన్సరీ, అల్లిపురం, గుంటూరు జిల్లా, పి. పి.

బహిరంగ వేలము నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ తాడేపల్లిగూడెం వెం. W.G.112 (Liquidated)

సైదాపాలెం వెంచర్ తాడేపల్లిగూడెం మునిసిపల్ పరిధిలో R.S.No.44/1లో రూ. 0.85 సెంట్లలో ఉన్నటువంటి రైస్ మిల్లు (One ton capacity) గోడౌను, ఆఫీసు బిల్డింగులు రి. 26—4—77 న తేదీ సాయంత్రం 2 గంటలకు తాడేపల్లిగూడెం తాలూకా కో ఆపరేటివు ఆఫీసువారి కార్యాలయమందు సదరు ఆఫీసరు (Liquidator) వారిచే బహిరంగముగా వేలము వేయబడును. బహిరంగ వేలములో పాల్గొను పాటదారులు రూ. 5,000 బదులు వేల రూపాయలు డిపాజిటు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాంచి తాడేపల్లిగూడెంలందు చెల్లించి సదరు రశీదు పాట నిబంధనలు అంగీకరించినట్లు తెలియజేయుచు పారమములో జత పరచి లిక్విడేటరు గారికి దాఖలు చేయవలయును.

వివరములకు లిక్విడేటరు వారిని తాడేపల్లిగూడెంలోని వారి ఆఫీసు పని వేళలలో సంప్రదించగలరు.

తాలూకా కోఆపరేటివు ఆఫీసరు,
సదరు లిక్విడేటరు, తాడేపల్లిగూడెం.

ఎల్లరకూ బహిరంగ ప్రకటన

శ్రీ ఎం. ఎ. రషీద్ అనే బాబు సేట్, శ్రీ ఎం. వి. అయ్యం సెం. మైసూర్ I అగర్‌బత్తి వర్క్స్ (పస్తూనా దర్బార్ అగర్‌బత్తి), సికింద్రాబాదు యొక్క భాగస్వామ్యము ది 31.3.77 నుండి నిరమించుకొన్నారనీ, ఇకమీదట వారు హా భాగస్వామ్య వ్యాపారముతో సంబంధం లేదనీ ఇందుమూలముగా ప్రకటించడమైనది. అందుచే శ్రీ ఎం. వి. రషీద్, శ్రీ ఎం. ఎ. అయ్యం, మెం. మైసూర్ I అగర్‌బత్తి వర్క్స్ (పస్తూనా దర్బార్ అ

భారత ఆహార సంస్థ

రీజనల్ ఆఫీసు: 10-2-2, ఎం.జి. రోడ్, హైదరాబాద్-500004

మొక్కజొన్న/జొన్న/సజ్జల అమ్మకమునకు టెండరు

ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలోని వివిధ డిపోలలో లాట్లువారిగా నిల్వ చేసియున్న 895 మె. టన్నుల మొక్కజొన్న, 45 మె. ట. జొన్న, మరియు 78 మె. టన్నుల సజ్జలను "యథాతథ స్థితిలో" కొనుగోలు చేయుటకు సీలుచేసిన టెండర్ల కోరబడుచున్నవి.

పరిమాణం (మెట్రిక్ టన్నులు) మొ.ట.			లాట్ నంబర్లు.	నిల్వవున్న డిపోలు
మొక్కజొన్న	జొన్న	సజ్జ		
313	—	—	ఒక్కొక్కటి 24 మె. ట. వంతున 13 లాట్లు.	CWC వరంగల్
477	—	—	ఒక్కొక్కటి 24 మె. ట. వంతున 14 లాట్లున్నూ, 142 మె. ట. వంతున 1 లాటు.	CWC కరీంనగర్
82	—	—	82 మె. ట. వంతున 1 లాటు.	CWC రాజమండ్రి
23	45	—	23 మె. ట. వంతున ఒక లాటు 45 మె. ట. వంతున ఒక లాటు.	FCI తాడేపల్లిగూడెం
—	—	9 మె.ట	9 మె.ట. గల ఒక లాటు	FCI నెల్లూరు.
—	—	69 మె.ట	69 మె. ట. గల ఒక లాటు	FCI ప్రొద్దుటూరు (కడప)

ధరావతు డిపాజిటు :— ఆఫరు ఉన్నున్న స్టాక్‌ల విలువలో 1 శాతం మొత్తము లేదా రు. 1000 (ఒక వెయ్యి మాత్రం) ఏది హెచ్చుగా వుంటే ఆ మొత్తము.

టెండరు పారములు, షరతులు, నిబంధనలతో సహా రు. 15—66 (పదిహేను రూపాయల అరవై ఆరుపైసలు మాత్రం) లాభముగా/ మనిఆర్డరు ద్వారా చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) అన్ని పనిరోజులలోను తేది 25—4—77 వరకు ఉ. 11 గం. నుంచి సా. 4 గం. ల వరకును, మరియు 26—4—77 తేది మ. 2—30 గంటల వరకును సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ వారిమండి పై అడ్రసులో పొందవచ్చును.

భర్తీ చేసిన టెండర్లు సీలుచేసిన కవర్లలో నిర్ణీత ధరావతుతు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ పేర్న, హైదరాబాద్‌లోని పిదేవి షెడ్యూలు బ్యాంకుపై తీసుకున్న డిమాండు డ్రాఫ్టులను జతపర్చి సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్‌కార్పొరేషన్ వారికి, పై అడ్రసు కు 26—4—77 సా. 3—30 గంటల లోపు దాఖలు చేయవలెను. పిదరు టెండర్లు అదేరోజు సా. 3—30 గం. టలకు తెరువబడును. ధరావతు చెల్లించని యెడల మరియు, షరతులతో కూడిన టెండర్లు నిరాకరించ బడును. ప్రతిడిపోకు విడురుగా తెలిపిన ప్రతికముమునకు (ప్రతియొక్క) లాటుకు విడివిడిగా రేటు తెలుపవలెను.

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైద్రాబాద్

మాపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం,
స్పెషల్ సర్కిల్, సర్దార్ మహల్,
ఎం. సి. హెచ్., చార్మినార్ దగ్గర,
హైదరాబాద్—500002.

No. 5 / PRS / 77

టెండరు నోటీసు

No. 31 /SE / SC / HUDCO / MCH / 76—77 తేది: 31—3—77

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు వ్యయము	అమ్మకపు నమ్మకాలతో మహా టెండరుడాక్యుమెంటు ఖరీదు	ధరావతు సొమ్ము	పని పూర్తికి కాల పరిమితి	కాంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7
1.	పార్కింగుట్టు, ఫైట్ I (ఫుడ్‌కో వారిచే సహకరింపబడినది) వద్ద 88 నెంబర్ల ఇ. డబ్ల్యు. ఎస్. I, గృహములు నిర్మించుట.	ఎల్.ఎస్	రూ. 35.00	రూ. 26625	12 నెలలు	2 తరగతి
2.	పార్కింగుట్టు, ఫైట్ II (ఫుడ్‌కో వారిచే సహకరింపబడినది) వద్ద 116 నెంబర్ల ఇ. డబ్ల్యు. ఎస్. II గృహములు నిర్మించుట.	ఎల్.ఎస్	35.00	46425	12 నెలలు	1 తరగతి

1. పై పనికి ఎల్. ఎస్. కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు ఎం. సి. హెచ్. పి. డబ్ల్యు. డి, మరియు సి. పి. డబ్ల్యు. డి, మరియు ఎం.ఇ.ఎస్, దాని అనుబంధ శాఖలలో నమోదైన కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు మాపరింటెండింగ్ ఇంజనీరు, స్పెషల్ సర్కిల్, ఎం. సి. హెచ్. వారి కార్యాలయమునకు తేదీ 5—5—1977 నాడు సా : 4 గంటల (భారత కాలమానము) వరకు చేరునట్లు కోరబడు చున్నవి. పదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4—30 గంటలకు (ఐ. ఎస్. టి.), తెరువబడును. టెండర్లు తెరచు సమయమున టెండరుదారులు లేకవారి అధికారం పొందిన ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడెదరు.

2. పైన తెలిపిన పనులకు సీ. డబ్ల్యు. డి, మరియు దాని అనుబంధ శాఖలకు ప్రస్తుతం మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు నందు అనుసరించుచున్న విధానముగా 3 లేక 2 లేక 1 తరగతి కాంట్రాక్టర్లుగా నమోదు చేయించు కొనెడమను షరతుపై టెండర్లు పెట్టుటకు అర్హులు.

3. టెండరు డాక్యుమెంట్లు కొరకు నంపు దరఖాస్తులకు టెండరు డాక్యుమెంట్ ఖరీదునకు మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, ఖజానా యందు, స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారి జమకు III—8 అను హెడ్డుక్రింద జమ కట్టిన చలానను జతపర్చి నంపవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు వన్నులో చేరియున్నది. కాని పోస్టేజ్ చార్జీలు చేర్చబడలేదు. లోఖామ మునిదరూర్ధర్క, చెక్కులు, అంగీకరింప బడవు.

4. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎట్టి పరిస్థితులయందును తిరుగు జమ లభ్యం బడదు.

5. పై పనికి టెండరు డాక్యుమెంట్లపై నంపుకొను దరఖాస్తులు మాపరింటెండింగ్ ఇంజనీరు, స్పెషల్ సర్కిల్ మునిసిపల్‌కార్పొరేషన్ ఆఫ్‌హైదరాబాద్ వారికి తేది 26—4—1977 మించకుండా చేరవలెను. ఆటు పై తేదీ దాటిచేరిన దరఖాస్తులు సాధారణముగా పరిశీలింప బడవు.

6. టెండరు డాక్యుమెంట్లు ప్లానులు మరియు స్పెసిఫికేషన్లతో సహా మాపరింటెండింగ్ ఇంజనీరు, స్పెషల్ సర్కిల్, మునిసిపల్ కార్పొరేషన్‌ఆఫ్ హైదరాబాద్, సర్దార్ మహల్, చార్మినార్ దగ్గర, హైదరాబాద్—500002 (ఆం. ప్ర.) వారి కార్యాలయమునుండి 28—4—1977 నాటినుండి ఆఫీసు పని దినములందు పొంద వచ్చును.

7. టెండరు డాక్యుమెంట్లు అదనముగా రు.10— (పది రూపాయలు మాత్రం) చెల్లించిన యెడల పోస్టుద్వారా పంపబడును. పోస్టల్ ఆలస్యములకు, మరియు తరలింపుకు దారులకి సకాలములో అవిచేరకుండుటకు మాడిపార్టుమెంటువిట్టి బాధ్యత వహించదు. అందువలన దరఖాస్తులు అగినంత మందుగా పంపి టెండరుడాక్యుమెంట్లు స్వయముగా పైన తెలిపిన కార్యాలయమునుండి పొంద వలసినదిగా కంత్రాక్టర్లకు విజ్ఞప్తి నది.

8. టెండర్లు, ఎం డిపార్టుమెంటులో జారీచేయబడిన నిర్ణీతఫారములందే దాఖలు చేయబడును. అని సీలుచేసిన కవరునందుంచి దానిపై "టెండర్" అని వ్రాసి పనిపేరు, మరియు తేదీని స్పష్టముగా వ్రాయవలెను.

9. ధరావతు క్రింద డిమాండు డ్రాఫ్టు మరియుచలానుతప్ప చెక్కులు లేకరొక్కచు అంగీకరింప బడదు. పదరు చలాను లేక డిమాండ్ డ్రాఫ్టులు టెండరుతో ఉంచు తప్పక పంపవలెను. ధరావత్తుతో లేకుండా దాఖలు చేయు టెండర్లు ఎచ్చివలుగా తిరస్కరింప బడును. ధరావత్తును టెండరు నోటీసులో తెలిపిన విధంగా స్పెషల్ ఆఫీసర్, ఎం. సి. హెచ్. వారిపేర్న (డి) డిపాజిట్స్, అండ్ అడ్వాన్సెస్, (1.) పర్సనల్ డిపాజిట్స్ అనుహెడ్‌ఆఫ్ అక్కౌంటు క్రింద స్టేట్‌బాంక్ ఆఫ్ హైదరాబాద్, సిటీ బ్రాంచి, పత్తర్ ఘట్టి., హైదరాబాద్—500002. (ఏ. సి.), నందు మునిసిపల్ కార్పొరేషన్‌ఆఫ్ హైదరాబాద్ ఖాతాకు చెందునట్లు జమ కట్టవలెను.

10. ఏ కారణం తెలియ జేయక టెండరు యొక్క ఏభాగమునైనా, పూర్తిగా, లేక మొత్తం టెండర్లను తిరస్కరించు అధికారమును టెండర్లు ఆంగీకరించు అధికారి రిజర్వు చేసుకొని యున్నారు.

(సం) ఎస్. కె. మొయినుద్దీన్,
బి. ఇ., ఎం. ఇ., (పిహెచ్) డింబిఇ.,
మాపరింటెండింగ్ ఇంజనీర్,
స్పెషల్ సర్కిల్, ఎం. సి. హెచ్.

న్యూఢిల్లీలోని ఉర్సుమహల్ వద్ద 7వ తేదీన జరిగిన హజరత్ ఖ్వాజా నిజాముద్దీన్ జీలియా 672వ ఉర్సు ముబారక్ ఉత్సవంలో ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ పాల్గొన్నారు.

కాశ్మీర్, తమిళనాడుతో సహా అన్ని శాసనసభల ఎన్నికలలో జనతా పార్టీ పోటీ

లక్నో, ఏప్రిల్ 10: కాశ్మీర్, తమిళనాడులతో సహా అన్ని శాసనసభల ఎన్నికలో నూ జన పక్షం పోటీ చేస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నానాజీ దేశముఖ్ నిన్న ఇక్కడ విలేకర్ల సమావేశంలో: ప్రకటించారు.

విలేకర్ల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన జనతాపార్టీ తన బలంమీద ఆధారపడే పోటీ చేస్తుందని, అయితే సందర్భానుసారంగా ఎవరైనా సమరి లేదే విషయంలో ఆలోచిస్తుందని అన్నారు.

ప్రజాస్వామ్య కాంగ్రెసుతో జనతాపార్టీ సంబంధాన్ని గురించి ప్రశ్నించగా శ్రీ దేశముఖ్ జనతాపార్టీ లోని నాల్గు పక్షాల విలీనానికి సంబంధించిన కృషి కొనసాగుతుందని అన్నారు. వివరించమని విలేకరులు కోరగా శ్రీ దేశముఖ్ నేను ప్రజాస్వామ్య కాంగ్రెసు తరపున మాట్లాడజాలను కాని వారు కూడా విలీనం అవుతారని భావిస్తున్నాను అన్నారు.

మేము ప్రజలకు చేసిన వాగ్దానం మే ఒకటిన పరిపూర్ణం అవుతుంది. అనాటికి నాల్గు పార్టీల విలీనం పూర్తయి నాడు జనతా పార్టీ ప్రథమ జాతీయ మహా సభ జరుగుతుందని, పార్టీ నియమ బంధనాలని ఆమోదింపబడుతుందని శ్రీ దేశముఖ్ అన్నారు.

శాసన సభల ఎన్నికల్లో ప్రజాస్వామ్య కాంగ్రెసు పాత్ర ఏలా ఉంటుందని ప్రశ్నించగా శ్రీ దేశముఖ్— అది చేరేపక్షంగా ఉన్నా వాస్తవానికి మేమంతా ఒకటిగానే భావిస్తున్నాం. లోకసభ ఎన్నికల్లోవలెనే మా ఉభయుల పైఖరి ఉంటుంది. జగజీవన్‌రాం ప్రజాస్వామ్య కాంగ్రెసుకు చెందిన జనతాపార్టీ ఆయనను తమ నాయకుడుగానే భావిస్తుంది అన్నారు శ్రీ దేశముఖ్.

జనతా పార్టీ ఎన్నికల వాగ్దానాలకు కట్టుబడి ఉంది. వ్యక్తిగత స్వేచ్ఛకు నిలబాధించిన చట్టం రద్దు చేయబడింది.

రాజ్యాంగ సవరణలో ప్రజా వ్యతిరేక ప్రజాస్వామ్య వ్యతిరేక అంశాలకు సంబంధించిన సవరణలు ప్రతిపాదించి బడుతున్నాయి అన్నారు శ్రీ దేశముఖ్.

రాజ్యాంగ ఉపోద్ఘాతంలో ఉన్న సెక్యూలర్ శబ్దాన్ని కూడా ప్రభుత్వం తొలగిస్తుందా? అని ప్రశ్నించగా ఆ మాటను కలిపే అవసరము లేదు తీసివేసే అవసరమూ లేదు అన్నారు.

శ్రీ దేశముఖ్ నిజానికి రాజ్యాంగమంతా సర్వధర్మసమభావ సూత్రాలపైనే రచింపబడింది. పౌర మెంటు సర్వసత్తాకం అని ప్రకటించడం కోసం క్రింద ఉన్న ప్రభుత్వం ఆ మాట కలిపింది తప్ప మరేమీకాదు అన్నారు. శ్రీ దేశముఖ్ హిందీ బలవంతాన రుద్దబడదనే కేంద్ర ప్రభుత్వ ప్రకటనను గురించి ప్రస్తావిస్తూ— ఆ విధానం కొత్త దేమీకాదనీ ఆరికి అనుకూలాన్ని కూడా బలవంతాన తేవాలనే తలంపు తమకు లేదని అన్నారు. హిందీ వంటి ముఖ్యమైన ఉపయోగకరమైన విషయం స్వయంగా ప్రాముఖ్యానికి రావాలనీ మేము కోరుతాం అన్నారాయన.

కొత్త ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ ఒక విలేకరి—జనతా పార్టీలోని ఒక పక్షం ఇజ్రేలికి అనుకూలమైఖరి ప్రదర్శించింది కదా అనగా శ్రీదేశముఖ్— పార్టీలో ప్రజాశాకిను, జాతీయ శ్రేయస్సే అన్నిటి కన్నముఖ్యం అనే అంశాన్ని జనతాలోని అన్ని పార్టీలు ఆమోదించాయని గుర్తు చేశారు. పాతవన్ని ఇప్పుడు మృగ్యమైనాయన్నారాయన.

కేంద్ర మంత్రి వర్గాన్ని విస్తరించడంలో గల ఇబ్బందులను సంబంధించి పత్రికలో వచ్చిన వార్తలను గురించి ప్రశ్నించగా శ్రీ దేశముఖ్— పత్రికల్లో వచ్చే ప్రతి వార్త యథార్థం కాదు అన్నారు. మేము వేర్వేరు బృందాలం అనే అభిప్రాయాన్ని మరిచిపోదలచాం సమర్థత, ఆవసరంఆధారంగా మంత్రివర్గ విస్తరణ జరుగుతుంది అన్నారాయన.

తాము, శ్రీ అశోక్‌మెహతా కాశ్మీరులోని పరిస్థితి పరిశీలించేందుకు వెళ్తున్నామని శ్రీ దేశముఖ్ తెలియజేశారు. జనతాపార్టీ జాతీయ కార్యవర్గానికి అవటే పరిస్థితిపై నివేదిక సమర్పిస్తామన్నారాయన.

తాము సమంత్రివర్గంలో ఎందుకు చేరలేదో వివరిస్తూ శ్రీ దేశముఖ్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సంబంధానికి ఎక్కువ ప్రాముఖ్యం ఉందని తాము భావించామన్నారు.

జనతా పార్టీలో ప్రవేశం: కార్యవర్గం ఆలోచనా సరళి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 9 : ఆంధ్రప్రదేశ్ జనతాపార్టీ కార్యవర్గం శనివారం ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో సమావేశమై పార్టీలో చేర్చుకునే తీరు ఏలాంటివారుగా ఉండాలనే విషయమై సమాలోచనలు చేశారు. అవినీతిపరులకు, అవకాశవాదులకు ప్రవేశం ఇవ్వరాదనే భావం చర్చల్లో వ్యక్తమైనదని అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది.

రాష్ట్రంలో జనతా ప్రభంటు అవతరణ అతిగా బాధపడగా కొనసాగుతుకు, నిన్నటి దాకా కాంగ్రెసులో ఉండి, ఇటీవలే జనతాలో చేరుతున్నామని చెప్పినంతమాత్రాన వారిని వాళుకుడుగా నిన్నుకోవడం ఇతరులకు పార్టీకి అంతిమమై ఉన్న వారికి కష్టంగా ఉన్నట్లు అనుకుంటున్నారు. శాసనసభలో ప్రభుత్వ స్థితిలస్తుపిస్తుగా ఉంటే అవర్గంగా కాంగ్రెసులోంచి జనతాలోకి వచ్చిన వారిని తీసుకున్నామంటే కొంత సమర్థించవచ్చు నేమోగాని ప్రభుత్వాన్ని మార్చిడిల ద్వారా తల్లక్రిందులు చెయ్యడం సులభంగానప్పుడు ఆవిధంగా ఆత్ర పడటం ముందు చూపు లేక పోవడమేనని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. కొత్తగా జనతాలో అడుగుపెట్టిన వారికి బాధ్యత గల పదవులు ఇవ్వరుగాని అమాంతం శాసనసభలకు అభ్యర్థులుగా పెట్టడం గాని కూడదనే అభిప్రాయం చాలామందిలో కనిపించినది.

జనతా ప్రభంటు అవతరణలో శాసనసభా రంగంలో ఉన్న నాయకులు ఢిల్లీలో మాట్లాడి నట్టున్నదిగాని రాష్ట్ర వ్యవస్థా నాయకులను సంప్రదించినటులు కనిపించదు. పైవారు గూడా పరిస్థితులను బట్టి కర్తవ్యాన్ని నిర్ణయించుకో మన్నానేగాని ఫలాని విధంగా వ్యవహరించండి అని స్పష్టంగా అన్నట్టు తెలియదు. జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ మురార్జీదేశాయి "అంతా మన మంచికే" వస్తుంది అన్నటుల అదిలోనే ఈ విధంగా జరగడం గూడా ముందుకు మంచిదే అయిందని జనతా నాయకులు సమర్థించుకొని సర్దుకున్నారు.

మరొక కాంగ్రెసు మాజీ మంత్రి కాంగ్రెసు వదలి జనతాలో చేరుతున్నానని చేసిన ప్రకటన గూడా విమర్శింపబడినదనీ, ఎవరిని ప్రవేశ పెట్టుకున్నా యోగ్యతార్హతలు చూసే ప్రవేశ పెట్టుకుంటారని రాష్ట్ర నాయకులు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

శ్రీ నీలం సంజీవరెడ్డి జనతాపార్టీ సమావేశానికి కొద్ది పేపు హాజరైనారు. నాయకులతో వ్యక్తిగత సంబంధాలు విందులు సత్కారాల సందర్భంలో మంచిగానే ఉంచుకుంటామనీ, పార్టీ సమావేశాలకు తాను హాజరు గావడం అంత సమంజసంగాదేమో ఆలోచించండన్నటుల తెలుస్తోంది. జనతా పార్టీలో ప్రవేశపెట్టేవారు ఏలాఉండాలో ఆయన తమ అభిప్రాయంచెప్పారని అనుకుంటున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యస్వామి గూడా జనతా పార్టీని ఏవిధంగా బలపరచాలో చెప్పారు. జనతా వారు ఏ నిబంధనలు పెట్టుకున్నా పార్టీ పరుడి, శిక్షణకు నిబంధనలు పెట్టుకున్నా ఎట్టి బలపడి శిక్షణకు, సమర్థతకు, పేపకు అది ప్రతీక కావాలనే అంతా అభిప్రాయ పడుతున్నారు. అది కాంగ్రెసుకు మరొక నకిలీ వ్యవస్థ గారాదని కార్యకర్తలు స్పష్టంగా చెప్పారు. మధ్యాహ్నం మళ్లీ కార్యవర్గం సమావేశం అయి జనతాలోకి చేర్చుకోవలసిన వారికి యోగతార్హతలు నిర్ణయిస్తుంది. నెలాఖరుకు అఖిలభారత జనతాపార్టీ కొన్ని లక్షణాలు నిర్ణయిస్తుందని, రాష్ట్ర సంఘం కూడా కొన్ని సూచనలు పెట్టడం, మంచిదే నని అనుకున్నారు.

గుంటూరులో కత్తిపోటు సంఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 8 : గుంటూరులో జూట్ మిల్లులో సమ్మె కొనసాగించాలన్న వర్గానికి, సమ్మె వద్దనివేసి పనిలో చేరిన వర్గానికి బుధవారంనాడు జరిగిన సంఘర్షణలో ఒకరు కత్తిపోటుకు గురై హాస్పిటల్‌లో చేర్చబడారు.

—:o:—

సెంట్రల్ ఎక్సైజుచే 1400 కేజీలదొంగపొగాకు పట్టివేత

విశాఖపట్టణం, ఏప్రిల్ 9: శ్రీకాకుళంజిల్లా మెట్టపల్లి గరుడుబిల్లి గ్రామాలలో సెంట్రల్ ఎక్సైజుకు చెందిన నిరోధక విభాగపు వారు ఎక్సైజు రుసుం చెల్లించకుండాపున్న 1400 కిలోగ్రాముల తుద్ధి చేసిన పొగాకు స్వాధీనపరచుకొన్నారు. ఈ పొగాకు విలువ రు. 9,200 లు వుంటుందని అధికారులు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో జనతా ఓటమికి కారణాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9 : రాష్ట్ర జనతా పార్టీ కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య కార్యవర్గానికి లోక్‌సభ ఎన్నికల్లో తమపార్టీ అపజయం పొందడానికి దారి తీసిన కారణాలగూర్చి 19 పుటల నివేదికను సమర్పిస్తూ, రాజకీయ, ఆర్థిక, సాంఘిక కారణాలను పేర్కొన్నారు. వాటి సారాంశ మిది :—

"హరిజనులను అట్టడుగు వర్గాలనువారిగా ఆకర్షించ లేక పోయాము. శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంలో వారి వ్యామోహం పోలేదు. వారిపేరు చెప్పుకునే కమ్యూనిస్టులను గూడా వదిస్థానాలనుంచి తప్పించి కాంగ్రెసునే ఆమె ముఖం చూసి వారుకట్టబెట్టారు. జనతా కొత్తగా వచ్చినది. మధ్య తరగతులలోనే చొరబడినది గాని, అడుగు దాకా తగు వ్యాప్తి పొంద లేదు. ఉత్తరాన వీచిన జనతా జంజంబామతం దక్షిణాదిన క్రింది వర్గాల దాకా సోకలేదు.

ప్రభుత్వం తమ అధికారాన్ని దుర్వినియోగం చేసినది. బస్సు ఆపరేటర్లు, కంట్రాక్టర్లనుంచి చందాలు విరివిగా వసూలు చేసినది. బాలట్ పెట్టెల్లో కట్టకట్టలుగా వోట్లు తమవారికి పడేట్లు ఏర్పాట్లు చేసుకున్నవి. ఈ వ్యవహారం నిజమో గాదో కేంద్రం ఒక దర్యాప్తు సంఘాన్ని వెయ్యాలి.

"ఎన్నికల్లో చట్టానికి విరుద్ధంగా మంత్రులనే కాంగ్రెసు పార్టీ అభ్యర్థుల ఎన్నికలు నన్నాపాలు వచ్చి ప్రేక్షకులుగా ముఖ్యమంత్రి నియమించారు. నకిలీ వోట్లు కాగితాలుముద్రించారు. పెట్టెలు మార్చారు. ప్రభుత్వ అధికారులను తమప్రేవకానికి వినియోగించుకున్నారు. ఈ ఆరోపణలను గూర్చి మేము నియమించిన సంఘం వేదిక రావడం తోటే ప్రధానికి పంపిస్తాము. వివరాలు పంపిస్తే విచారిస్తామని ఆయన మాకు హామీ ఇచ్చారు. ఆ ప్రకారం మేము ఈ ఆరోపణల నివేదికను పంపిస్తాము. హరిజనులు అట్టడుగు తరగతుల ఉద్ధరణకు ఇతోధికం సేవచేయ కంకణం కట్టుకున్నాము.

పేదలకు కాంగ్రెసువారు అర చేతిలో వైకుంఠం చూపించారు. వారు సత్యాన్ని ఇప్పుడు గుర్తించి మేలుకొన్నారు. ఇళ్ళ స్థలాలు అందరికీ ఇవ్వలేదు. అప్పులుపరిగా ముట్టలేదు. మాయమాటలు చెప్పిమోసంగా వోట్లు సంపాదించారు. ఇక వారికి జ్ఞానోదయం అయింది. శాసనసభలకు ఎన్నికలకు మాకే వోట్లు ఇస్తారు.

చీపురుపల్లిలో ముగ్గురు వర్తకుల అరెస్టు

విశాఖపట్టణం, ఏప్రిల్ 9 : శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి లో నిఘా అధికారులు గత బుధవారంనాడు దాడి జరిపి ముగ్గురు వర్తకులను అరెస్టు చేశారు. వారి ఇండ్లను సోదా చేసి రు. 25,000 విలువ చేసే ఆహార ధాన్యాలు, వంట నూనె, కిరోసిన్ తదితర నిత్యావసర వస్తువులను స్వాధీనపరచుకున్నారు. వర్తకులను జ్యూడీషియల్ కస్టడీలో వుంచినటు అధికారులు చెప్పారు.

సంజయ్ గాంధి విమాన ప్రయాణాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : వైమానిక దళం విమానాలలో 47 పర్యాయాలు శ్రీ సంజయ్ గాంధి ప్రయాణం చేశారని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రాం లోక్‌సభలో చెప్పారు.

ప్రధాని బృందం సభ్యుడుగా, కేంద్ర మంత్రులెవరో రాష్ట్ర ముఖ్యమంత్రులతో కలసి ఆయన ప్రయాణం చేశారన్నారు. రక్షణ దళాల విమానాలలో ప్రయాణం చేయడానికి శ్రీ సంజయ్ గాంధికి కేంద్రం ప్రత్యేకించి డబ్బు ఖర్చు చేయలేదా? శ్రీ రామావజ ప్రశ్నకు సమాధానం చెబుతూ పేర్కొన్నారు.

రాష్ట్రప్రభుత్వాలు తదితర ముఖ్యులకోసం ఏర్పాటుచేసిన విమానాలలో ఆయన ప్రయాణం చేశారన్నారు.

యథేచ్ఛగా పార్లమెంటు కార్యకలాపాల ప్రచురణ: బిల్లుకు లోక్ సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: సివిల్, క్రిమినల్ విచారణలకు ఆస్కారం లేని విధంగా పార్లమెంట్ కార్యకలాపాలను యథేచ్ఛగా ప్రచురించేందుకు పత్రికలకు స్వేచ్ఛ కలిగించే బిల్లును సభ్యుల పూర్ణధ్వానాల మధ్య లోక్‌సభ ఆమోదించింది.

అత్యవసర పరిస్థితి కాలంలో ఫిరోజ్ గాంధి చట్టం వలన ఏర్పడిన పై రక్షణను లోగడ ప్రభుత్వం రద్దు చేసింది.

కేంద్ర సమాచార శాఖమంత్రి శ్రీ హెచ్. కె. అద్వాని పార్లమెంటరీ కార్యకలాపాల (ప్రచురణకు రక్షణ) బిల్లును ప్రవేశపెట్టారు. జనతాపార్టీ ప్రభుత్వం పత్రికలపై పూర్తి విశ్వాసాన్ని కలిగి ఉన్నదని, ప్రజలు, పత్రికలు న్యాయవ్యవస్థ పార్లమెంటు, ఇంకా ప్రజాస్వామ్య లక్షణమైన ప్రతి చిన్న సంస్థ పైన విశ్వాసాన్ని కలిగి ఉన్నదని శ్రీ అద్వాని అన్నారు.

పై బిల్లు, ఇదే విధమైన ఇతర బిల్లు ఆమోదంతో, రాజ్యాంగం 42వ సవరణ చట్టం ద్వారా లోగడ ప్రభుత్వం కల్పించిన హక్కులను తమ ప్రభుత్వం తగ్గించి వేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ చర్యల మూలంగా ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేస్తున్నదని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య మంది ప్రజాభిప్రాయంపై ఆధారపడి ఉన్నదని, వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేసే పార్లమెంటు అత్యున్నతమైన సంస్థ అని ఆయన అన్నారు. సభలో తమ ప్రతినిధులు మాట్లాడే విషయాలను తెలుసుకొనే హక్కు ప్రజలకు ఎప్పుడూ ఉండాలని ఆయన అన్నారు.

పత్రికా స్వేచ్ఛ లేని ప్రభుత్వం, ప్రభుత్వంలేని పత్రికా స్వేచ్ఛ—ఈ రెండిటిలో ఎంచుకొనవలసి వస్తే, రెండవ దాని ఎంచుకుంటానని థామస్ జాఫర్‌సన్ చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, పత్రికలు తీవ్రంగా విమర్శిస్తున్న విషయంలో కూడా జాఫర్‌సన్ ఈ వ్యాఖ్యను చేసినట్టు శ్రీ అద్వాని పేర్కొన్నారు.

ఐదేండ్లలో జాతీయస్థాయిలో విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పాటు

విశాఖపట్టణం, ఏప్రిల్ 9: వాలుగు దక్షిణాది రాష్ట్రాలలో ఏర్పాటయిన విద్యుచ్ఛక్తి గ్రిడ్‌కు బిహార్, ఒరిస్సా ముడివడి వున్నాయి. దాని వలన అవసర పరిస్థితులలో ఒరిస్సా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తి బదలాయింపు సాధ్యమై ప్రాగా సాగుతున్నదని ఒరిస్సా విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీరు శ్రీ జె. ఎం. సత్పాయక్ నేడిక్కడ చెప్పారు. ఈ ఆగ్నేయ గ్రిడ్‌ను వచ్చే ఐదేండ్లలో పశ్చిమ, ఉత్తరపు గ్రిడ్‌లతో ముడి పెట్టి అఖిల భారత స్థాయిలో ఒకే విద్యుచ్ఛక్తి గ్రిడ్‌ను ఏర్పాటు చేసే ఆలోచన కలదని వెల్లడించారు. విద్యుచ్ఛక్తి పరిస్థితి మెరుగు అయిన తరువాత ఇది సాధ్యమవుతుందన్నారు. వినిమయ దారులకు అప్పుడు కొంత వెసులుబాటు కలుగుతుందని వివరించారు.

రష్యానుంచి ఒరిస్సా విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు సాధన సామగ్రి దిగుమతి గురించి ఆయన ఇక్కడకు వచ్చారు. ఇలిమెల పవర్ ప్రాజెక్టు తాలూకు ఆరు యూనిట్ల పని ప్రారంభించారని, ఒరిస్సాకు, విద్యుచ్ఛక్తి సమస్య, కోతలు లేవని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యున్మండలి చెయిర్మన్ శ్రీ తాతారావు కోరికపై తాము ఈ రాష్ట్రానికి 100 మె.వా. విద్యుచ్ఛక్తి కొత్తగూడెం కేంద్రం వద్ద చిక్కులు ఏర్పడినపుడు సమకూర్చి వున్నామని, ఇప్పుడు కూచా బలిమెలా నుంచి 20. మె.వా. విద్యుచ్ఛక్తిని సప్లయ్ చేస్తున్నామని తెలిపారు. నిజానికి వప్పందం ప్రకారం అలా ఇవ్వవలసినవి అవసరం ఏమీ లేదన్నారు. ఏగువ, దిగువ సీలేరు ప్రాజెక్టుల వద్ద విద్యుదుత్పత్తికి విడుదలయ్యే జలాలను పంపిణీ చేసుకోవాలనే వప్పందం చెయ్యాలంటున్నారు. మాచ్ ఖండ్ ప్రాజెక్టు క్రింద 120 మె.వా. విద్యుచ్ఛక్తిని 7:30 నిమిషాలలో పంపిణీ చేసుకుంటున్నామని ఆంధ్రకు అవసరం కలిగినపుడల్లా ఎక్కువ విద్యుత్తునే ఇస్తున్నామని స్పష్టం చేశారు.

నెల్లూరులో 98 శాతం పన్ను వసూలు

నెల్లూరు, ఏప్రిల్ 8 : పౌరిక మున్సిపాలిటీ పూర్తి పూర్వాంతర పరిశుభ్రపన్ను, వృత్తి పన్నుల రూపంలో రు. 32.55 లక్షలు వసూలు చేసి రికార్డు సాధించింది. వసూలు చేయవలసిన పన్నుల మొత్తం రు. 33.15 లక్షలు. ఈ విధంగా 98.2 శాతం పన్నులను ఈ మున్సిపాలిటీకి వసూలు చేయబడినది.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు
టెండరు నోటీసు

పి.డబ్ల్యు.డి.యూనిట్ మూడ్వాలా ప్రజాపోర్టు నిర్మాణపనులు (అంచనావిలువ రు.3,01,000) అనుభవంగల కంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండరులలో పిలువబడ

లేఖలు

పిన్ కోడ్

అయ్యా, ఉత్తరముల బట్వాడా విషయములో పిన్ కోడు పద్ధతి ప్రవేశపెట్టి యున్నారు. ఆ ప్రకారం ఫలానా వూరు ఫలానా పిన్ నెం. ఏర్పరచి యున్నారు. కాని ఉత్తరముల అడ్రసులో పిన్‌కోడు నెంబరు వేసినను ఉత్తరము సకాలంలో చేరక అదే వూరు పేరు గల 2, 3 వూరులు తిరిగి ఆలస్యముగా చేరుచున్నవి. ఈ విషయము అధికారులు గ్రహించెదరని కోరుచున్నాను.

పేకేటి పట్టాభిరామయ్య, కావవరం
పిన్. 534328.

అప్రెంటిస్‌లు

అయ్యా, అప్రెంటిస్ శిక్షణ కాలాన్ని 3 సం. ల నుండి 1 సంవత్సరానికి తగ్గిస్తూ 1961 అప్రెంటిస్ చట్టంలోని కొన్ని నిబంధనలను ఇటీవల సవరించారు. ఈ సవరణ 1976 జనవరి 23 నుంచి అమలులోకి వచ్చింది. అందువల ఆ తరువాత చేరిన వారు 1 సంవత్సరం మాత్రం శిక్షణ పొందితే సరిపోతుంది.

కానీ, మేము 1976 జనవరి 23 కు ముందు అప్రెంటిసులుగా చేరాము అందువల్ల మాకు ఈ సౌకర్యం వర్తించటం లేదు. మా తరువాత చేరిన వారి శిక్షణ కాలం ఒక సంవత్సరంలో పూర్తి అవుతోంది. ఒక నిబంధనను మార్చినప్పుడు దానిని కొందరికి మాత్రమే వర్తింపజేయడం సమంజసం కాదు. అందువల మా విషయంలో కూడ శిక్షణ కాలాన్ని ఒక సంవత్సరానికి తగ్గించ వలసిందిగా కోరుతున్నాము.

ఏం. వాగేశ్వర్, బి. వర్సింగ్‌రావు
ఎన్. ఆర్. టి. 374, జవహర్‌నగర్,
హైదరాబాద్— 500020.

రవాణా సౌకర్య లోపము

అయ్యా, మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపురం తాలూకాలోని ప్రజలు వర్షాకాలములో ప్రయాణించుటకు చాల యిబ్బందులకు గురియగుచున్నారు. వేసవి కాలములో మాత్రమే ప్రవేటు బస్సులు నడపుటచే ప్రయాణమునకు కొంత వీలగుచున్నది. విపరీత వరా కాలములో ఒకే మార్గము గుండా పోవుటకు వీలగును. (వయా) వాగ్‌కర్నూల్ మీదుగా ప్రయాణించు మార్గము తప్ప వేరే మార్గము గత్యంతరము లేదు. వనపర్తినుండి కొల్లాపురంనకు పోవు మార్గము శిథిలం మునక ప్రాంతములో పోవుటచే అభివృద్ధి కరమగుటలేదు. వనపర్తి నుండి కొల్లాపురం (వయా తెల రాళ్లపల్లి) కమిపాన మార్గమును తొందరలో అభివృద్ధి గావించి బసేము కొంతవరకు రవాణా లోపము లేకుండా ప్రయత్నము చేయుగలరని మరవి విశ్వసించుచున్నాము.

వి. వెంకటస్వామి, కల్వాలు పల్లి
509102.

మనకత లేదు !!

అయ్యా, 1977 మార్చి నెల్లు నెల్ల రోజు. పదిన్నరకు 'బాబుగారు' వరకు పదించారని పీడుగు వార్త. ఒక వక్తం అయింది— ఆయన రోగపడి లేచి నర్సింగ్ హోము దించి వచ్చారు. తళ్లోగా కోల్కొని అయిదు రోజుల్లు బరువు దిగ్గాన్నని కూడా స్వయంగా చెప్పారు. అంతలోనే ఇంత ఆకస్మికంగా గుండె పోటు వల పోయారని మొదటి తేదీ వార్త. ఆన్మదాదులకు అది బాకు పోటు.

అజాండం సీతారామశాస్త్రిగారిని ఏరు గని వారు అరుదు. చిరకాలంగా మద్రాసు వివాసి. మహాపండితుడు. బహుముఖ పురాణ వేత్త. గొప్ప వక్త. సౌమ్యశీల. గడ్డి పురాణ ఘట్టాలను అతి రంజకంగా జన ప్రియంగా విప్పి చెప్పగల సమరులలో మేటి.

పురాణ ఘట్టాలే కాదు, సామాన్యులు ఎదుర్కొనే ఎన్నో సంసార ఘట్టాలను సులువుగా అవరీగా పరిష్కరించిన సవ్యసాచి శాస్త్రిగారు. అందుకనే ఎటువంటి చిక్కులు వచ్చినా 'బాబుగారూ'అంటూ ఆయనకు కష్టసుఖాలు నివేదించి సుకరమైన దోవ తెలుసుకు వెళే వారు ఎంతో మంది. పరోపకృతి ఆయన జీవిత లక్ష్యం. ఆయన మాపే ఆప్యాయత సాటిలేనిది. ఒక్క మాటలో చెప్పాలంటే— శాస్త్రిగారూ, వాలుగేళ్ల క్రితం విడనాడిపోయిన వారి సతీమణి అన్న పూర్ణమ్మగారూ సంఘ సేవకు ముందంజ వేసి అమర వీరులుగా పేరు పొందారు. ఈ పుణ్యదంపతులు ధన్యజీవులు.

వారు ఆర్జించిన కుటుంబ మర్యాదను నిలబెట్టగల ముగ్గురు కుమారులున్నారు. 'ఆండుడు' అని పేరు గడించిన మహా పండితుడు సీతారామశాస్త్రి గారి ఎడబాటుకు విలపించే అశేష మిత్రబృందాన్ని ఆయన సృష్టించుకున్నారు. బాబు' గారి ఆత్మ శాంతికి ఇదే మా భక్త్యంజలి!

ముద్దా విశ్వనాథం, మద్రాసు.

కీ. శే. శివశంకరస్వామి సంస్మృతి

కవివరు తల్లావర్జుల
శివశంకర శాస్త్రిగారి శ్రీచరులెల్లన్
భువులకు బహురీతి తెలుగుం
గడితా లలితాంగి కంటఁ గుబహుళలనుఁజా!

విద్యార్—వారణాసి వేంకటేశ్వరులు, రామిరెడ్డి పేట, నరసరావుపేట.

విద్యార్థులే ఎన్నుకోవాలి

అయ్యా, ఇంతవరకు కళాశాలలో విద్యార్థి నాయకులను వారి వారి ప్రతిభల వాదారణ చేసుకుని ఉపాధ్యాయులే నియమించుట జరుగుచున్నది. మరి విధానమును ఏ ఉద్దేశ్యంతో ప్రతిపాదించిరో అర్థమగుటలేదు. ఏందువల్లనంటే విద్యార్థి నాయకులను వారు విద్యార్థులచే ఎన్నుకొనబడువెనని కదా!.... కావున రాబోవు విద్యా సంవత్సరమునుండి అయినను విద్యార్థి నాయకులు విద్యార్థులచేతనే ఎన్నుకోబడునట్లు చేయుగలరని అధికారులకువిన్నవించుకొనుచున్నాను(ము).

బి. డి. ఎం. అంబేద్కర్, శ్రీ వి. బి. ఆర్. గవర్నమెంటు డిగ్రీ కళాశాల, జేర్లా.

బదిలీలు

అయ్యా, వంచాయితీరాజ్య శాఖ నుండి ఉపాధ్యాయులెవ్వరిని తిరిగి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే వరకు బదిలీ చేయరాదని 21.5.1975న సెలవిగ్రాము ద్వారా నిషేధము జారీచేసినది. ఈ నిషేధము అత్యవసర పరిస్థితి విధించిన తరువాత కొంతకాలం అమలులో ఉండేది. కొందరు సమితి అధ్యక్షులు పై ఉత్తర్వులను ఉల్లంఘించి ఉపాధ్యాయులను బదిలీలు చేశారు. జిల్లా విద్యాశాఖాధికారులకు అప్పీలు చేసుకొనగా, పై బదిలీలు అక్రమమని, ఉత్తర్వులు ఇచ్చినప్పటికి వదనీ నిరమణ చేసిన సమితి అధ్యక్షులు అమలుచేయలేదు. తరువాత స్పెషల్ ఆఫీసరుకు విజ్ఞప్తి చేసుకొనగా వారు చర్య తీసుకొను లోపున ఉపాధ్యాయులెవ్వరు, తమ స్వంత గ్రామములకు వదిహేను రోజో పీటర్లు లోపున వదిలేయరాదనే జి. ఓ. ను ప్రభుత్వం జారీచేసినది. దీని ఫలితముగా వలభయాతం ఉపాధ్యాయులు వారి వారి స్వస్థలముల నుండి బదిలీలు చేయబడ్డారు. ఇటీవల ప్రభుత్వం ఈ ఉత్తర్వులను ఒక సంవత్సరంపాటు సస్పెండ్ చేసినట్లు ప్రకటించడం ముదావహం.

ప్రభుత్వంవారు నిషేధపు ఉత్తర్వులకు వ్యతిరేకంగాను, స్వగ్రామములో పనిచేయరాదనే ఉత్తర్వులను అనుసరించి జరిగిన వలభయాతం బదిలీలను రద్దు పరచగలందులకు కోరుచున్నాను.

కొగ్గుమంత్రి ప్రభాకరరావు, టేవర్, సి. పి. పేట, యలమంచిలి.

కేంద్రంలో ఆంధ్రులు

అయ్యా, కేంద్రంలో జనతా ప్రభుత్వ స్థాపన పరిణామించిగిన పరిణామము. జనతాకు లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ ఏకైక ప్రతినిధి ఆయిన శ్రీనీలం సంజీవ రెడ్డిగారు లోక్‌సభ సభాపతి పదవికి ఎన్నిక కావడం, నేటి పరిస్థితులలో అత్యవసరమయినను, ఆంధ్రులకు అనంతృప్తిని కలిగించింది. మంత్రివర్గంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యము లేకపోవుటయే దీనికి కారణము. ముక్క అభిప్రాయవర్గం వారు ఆంధ్ర ప్రముఖులగు శ్రీయుతులగు తన్నీటి విశ్వనాథం, సర్దార్ లచ్చన్న, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ జాగర్లమూడి తిమ్మయ్యలు పదవులలో ఏ ఒక్కరికైనను మంత్రివర్గంలో స్థానం కల్పించి, (రాజ్యసభ సభ్యులుగా చేయుట ద్వారా) ఆంధ్రులలో ఈ అసంతృప్తిని తొగించి, జనతాపార్టీ (రాష్ట్రంలో) పటిష్టపరచడానికి తోడ్పడవలసి ఉన్నది. రాష్ట్ర జనతాపార్టీ నాయకులు మాత్రం కృషి చేసి, రాష్ట్రంలో జనతాపార్టీని బలపర్చగ మొనర్చగలరని ఆశిస్తున్నాను.

బి. వి. నరసింహారావు, యువజనతా పార్టీ, విజయనగర కాలనీ, హైదరాబాద్.

డి. ఎ. పై పటేల్ ప్రకటన: ఉద్యోగుల అసంతృప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: కేంద్ర ప్రభుత్వోద్యోగుల డి. ఏ విషయంలో అంతకు ముందు జరిగిన అన్యాయాలను కొత్త ప్రభుత్వం సరిదిద్ది న్యాయం చేకూర్చు గలదనే ఆశతో వున్న సమయంలో ఆర్థిక మంత్రి శ్రీ హెచ్.ఎం. పటేల్ డి.ఏ పై చేసిన ప్రకటన మిగుల దిగ్భ్రాంతి కలిగించిందని అఖిల భారత రక్షణ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ చెప్పారు.

'కరువు భత్యం వాయిదాలను ఇవ్వరాదన్న ప్రభుత్వం నిర్ణయం సముచితమైనదని కాదు ఈ విషయాన్ని తెలియ జెప్పేందుకు కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఒక బృందంతో ఇంటర్వ్యూ జరపటానికి అనుమతి ఇవ్వవలసినదిగా ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని శ్రీ బెనర్జీ కోరారు.

రాజస్థాన్, గుజరాత్‌కు రాష్ట్ర పాడి సంస్థ నెయ్యి

విజయవాడ, ఏప్రిల్ 9 : రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలకు నెయ్యి విగుమతి చేయటానికి ఆంధ్రప్రదేశ్ పాడి అభివృద్ధి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం క్రింద రాజస్థాన్‌కు 60 టన్నులు గుజరాత్‌కు 17 టన్నులు నెయ్యి సరఫరా చేస్తుంది.

ఢిల్లీకి 17 టన్నులు, పంజాబ్‌కు మరో 17 టన్నుల నెయ్యిని సరఫరా చేయటానికి సంస్థ అంగీకరించినట్లు అభివృద్ధి విభాగం డైరెక్టర్ శ్రీ ఎం. పూర్ణచంద్రరావు ఇక్కడ చెప్పారు. అదికాక విజయవాడ పాల ఉత్పత్తుల ఫ్యాక్టరీ రక్షణ శాఖకు 6550 టన్నుల పాల పొడిని సరఫరా చేయటానికి ఆమోదించిందని ఆయన చెప్పారు.

రామేశ్వరరావు ఎన్నికపై హర్షం

గద్వాల, ఏప్రిల్ 7 : మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు అత్యధిక మెజారిటీతో ఎన్నిక అయిన శ్రీ జి. రామేశ్వరరావు పార్లమెంటులో కాంగ్రెసు పార్టి డిప్యూటీ లీడరుగా పోటీ లేకుండా ఎన్నికైనందుకు పౌరులకో కొందరు ముఖ్యులు సంతోషం ప్రకటించారు. మహబూబ్ నగరం జిల్లాకిది గర్వకారణము అని వ్యాఖ్యానించారు. కొందరు వారికి అభినందనలు తెలిపారు. (స్వ.వి)

"దేశమంటే...కాదోయ్"

ముప్పులు సంవత్సరాల కాంగ్రెసువారి అనేచిన్నవరిపాలనలంతంకావడంతో, దేశానికి ప్రజాస్వామ్య పునాదులు గట్టి పడి పత్రికా వాక్స్వాతంత్ర్యాలు సిద్ధించడంతో అభివృద్ధిచెందిన అనేక దేశాలు అప్పటివుతో మునిగిలేలాయి. వెనుక బడిన దేశం ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క భారం మోయలేదని ఇతర దేశాల అనుభవం మీద, తమ సమ్మకమ్మాడ ఆధారపడి ప్రవచించిన ప్రభుత్వాలు మనదేశం యొక్క, ప్రజలయొక్క రాజకీయ పరిణతికి శాంతిపియత్నానికి తలవంచక తప్పదు.

అత్యవసర పరిస్థితి విధింపు, పౌర హక్కుల మీద నిర్బంధాలు, పెరిగిపోతున్న అనీతి— నీటికి వ్యతిరేకంగా ప్రజల వోటు చేజారనడంలో సందేహం లేదు. పట్టణాదిరాష్ట్రాలలో నామమాత్రంగానే ఉన్న, జనతా పక్షానికి వోటు చేసిన వారి మొత్తం, పోలయిన వోట్లలో 30 నుంచి 40 శాతం ఉన్నది. కేంద్రంలో అధికారానికి వచ్చినందున జనతాపక్షం రాష్ట్ర ప్రభుత్వాలకు తన్నుకుండా వేడి పుట్టిస్తుంది. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి చోట యీ వేడి హెచ్చు సాయికి చేరుకోవచ్చు.

అత్యవసర పరిస్థితి వలన ఎట్టి ప్రయోజనం కలుగలేదనుకోవడం కొంత నిజానికి వ్యతిరేకం. ఈ సంగతి నిర్బంధంలోంచి నిడుదలయిన నాయకుల ప్రకటనలు రూఢిపరుస్తాయి. అయితే, గడచిన కొద్ది నెలల్లో ప్రభుత్వ యంత్రాగపు నూటి పోటి ఘాటు దెబ్బలకు దేశం మేధస్సు యొక్క పొరలు కుంచించుకు పోయి, సునిశితమైన ఆలోచనతరంగా లుత్పన్నించవలసిన చోట దట్టమయిన నీకటి పేరుకునిపోయి, యదార్థమేదో అయదారు మేదో వివక్షించే జ్ఞానం కోల్పోయింది. ఒక విధంగా యీ పరిస్థితిని అత్యవసరపరిస్థితి విధింపునకు ముందున్న పరిస్థితితో పోల్చవచ్చు. ఇప్పుడు ఎన్నికలు ప్రజలను ఒక నూతనానుభవానికి గురిచేసి మరింత పరిణత మనస్కులను చేశాయి.

మార్పు వాంఛనీయం. అయితే, ఆ మార్పు వలన కలిగే ఫలితాన్ని బట్టి కూడా మనం నిర్ణయించాలి. కేవలం అధికారం అనే సూత్రంతో పరస్పర వైరుధ్యం, శీక వైవిధ్యంగల పక్షాలని బంధించడం కష్టం. తమ తమ ప్రత్యేక అస్తిత్వాన్ని త్రోసిరాజని జనతా పక్షంలో కలిసిపోయినందున, కాంగ్రెసు పక్షంలో లేని నిరుద్ధ ధోరణులేని తమ పక్షంలో లేవని భావిస్తారు లోకేదళం, జనసంఘం, పాత కాంగ్రెసు అంటే కొంతవరకు ఒప్పుకోవాలి.

పాతనిస్టుపార్టీవారు జనతాలోని ఇతర వర్గాల దృక్పథంతో అనేక సిద్ధాంతాలలో ఏకీభవించక పోవచ్చు. కాంగ్రెసు ఫర్ డెమొక్రసీ కూడా, వ్యక్తుల మధ్య బేధాభిప్రాయాలు ఆటుంచి, అధికార పక్షముతో సర్వసధాలా సహకరించవచ్చు. ఈ పరిస్థితులలో ప్రభుత్వ నిర్వహణ పట్లేరుకాయల మీద నడవేగానీ నల్లేరు మీద బండికాదు. 81 సంవత్సరాల శ్రీ మొరార్జీ అనుభవజ్ఞుడు, విజ్ఞుడు, అంతర్జాతీయంగా పేరుపొందినవాడు. తన వనరులన్నీ వినియోగించి ఎలా నిర్వహిస్తాడో చూడాలి.

కాంగ్రెసు తుడిచిపెట్టుకుపోవడానికి కారణమేమిటి ? అన్న ప్రశ్నకు వచ్చే జవాబులన్నీ ఒకే రీతిగా ఉంటాయి. ఎవరి కోసం జయం కలుగక పోతుంది అన్న దీమాతో వ్యవహరించిన తీరు, దేశం తమ వంటింటి కుందేలు అనే గర్వపోకతనం, ముఖ్యంగా కాంగ్రెసు దిగిపోవడానికి దారి చూపించాయి. అత్యవసర పరిస్థితి విధించిన కొన్ని నెలల వరకు ఢిల్లీలో అధికార వ్యవస్థ, పాలకపక్షపు యంత్రాంగం పని చేసిన తీరువేరు, తరువాతి దోరణి వేరు. ముఖ్యంగా 1976 జూలై నుంచి, పరిస్థితి మారిపోయింది. ఇంత పైశాల్యమూ, పైధ్యమూ గల దేశానికి నిరంకుశత్వంతో వ్యవహరించే ప్రభుత్వం లేకపోతే ప్రగతి సాధించడం కష్టం అనే నమ్మకాన్ని వాటుదానికి తతపిధాలా ప్రయత్నం జరిగింది. అది ఫలించకపోగా బెడిసికొట్టింది.

ప్రభుత్వంలోనూ పార్టీలోనూ ఎటువంటి స్థానమూ లేనివారు హటాత్తుగా ఇంతింతై వటుడింతై అన్నట్లు భారీ పాగి ప్రభుత్వం, ప్రజల సొత్తిన కాళ్లు చేతులు పెడితే అభిమానం, ఆత్మ గౌరవం కలవారెవరూ అంగీకరించరన్న సత్యాన్ని నిర్భయంగా చాటి చెప్పిన ఘనత భారత దేశానిది. అటువంటి అభిప్రాయ ప్రకటనకు అవకాశం కల్పించినందుకు సహజంగా శ్రీమతి గాంధికి కూడా అంతర్జాతీయంగా గౌరవం తిరిగి లభించింది.

ఉత్తరాది రాష్ట్రాలలో కుటుంబ నియంత్రణ సూత్రం అనులు జరిపిన తీరు, ఇంతకు పూర్వం కొనసాగుతున్న కార్యక్రమాల పట్ల కూడా ప్రజల వైముఖ్యాన్ని పెంచిందని తెలుస్తున్నది. సేచ కణతతో జాగ్రత్తగా అనులు జరుపవలసిన దాన్ని బలవంతంగా పై అధికారులను, పెద్దలను తృప్తిపరచేందుకు, అంటెలు నింపడానికి అనులు జరుపసేటి వచ్చే యిబ్బంది ఇప్పుడు తెలిసి వచ్చి ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాలు కాంగ్రెసుకు లోక్‌సభలో అధిక సంఖ్యలో ప్రాతినిధ్యం సమకూర్చాయి. కాంగ్రెసుపార్టీ వ్యవస్థకు, పార్వతీపురం పార్లమెంటరీ వర్గానికి మధ్య కొంత అభిప్రాయ భేదం కలిగే అవకాశం లేకపోలేదు. ఈ సమస్యను పరిష్కరించుకుని, కొంత కాలం తత్వాలన్నైనా కేంద్రంలో అధికారం పొందగల బలమయిన ప్రతిపక్షంగా ఎలా రూపు దిద్దుకుంటుందో చూడాలి. శ్రీ చవాన్ నాయకత్వం ఇందుకు దోహదం చేస్తుందనడంలో అనుమానంలేదు. అయితే అయితే శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నట్లు తమ ఘోర పరాజయానికి కారణాలను, ముప్పుందు ఎదుర్కొనవలసిన సమస్యలను గురించి కాంగ్రెసు నాయకత్వానికి సరైన ఆకళింపు ఉన్నట్లు లేదు. అత్యవసర పరిస్థితి సమయంలో అనుసరించిన పద్ధతుల ద్వారానే ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించబూనకపోవడం ఆవివేకం. ఎన్నికలలో ఘోర పరాజయానికి బాధ్యులైనవారు బాధ్యత వహించవలసినవారు ఎవరూ నుందుకు రాకపోవడం చూస్తుంటే,, ఏదో విధంగా ప్రభుత్వంలో కాకపోతే పార్టీనైనా తమ గుప్పిళ్లలో ఉంచుకోవాలన్న ఆరాటం స్పష్టంగా కనిపిస్తున్నది.

ధరల మీద అదుపుదల, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కొంతవరకైనా సాధించలేకపోతే, మధ్యంతర ఎన్నికల అవశ్యకత కలుగుతుందేమో! తమ బలవత్పూర్వక విధానాలకు వ్యతిరేకంగా అవసరానికి మించి ఆవేశపడి ప్రతిపక్షాలకు వోటు చేశామని ప్రజలు వెంటనే గుర్తించారు— అని కాంగ్రెసువారు అప్పుడే అభిప్రాయ పడుతున్న సూచనలు కనపడుతున్నాయి. ఇది బలహీనకరమయిన దోరణే. దేశ భవిష్యం పట్ల ఆసక్తి గల బాధ్యతాయుతమైన నాయకత్వం ఆత్మ విమర్శ చేసుకోవలసిన తరుణం యిది.

(ఇంకా ఉంది)

వి. శ్రీరామచంద్ర

'కళాకుటీరం' సాంస్కృతికసంస్థకు చేనేతశాఖామంత్రి శ్రీ కె. వి. కేశవులు ఐటీవల హైదరాబాదులో ప్రారంభోత్సవం చేయగా శ్రీమతి 'కుంకుమ' నాటకాన్ని అక్కినేనిమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఆవిష్కరించారు. నాటకరచయిత శ్రీ సరిపల్లి నాటకాలలో పాత్రధారులు కృష్ణం.

కళా కుటీరానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 9 రాజధానిలో నరికొత్త సాంస్కృతిక సంస్థ కళా కుటీరం ప్రారంభోత్సవం గురువారం రాత్రి రవీంద్ర భారతిలో జరిగింది.

చేనేత శాఖామంత్రి శ్రీ కె. వి. కేశవులు జ్యోతిని వెలిగించి, సంస్థ విశిష్టతను ఆవిష్కరించారు. సకల కళలను పోషించుటే కాక, దిక్కులేనివారికి అంగ విహీనులకు సహాయమును కోరు వారికి కొంత ఆర్థిక సదుపాయాలు చేసే కార్యక్రమాన్ని ఈ సంస్థ చేపట్టి పోతున్నందుకు మంత్రి తమ సంతోషమును తెలియపరచారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు శ్రీ జె. వీరాస్వామి ప్రభుత్వ మెంబరు అధ్యక్షతవహించారు. శ్రీ గఫూర్ బేగ్ రచించిన నాటకం (గ్రీవ్యంలో వసంతం" పుస్తకాన్ని సి. యశోదా రెడ్డి ఆవిష్కరించారు. రచయిత ఈ గ్రంథమును ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డికి అంకితం చేశారు. శ్రీ చొక్కారింగంఎం.ఎల్.సి. ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

ముఖ్యమంత్రి మహాయనిధికి రు. 500 చెక్కును "కళా కుటీరం" కార్యదర్శి శ్రీరంగా రెడ్డికి అందచేశారు. అంగ విహీనులు ఉపయోగించే ఉపకరణాలకు రు. 200 శ్రీ సన్యాసిరావుకు బహుమతి ఇచ్చారు.

శ్రీ గఫూర్‌బేగ్ సినీ సమంచములోని సన్నివేశాలు ఆధారంగా రచించిన 'కలిసిన మనస్సులు' నాటిక రసవంతంగా ప్రదర్శించబడింది.

కుమారి బృంద, శ్రీయుతులు రాచకొండేశ్వరరావు, విజయప్రకాశ్, వీరంనెట్టి లక్ష్మణ్ 'అమరేంద్ర' పాత్రపోషణ సంతృప్తి కలిగించింది.

-బాను.

శ్రీ నరేంద్రజీ స్మారక విగ్రహం, భవననిర్మాణానికి సన్నాహాలు

హైదరాబాద్, ఏప్రిల్ 10: దక్షిణ ఆర్య ప్రతినిధి సభవారు ఆర్య సమాజనాయకుడు స్వాతంత్ర్య సమరయోధుడు స్వామి సామానంద సరస్వతి (పండిత నరేంద్రజీ) స్మృత్యర్థం రు. 5 లక్షల వ్యయంతో ఒక స్మారక విగ్రహాన్ని, ఒక భవనాన్ని సుల్తాన్ బజారు క్రాస్‌రోడ్లలో నిర్మించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం దిగ్విజయం కావటానికి ఆర్యసమాజ కార్యకర్తలు, ప్రజలు పెద్ద మొత్తంలో విరాళాలు ఇవ్వవలసినదిగా కోరారు.

ఈ కార్యక్రమం గురించి ముఖ్యమంత్రి సహకారంపొందటానికి ప్రతినిధివర్గం ఒకటి శ్రీ జె. వెంగళరావును కలుసుకొంటుంది.

శ్రీ నరేంద్రజీ స్మారక నిధిని ఏర్పాటు చేశారు.

అయోధ్యకాండ

యామిజాల పద్మనాభస్వామి

65 వ సర్గ

తతస్తు సుందరాం తేషాం
సూతానాం పాణివాదకాః
ఉదాదాన్యుదాహృత్య
పాణివాదాన వాదయన్ 4

వందిమాగధులు అలాగు స్తోత్రం చేస్తూండగా ప్రక్కను చేతులతో తాళాలు కొడుతూ సుహారాజ ముసుపు చేసిన అద్భుత కార్యాలను మధ్య మధ్య తాము చెప్తూ తాళం వేస్తున్నారు.

తేన శబ్దేన విపాగాః
ప్రతిబుద్ధాస్తు సన్నయః
తాళాసాః : పంజరస్థాశ్చ యే
రాజ మల గోచరాః 5

పాటివాదకుల కరతాళధ్వనులచే ఆ మేడ పైరటి తోటల చెట్లకొమ్మలపై ఉన్న పక్షులు, అంతఃపురములో పంజరములందున్ను తుకాది పక్షులూ మేల్కొని కూయనారంభించాయి.

వ్యాప్తాతాఃపుణ్యశబ్దాశ్చ
వీణానాంచాపి నిస్స్వనాః
ఆశీర్గేయంచ గాథానాం
పూరయామాస వేశ్మతత్ 6

చిలుకలు మొదలైన పక్షుల ధ్వనులతో, వీణా స్వనములతో, రాజవంశ కథల అభ్యుదయ శబ్దాలతో దశరథ ప్రాసాదం నిండి పోయింది.

తతశ్శుచి సమాచారాః
పర్యుపాసా నకోవిదాః
స్త్రీవర ధరభూయిష్టాః
ఉపతస్థు ర్యథాపురా 7

తరువాత పవిత్ర ప్రవర్తన గలవారు సేవా సంనక్తచిత్తులున్నూ అయిన స్త్రీ పోరులూ, కుబ్జలూ, నపుంసక సేవకులూ యథాపూర్వముగా రాజాంతఃపురానికి వచ్చారు.

(సశేషం)

పొద్గోర్నీ, కార్టర్‌ల హామీలు: నిబంధ సభ సంతృప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: హిందూమహాసముద్ర ప్రాంతాన్ని నిస్సైనికీకరణ మండలంగా గూపాలించడం గురించి ఇటీవల అమెరికా అధ్యక్షులు శ్రీ కార్టర్, సోవియట్ అధ్యక్షులు శ్రీ బ్రెజ్నేవ్ చేసిన ప్రకటనలు అక్కడ శాంతి మండలం ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను ప్రోత్సహిస్తున్నవని 25 నిబంధ దేశాల మంత్రుల సమావేశం విడుదల చేసే ప్రకటనలో పేర్కొన బడగలదని తెలుస్తున్నది.

ఈ ప్రకటన ముసాయిదాను భారత్— ఇతర దేశాలతో కలసి తయారూ చేస్తున్నది. ఆర్థిక, రాజకీయ సంక్షోభ సమావేశాలు ప్రారంభమై నేటికి మూడవ రోజు. నేటి పత్రికాలకాలం వరకు ఈ సమావేశాలు జరిగాయి. తమ పనిని దాదాపుగా ముగించాయి.

సామ్రాజ్యవాదుల కుట్రలపై హెచ్చరిక

అంతకు ముందు ప్రపంచ సమస్యలలో ఇంకా న్యాయంగా పరిష్కారం కావలసి వున్నవి ప్రస్తావించ బడినవి.

సామ్రాజ్య వాద దేశాలు అభివృద్ధి నిరోధక శక్తులకు అధికారం కట్టబెట్టాలని ఆగ్నేయాసియాలో ప్రయత్నాలు చేస్తూవున్నవని లావోస్ ఆరోపించింది. లావోస్ ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ సాబన్ శ్రీతీర్థ సామ్రాజ్య వాదులకు థాయ్‌లాండు ఒక సాధనంగా ఉపయోగపడుతోందని తెలిపారు. ఇది నిబంధ ఉద్యమానికి ప్రమాదం తెచ్చి పెడుతోందన్నారు. గత కొంలో అధినేతల సమావేశం నిర్ణయాలకు చారిత్రక ప్రాముఖ్యం కలదిగా వర్ణించారు. ఇంకా పెక్కు సమస్యలు పరిష్కారం కావలసివున్నవని చెప్పారు. అరబ్ ప్రాంతాలను అక్రమంగా ఇస్రాయిల్ అక్రమించుకుని వుండడం సామ్రాజ్య వాదుల పట్ల అభ్యదయ ప్రభుత్వాలను చాటుమాటుగా పడగొట్టించడం గురించి ప్రస్తావించారు.

పాలస్తీనా విమోచన సంస్థ రాజకీయ విభాగం అధిపతి శ్రీ ఫరూక్ కద్దుమీ నిబంధ, తృతీయ ప్రపంచ దేశాలు కలసి కట్టుగా కృషి చేస్తూ పాలస్తీనా సమస్యపై సమితి తీర్మానాల అమలుకు తగు మార్గాలు చూడాలని కోరారు. ఇస్రాయిల్ ఈ తీర్మానాలను తిక్కస్తోందన్నారు. అమెరికా వీటో క్రమయోగించడాన్ని నిరసించారు. పాలస్తీనా విమోచన సంస్థ నిబంధ దేశాలకు కృతజ్ఞత కావుతోందని తెలిపారు.

నిబేతమంత్రుల సభ స్థీనరీ సమావేశం తిరిగి సోమవారానికి వాయిదా పడింది.

సంజయ్ రాజీనామా: బరువా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 : శ్రీ సంజయ్‌గాంధీ రాజీనామా చేయాలని తాసెన్నడూ కోరలేదని, అయితే ఏ. ఐ. సి. సి. నుంచి ఆయన రాజీనామా చేయటం ,అలోచనతో చేసిన పనిగా తాను అనుకుంటానని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా వెల్లడించారు.

శ్రీ బన్సీలాల్‌ను రాజీనామా చేయమని అడిగి ఆయన రాజీనామాను పత్రాంతరం స్వీకరించానని ఆయన తెలిపారు.

శ్రీ బన్సీలాల్ చేసిన దానికి శ్రీ సంజయ్ గాంధి చేసిన దానికి తాలా వ్యత్యాసం వున్నదన్నారు.

నల్గొండ జిలాలో పేదలకు గృహ నిర్మాణ పథకం

నల్గొండ, ఏప్రిల్ 19: పేద్యాణ కుటుంబాలకు చెందిన పేదవారి నివాసం కోసం జిల్లా అధికారులు ఒక గృహ నిర్మాణ కార్యక్రమం తలపెట్టారు.

రు 6 వేల ఖర్చుతో ఒక గృహాన్ని నిర్మించి అందిస్తే ఒక సమావాను తయారు చేశారు. రు12 వందలు డిపాజిట్ కట్టగలిగిన వారందరికీ ఈ ఇల్లు నిర్మించి ఇస్తారు. తక్కిన మొత్తాన్ని ఇతర ఆర్థిక సంస్థల భరిస్తాయి. మొత్తం రుణాన్ని 10 సంవత్సరాలలో 6 శాతం వడ్డీపై వసూలు చేస్తారు.

ప్రజల స్థితి గతులను పరిశీలించి వెంటనే ఒక రిపోర్టు తయారు చెయ్యాలని, డిపాజిట్ కట్టకలిగే వారి లిస్టు తయారు చేయాలని పోలీసు అధికారులకు జిల్లా కలెక్టరు శ్రీ టి. నాగరత్నం ఉత్తర్వు చేశారు.

ఈ పథకాన్ని జిల్లా మొత్తం మీద అమలు జరపాలనుకుంటున్నారు.

ధరల పెరుగుదలపై నేడే కేంద్ర మంత్రివర్గ సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 : ఇటీవల కొన్ని నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను గురించి కేంద్ర మంత్రివర్గం లాలూకు ఉప సంఘం, సోమవారంనాడు పరిశీలిస్తుందని జనతా పార్టీ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రామ్ ధన్ చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీ మురార్జీదేశాయ్, శుక్రవారంనాడు జనతాపార్టీ జాతీయ సంఘ సమావేశంలో ప్రసంగించినప్పుడు ఉపసంఘ సమావేశాన్ని గురించి తెలియజేశారని ఆయన చెప్పారు.

చర్చలో పాల్గొన్న చాలామంది సభ్యులు యిటీవల ధరల పెరుగుదలపై ఆందోళన నెలబుచ్చి, లక్ష్యణ చర్యలు తీసుకొనవలసిన ఆవసరాన్ని గురించి నొక్కి చెప్పారని ఆయన తెలిపారు.

హైదరాబాద్, ఏప్రిల్ 10:

విదేశాంగ సమన్వయ విభాగం తాలూకు విదేశాంగమంత్రుల సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధి వర్గ నాయకులకు తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి ఈ 7-న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో విందు చేశారు. కొందరు నాయకులతో సంభాషిస్తున్న శ్రీ జత్తి ని విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ వాజపేయీలు చిత్రంలో చూడవచ్చు.

భారత ప్రాతిపదిక విదేశాంగ విధానంలో మార్పులేదు: ఏ. బి. వాజ్‌పేయీ ప్రకటన

శ్రీనగరు, ఏప్రిల్ 10: భారత్‌లో ప్రభుత్వం మారినంత మాత్రాన ప్రాతిపదిక విదేశాంగ విధానంలో మార్పు ఏమీ వుండదని విదేశమంత్రి శ్రీ వాజపేయీ 9వ తేదీన ఇక్కడ పౌరసంఘం ఏర్పాటుచేసిన ఒక స్వాగతసభలో ప్రకటించారు. న్యూఢిల్లీలో బిందరాజ్యాల సమన్వయ సంస్థ సమావేశాలకు హాజరవుతున్న 50 దేశాలకు ప్రతినిధులలో కలసి శ్రీ వాజపేయీ ఇక్కడ ఒక రోజు గడిపేందుకు వచ్చారు. శ్రీ వాజపేయీ శ్రీ ఫెర్నాండెజల గౌరవార్థం ఈ సభ ఏర్పాటుచేయబడింది.

సమన్వయ సంస్థ సమావేశం తృప్తికరంగానే సాగుతున్నదని విజయవంతంగా ముగియగలదని ఆశిస్తున్నానని శ్రీ వాజపేయీ చెప్పారు. ఈ సభకు హాజరయిన ప్రముఖులలో శ్రీ షేక్ అబ్దుల్లా, మాజీ సభాపతి శ్రీ ఆబిద్ అలీ గనీలు, కాంగ్రెసేతర పార్టీల నాయకులు వున్నారు. ప్రభుత్వం మారిన కారణంగా అసలు ఢిల్లీలో ఈ సమావేశం జరుగుతుందా, అని కొందరు సందేహపడ్డారని, కాని నిజానికి విదేశమంత్రి మినహా మరేమీ మార్పులేదని శ్రీ వాజపేయీ స్పష్టం చేశారు.

"ఇటీవలి ఎన్నికలు అంతరంగిక సమస్యల ఆధారంగా జరిగాయి. విదేశాంగ విధానం ప్రస్తావనే రాలేదు. కనుక పొరబాటు అభిప్రాయాలకు తావులేదు. పెరుగు దేశాలతో సంధానం పటిష్టం చేసుకోవాలని ప్రభుత్వం అనుక్తితో వున్నది. నేపాల్ రాజు, బాంగ్లా విదేశ మంత్రి, పాకిస్తాన్ ప్రధాని దూతలు మనదేశం వచ్చారు. మన విధానం మనం జీవిస్తూ పాటుగువారిని కూడా జీవించనివ్వడమే."

"రెండు ప్రధానాంశాలలో స్థైర్యతను కట్టుబాటు చేసుకోవాలని, ఆర్థిక సంబంధాలు మెరుగుపరచుకోవాలని భారత్ ఆకాంక్ష. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వాడకం చేయాలని ప్రభుత్వం గట్టిగా విశ్వసించుకున్నది. జనసంఘం అణ్వస్త్రాలు కావాలని కోరిందిగదా, అని కొందరు నాకు గుర్తుచేస్తున్నారు. కాని వారికి నా సమాధానం జనసంఘం మరిచిపోండి, జనతాపార్టీ గురించి మాట్లాడండి, అని మాత్రమే. గతాన్ని మేము మా వెనక ఆక్కడే వదలివేశాం. వర్తమాన కాలంలో వుంటూ భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ వుంటాం. కలసి కట్టుగా పనిచేస్తూ దేశ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభిద్దాం."

"మా పార్టీవారిలో నిజమయిన మార్పు వచ్చిందా లేదా అని కొందరికి సందేహం కలుగవచ్చు. కాని సోషలిజం, సెక్యులరిజం మా లక్ష్యాలుగా పూర్తి బాధ్యతతో మేము అంగీకరించామని స్పష్టం చేయదలిచాను."

"బహిరంగ ప్రభుత్వం"

తంతి—తపాల శాఖమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మాట్లాడుతూ జనతాపార్టీ "బహిరంగ ప్రభుత్వాన్ని" నడుపుతుందని జనానికి నిజం చెబుతుందని వారిని తప్పుదారి బట్టించదని చెప్పారు. 1975 జూన్ 25న జరిగినది ఆకస్మిక పరిణామం కాదని అంతకు ముందు జరుగుతూవచ్చిన తతంగం తుది రూపమేనని అన్నారు. కలిసివచ్చిన చట్టాల క్రింద నేరారోపణ లేకుండా జైళ్ళలోకి నెట్టబడ్డారని, ఒక వర్గాన్ని ఇలా హింసిస్తూంటే తటస్థవాదం మనదనంగా కూర్చున్నారని ఆరోపించారు. 30 ఏండ్లుగా ఇలా సాగుతూ చివరకు 1975 జూన్ పరిణామాలు సంభవించాయని వివరించారు. గత కొద్ది సంవత్సరాలుగా మరుగున పడి పోయిన విలువలు, ఆశయాలు పునరుద్ధరించబడితే నవసమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. శ్రీమతి ఇందిరాగాంధి పదేండ్ల పాలనలో కటిక దరిద్రుల సంఖ్య 27 కోట్ల నుంచి 42 కోట్లకు పెరిగిందని తెలిపారు. 250 వేల గ్రామాలకు త్రాగునీరు లేక పోవడం సిగ్గుచేటని విమర్శించారు.

జులైలోగా నాగార్జునసాగర్‌వద్ద కొత్త జలవిద్యుత్ కేంద్రం ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10: రాష్ట్రంలో నిర్లక్షిత విద్యుత్ కొరతను పరిష్కరించేందుకు గాను పారిశ్రామిక ప్రతినిధులు, రాష్ట్ర విద్యున్మండలి అధ్యక్షుడు శ్రీ వార్డు తాతారావు తమ కార్యదర్శి శ్రీ రావు సాంకేతికతో ఒకటి రెండు రోజులలో ఒక సమావేశాన్ని నిర్వహించి పని వుమ్మడి వారంగా శ్రీ జి. సంగమేశ్వరరావు శనివారం చెప్పారు.

రాష్ట్ర వాణిజ్య పారిశ్రామిక మండలి సమాజ్ 10 వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు:

రాష్ట్రంలో ఈ ఏడాది వర్షాలు లేక్కువ పడటం వలన విద్యుత్ కొరత ఏర్పడింది. ఇలా ప్రతి వేసవి కాలం వచ్చేటప్పటికి విద్యుత్ కొరత ఏర్పడుతోంది. ఇది పెద్ద సమస్యగా తయారయింది. విద్యుత్ కొరతను నివారించేందుకు మన రాష్ట్రంలో పెద్ద థర్మల్ కేంద్రాలు నిర్మించినప్పటికి ఈ సమస్య తీరటం లేదు. ఈ జూన్, జులై మాసాలలో నాగార్జునసాగర్‌లో కొత్తగా జలవిద్యుత్ కేంద్రం మరియు, కొత్త గూడెంలో రెండు యూనిట్లను ప్రారంభించబోతున్నాము. శ్రీ వెంగళరావు చెప్పారు. మాచ్‌ఖండ్ ప్రాజెక్టుకు వెచ్చించే ఖర్చు శ్రీశైలం ప్రాజెక్టు ఖర్చుపెట్టినట్లయితే మన రాష్ట్రానికి విద్యుత్ సమృద్ధిగా లభించేది అని ఆయన అన్నారు.

'మన రాష్ట్రం పారిశ్రామికంగా బాగా అభివృద్ధి సాధించింది. ఈ తరుణంలో పారిశ్రామిక వేత్తలు, కార్మికులు సమ్మెలు, లాకౌట్లు చేయకుండా చూడాలి' అని ముఖ్యమంత్రి అన్నారు.

భూసంస్కరణ చట్టం, పట్టణ భూ పరిమితి చట్టంవలన పారిశ్రామికుల స్థలాల మిగులాంబంధులకు సరైన నష్టపరిహారం చెల్లించకుండా నష్టపరచే అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టబోతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

తొలుత సమాజ్ పూర్వపు అధ్యక్షుడు శ్రీ జి. ఎం. నూర్బా సభలో ప్రసంగించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆహారధాన్యాల సేకరణను విస్తృతం చేయటానికి దేశమంతటికి ఒకేమండలం ఏర్పాటుచేయాలని సూచించారు.

దీనివలన రైతులకు మంచిగిట్టుబాటు ధర లభిస్తుంది. దానితోపాటు వాడకందారులకు కూడా మంచిరకం బియ్యం సరసమైన ధరకు లభించే అవకాశం వుందని ఆయన అన్నారు. 1976–77 సం॥ రాష్ట్రంలో 13.50 లక్షల టన్నుల ధాన్యం సేకరించటం జరిగిందని ఆయన చెప్పారు.

సమాజ్ నూతన అధ్యక్షుడు శ్రీ మల్లిపూడి పరీక్షిత్ ప్రసాద్ ప్రసంగిస్తూ, ప్రస్తుతం కేంద్రంలో జనతాపార్టీ అధికారంలో వుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తోంది. ఇప్పుడు కేంద్ర రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు లేకపోయినట్లయితే సమస్యలు దెబ్బతింటుందన్నారు. ఈ పరిస్థితి రాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కొత్త వాతావరణాన్ని తట్టుకొనేందుకు పారిశ్రామిక వాణిజ్యవర్గాలు స్వాంతంగా పరిశీలించి తమ కార్యక్రమాలు ఉన్నతంగా రూపొందించుకొనటానికి చర్యలు తీసుకోవాల్సి వుందని ఆయన చెప్పారు.

నగర వార్తలు

ప్రజల మనోభావాలతో పార్టీ లెక్కచేయకుండా పునర్నిర్మాణ కార్యక్రమాలతో ముందుకు సాగించేందుకు పార్టీ నం. 5 (గోషామహల్)లో పౌర సంస్థేమ సంఘం స్థాపించబడినది. స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ దిగువవారు కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికయినారు. ప్రధాన సలహాదారుడు: శ్రీ పి. రామారావు (ఎం. ఎల్. సి.), సలహాదారులు: సర్వశ్రీ శంకరరావు బిలోకర్, జి.నారాయణరావు, ఎం. శామ్‌రావు అధ్యక్షుడు: శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు గణేశ్‌సింగ్, ఎ. వెంకటేశ్వరరావు, ఆర్. ఉదయశంకర్, టి. రామస్వామి, ఒంకార్, జి. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి: శ్రీ జె. పురుషోత్తం, కోశాధికారి: శ్రీ ఎస్. ఈశ్వరయ్య, కార్యదర్శులు: శ్రీమతి శమంతకరెడ్డి, సర్వశ్రీ ఎ. జె. విఠల్‌రావు, జి. సుబ్రహ్మణ్యం, జి. డి. శంకర్‌రావు, వ్యవస్థాపక కార్యదర్శి: శ్రీ పి. దేవేందర్, ప్రచారవిభాగ కార్యదర్శి: శ్రీ ఎస్. ఎం. సలీం, గ్రంథాలయ కార్యదర్శి: శ్రీజి. సోమేశ్వర్, సాంస్కృతిక కార్యదర్శి: శ్రీ వి. కె. మిశ్రా, సాంఘిక కార్యదర్శి: శ్రీ పి. ఈశ్వరరావు, క్రీడల కార్యదర్శి: శ్రీ కె. మాధవరావు వారితో పాటు 50 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయినారు.

* * *

ఇ. సి. ఐ. ఎల్. ఉద్యోగులు ఇటీవలనమావేశమై 'జనతా సర్కిల్' ఒకటిని ఏర్పాటు చేసుకొన్నారు.

నిర్బంధపిపిజిట్ పథకాన్ని తీసివేయాలని కార్మికులకు 8.33 శాతం బోనస్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ దిగువ వారు కార్యవర్గానికి ఎన్నుకోబడినారు. కన్వీనర్లు: శ్రీ కె. పి. రావు, కార్యదర్శి: శ్రీ వి. కృష్ణమోహనరావు, వ్యవస్థాపక కార్యదర్శులు: శ్రీ పి. వెంకటరత్నం, శ్రీ జి. నర్సింగరావు, శ్రీ బి. బవన్న, కోశాధికారి: శ్రీ బి. పాండు, సలహాదారుడు: శ్రీ కె. రామారావు.

* * *

సింథటిక్ (డ్రగ్స్) ప్లాంట్, (హైదరాబాద్) యాజమాన్యానికి అక్కడ పనిచేస్తున్న కార్మికుడు శ్రీ పి. సత్యనారాయణకు సంధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కార నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి నివేదించింది.

మద్రాసులో కొత్త మంత్రులకు ఘన స్వాగతం

మదరాసు, ఏప్రిల్ 10: కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రాజనారాయణ, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ పి. రామచంద్రన్ ఆదివారం ఉదయం ఢిల్లీనుంచి యిక్కడికి వచ్చినప్పుడు కోలాహలంగా స్వాగతం యివ్వబడింది.

మంత్రులు విమానం నుంచి దిగటంతోనే జనతాపార్టీ వలంటీర్లతోనూ పెద్ద జనసమూహం వారిని చుట్టుముట్టి జయధ్వానాలు చేశారు. అభిమానులు వారిని ఎత్తుకొని పెళ్ళ టాపులేని కారులో కూర్చోపెట్టారు. కేంద్ర మంత్రులుగా వరసగా స్వీకారం చేసిన తరువాత వారు నగరానికి రావటం యిదే ప్రథమం.

ఈ సందర్భంలో బాండు వాద్యం ఆలాపన చేయబడింది.

జనతాపార్టీ పార్లమెంటు సభ్యులు శ్రీ మధులిమాయే, శ్రీ వి. దండాయుధపాణి గూడ ఢిల్లీనుంచి అదే విమానంలో వచ్చారు.

బీహార్‌లో డాక్టర్ల సమ్మె

పాట్నా, ఏప్రిల్ 10: బీహారులో ప్రభుత్వ నిర్వహణలోని మూడు పెద్ద ఆస్పత్రులకు—పాట్నా, రాంచీ, దర్భాంగ—చెందిన జూనియర్ డాక్టర్లు లుంకా ఎయిర్ ఆస్పత్రి సిబ్బంది అంతా 1200 మంది తమ కోర్కెల సాధనకు గాను నిరవధిక సమ్మె ప్రారంభించారు. వీరి సమ్మె మూలంగా వైద్య సేవలకు అవరోధం ఏర్పడింది.

అప్పుడు ఆస్పత్రులలోను, ఆస్పత్రుల వెలుపల జరిగే వైద్య సేవలు స్తంభించిపోయాయనీ, మామూలుగా జరుగవలసిన శస్త్రచికిత్సలు రద్దు చేయబడ్డాయనీ పాట్నా మెడికల్ కాలేజి ఆస్పత్రి వర్గాల వారు చెప్పిన దానిని బట్టి తెలియవచ్చింది.

సి. ఎఫ్. డి. ప్రధాన కార్యదర్శిగా శంకరగిరి నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: ప్రజాతంత్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ శంకరగిరి నియమించబడ్డారు. పార్టీ విడుదల చేసిన పత్రికా ప్రకటన ఈ సంగతి తెలియచేసింది.

ఇప్పుడు ఈ పార్టీకి ఉన్న ఇద్దరు ప్రధాన కార్యదర్శులతో కలసి మూడవ వారుగా ఈయన నియమించబడ్డారు. ఈయన దక్షిణాది రాష్ట్రాలలో పార్టీ వ్యవహారాలు చూస్తారు.

త్వరలో ఎన్నికలు! కేంద్రమంత్రిసూచన

అలీఘడ్, ఏప్రిల్ 10: లోక్‌సభ ఎన్నికలద్వారా రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరిపే విషయమై శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన సూచనను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ చెప్పారు.

రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కొనసాగటంలో రాజ్యాంగసంబంధమైన న్యాయ సంబంధమైన సమస్యలు పెడుమూటం మాత్రమేకాక రాజకీయమైన నీతికి, ప్రజాస్వామిక విలువలకు సంబంధించిన పెద్ద సమస్యలుగూడా విడుదలవుతాయని ఇక్కడ చేసిన ఒక ప్రకటనలో న్యాయశాఖ మంత్రి తెలిపారు.

కర్నూలు జిల్లా: వ్యవసాయ పద్ధతులు మెరుగుపరచటానికి 14 గ్రామాలు ఎంపిక

కర్నూలు, ఏప్రిల్ 10: ఈ జిల్లాలో వ్యవసాయ పద్ధతులు మెరుగు పరచేందుకు 14 గ్రామాలను ఎంపిక చేశారు. దీని కొరకు దుర్గిక్ష ప్రాంతాలలో సహాయం అందజేయు పథకం క్రింద రు. 15 లక్షలు సమకూర్చబడినట్లు వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ నరసింహారావు విలేకరులకు చెప్పారు. ఒక లక్షనుండి లక్షా నలుబది వేల ఎకరాలలోగా పరిపాటు చేయబడుతుంది. 300 టన్నుల వరి విత్తనాలు, విరుపులు, క్రిమి సంహారక మందులతోపాటు సరఫరా చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. (సం. వి.)

పత్తిలారీకి అగ్నిప్రమాదం: రు. 1,25,000లు నష్టం

కర్నూలు, ఏప్రిల్ 10: రాయచూర్‌నుండి కర్నూలుకు పత్తి చేరవేస్తున్న లారీ ఒకటి గురువారం అర్ధరాత్రి అగ్నిప్రమాదానికి గురయింది. ఈ ఉదంతం శుక్రవారం 15 కి. మీ దూరంలోని దూపాడు, వెల్దుర్తి వద్ద జరిగింది.

లారీ సుమారు ప్రతి లోడ్ చొప్పున 100 టన్నుల పత్తి తీసుకొని వెళుతోంది. సమాచారం అందిన వెంటనే కర్నూలు అగ్నిమాపక సిబ్బంది కొంత సరుకుతో పాటు లారీ ఇంజను, స్టెరు ఒకటి అగ్నికి ఆహుతి అవకుండా కాపాడాయి. సుమారు రు. 1,25,000 లు నష్టం వాటిల్లి ఉండవచ్చునని అంచనా. పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. (సం. వి.)

సుబ్రహ్మణ్యస్వామి ఆర్థిక పథకం

హైదరాబాదు, ఏప్రిల్ 10: భారత ఆర్థికవ్యవస్థ పునరుజ్జీవనానికి 14 సూత్రాల పథకాన్ని తాను ప్రధాన మంత్రి శ్రీమొరార్జీ దేశాయ్‌కి సమర్పించానని జనతా పార్టీ నాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి తెలియజేశారు. 9వ తేదీన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం నాడు తాను ప్రధాన మంత్రిని కలుసుకోబోతున్నానని చెప్పారు.

"ఈ పథకం అనుసరించి బట్టల ధరలు, రైల్వే చార్జీలు, పెట్రోలు ధర వెంటనే తగ్గుతాయి. ఆహారం, వంట నూనెలు, కూరగాయల ధరలు అనుచితంగా పెరగకుండా వాటిపై విధా వుంచబడుతుంది. ఐదవ ప్రణాళికను వెంటనే తిరుగదోడాలి. పదేండ్లలోగా పూర్తి ఉపాధి కల్పన, స్వావలంబన సాధించగలగాలి. వరదతి బిగించు నిర్బంధ డిపాజిట్, వేతన స్తంభన రద్దు కావాలి. ఇవన్నీ జరిగితే ప్రజలలో తిరిగి విశ్వాసం నెలకొంటుంది.'

'బాగుకులలో దాచుకున్న నిధులపై పన్ను విధించబోదరు. ఈ నిధంగా చేస్తే ఉత్పత్తికి దోహదం చెయని ఖర్చు చెయ్యకుండా ప్రజలకు పన్నుచెల్లించవచ్చు. పన్నుల చట్టాలన్నీకూడా న్యాయసమీక్షించాలి.'

'ఆణుశక్తి, బొగ్గు ప్రాతిపదికగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఒక విస్తృత కార్యక్రమం రూపొందాలి. మహాడెండ్లలో 8 వేల మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయవచ్చు.'

'దేశంలో అన్ని మార్కెట్లు వీకీకరణ జరగాలి. నుండలాల వద్ద తివలవధరలలో ఎగుడు దిగుడులు బర్తర్తాయి. దేశమంతా ఒకే మార్కెట్‌గా ఏర్పడాలి. 1980 నాటికి దేశానికి 16 కోట్ల టన్నుల ఆహారం అవసరం భూగర్భ జలసంపదను వెలికితీసి పెద్దఎత్తున వ్యవసాయానికి వాడాలి. అన్ని పదుంపు జాతీయం చేయాలి. పదేజలాల కేటాయింపులలో రాష్ట్రాలకు హక్కునివ్వరాదు.'

'ప్రయివేటు పరిశ్రమలు అన్నిటినీ జాతీయంచేయడం మంచిదికాదు. మరి తీవ్ర పరిస్థితులలో మాత్రమే అవసరమంటే వాటిని చేయాలి. ప్రభుత్వరంగం ఇతర రంగాలను శాసించేస్థితిలో వుండకూడదు. అధికారులకు సర్వాధికారాలు వప్పగించకూడదు."

"మా పార్టీలో ఆవిధేయవరులు ఉన్నత స్థానాలు ఏమించరనే నా విశ్వాసం త్వరలోనే పార్టీకి ఎన్నికలు జరుగుతాయి అవినీతిపరులికి ప్రాముఖ్యంగల స్థానం ఇవ్వకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటాము. ప్రభుత్వాన్ని నిర్మాణాత్మకంగా నిమర్శించడంలో ప్రతిపక్షం పాత్ర ముఖ్యమైనది పాత్రను నిర్వహించాలి. అర్హులిస్తులు ఎలాంటి ఇతర పనులకుబడులకు లొంగిపోకుండా వారికి చాలినంతగా వేతనాలివ్వాలి. దూరదర్శన్, ఆకాశవాణికు మూడు విభాగ లుండాలి. ఒకటి ప్రభుత్వానికి, మరొకటి వాణిజ్య అవసరాలకు, మూడవది ప్రజలకు.

"80 ఏండ్ల యువకుడు"

శ్రీ మురార్జీ దేశాయ్ నిజానికి 80 ఏండ్ల యువకుడుగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఈ గోష్ఠిలో పరిచయం చేశారు. ఆయన నిర్మొహమాటగా మాట్లాడుతూ మనకు ఆశ్చర్యపడుతున్నామనిపిస్తున్నారు. ఆయనకు అవగాహనాశక్తి ఎక్కువని మన యోచనలను సమన్వయపడడం బాగా తెలుసునని చెప్పారు.

ఐదేళ్ల ద్రవ్యం నిల్వలు ప్రస్తావిస్తూ శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం పరమ

వరంగల్లులో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

వరంగలు, ఏప్రిల్ 10: ప్రపంచ ఆరోగ్య దినం వరంగల్లులో ఎం. జి. ఎం. ఆసుపత్రి, వైద్యశాఖ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యాన 7 వ తేదీన జరిగింది. వైద్య వృత్తికి చెందిన అనేక మంది స్త్రీలు, పురుషులు, ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఎం.జి. ఎం. ఆసుపత్రినుండి కాకతీయ వైద్య కళాశాల వరకు సాగిన పూరేగింపులో పాల్గొన్నారు.

తరువాత జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టరు శ్రీ ఎస్. రాయ్ రోగనిరోధక చర్యలను చేపట్టి పిల్లలను వ్యాధులనుండి కాపాడుతున్నందుకు ఈ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంలో ప్రచురించిన ప్రత్యేక సంచికను విడుదల చేశారు. కాకతీయ విశ్వ-విద్యాలయం ఉపాధ్యక్షుడు డా. కె. వెంకట్రామయ్య వైద్య ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ రాబోయే సంవత్సరాలలో వైద్య శాస్త్రానికి యింకా ఎక్కువ పరిగణన లభించగలదని అన్నారు. వైద్య కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను అధికం చేయడానికి కాకతీయ విశ్వవిద్యాలయం సహకరిస్తుందని వాగ్దానం చేశారు. డా. నారాయణరెడ్డి వందన సమర్పణ చేశారు. వైద్య కళాశాలకు చెందిన 14 శాఖలు వైద్య ప్రదర్శనలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి.

కోసిగిలో కలరా: ఇద్దరి మరణం

కర్నూలు, ఏప్రిల్ 10: కర్నూలు జిల్లా ఆదోని తాలూకాలోని కోసిగి ప్రాథమికారోగ్య కేంద్రంలో వ్యాధిగ్రస్తులైన ఇద్దరు మరణించారు. వారికి కలరా సోకినట్లు అనుమానింపబడుతున్నది.

చేనేత పరిశ్రమ అభివృద్ధికి చర్యలు: ధారియా హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: వికేంద్రీకరించబడి వున్న చేనేతరంగం క్రమపద్ధతిలో శీఘ్రంగా అభివృద్ధి చెందడానికి చేనేత పరిశ్రామిక వ్యాయమంయిన ప్రతిఫలం ముట్టచెప్పడానికి కొనుగోలుదారులకు సరసమయిన ధరలకు వస్త్రాలు గల బట్టలను లభించజేయడానికి వీలుగా క్రొత్త ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వాణిజ్య, పౌర సరఫరాల శాఖామంత్రి శ్రీ హామన్‌ధారియా, 9వ తేదీన ఇక్కడ ప్రథమ అఖిలభారత చేనేత వస్త్ర ప్రదర్శనలో ప్రకటించారు. ఈ ప్రదర్శనకు ఆయన అధ్యక్షత వహించారు. తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి ప్రారంభోత్సవం గావించారు.

శ్రీ ధారియా తమ ప్రసంగంలో ఇంకా అన్నారు

"చిన్నతరహా, కుటీర పరిశ్రమల పెరుగుదల జరగాలని జనతాపార్టీ గాఢంగా వాంఛిస్తున్నది. ఇందుకు చేనేత జవుళి పరిశ్రమ ముఖ్యమయిన పాత్ర నిర్వహించవలసి వున్నది. పిల్లలు, మరమగ్గాలు, చేమగ్గాలు, బాదీ నున్నగు వాటి మధ్యగల పరస్పర సంబంధాలను స్పష్టంగా నిర్వచించవలసిన సమయం ఆసన్నమయింది. నిరుద్యోగం, నిమయదారుల అవసరాలు, ఎగుమతులపై పెరుగుదల, భిన్న వర్గాల జీవన పరిస్థితుల బాగుకోసం వంటి సమస్యలను దృష్టిలో వుంచుకుని ఇది జరగాలి. ఇందుకు పెద్దఎత్తున ఖర్చు అవసరమే. కేంద్రం ఇందుకు సాయిలో సగం వరకు కూడా కావాలి. చేనేత పరిశ్రామికులకు తగు సహాయం అందజేయడానికి, పరపతి కల్పనకు కొన్ని చర్యలు ప్రారంభమయినందుకు హర్షిస్తున్నాము."

"ఫైబర్స్ మార్కెటింగ్ సంస్థ జనతా రాష్ట్ర, జాతీయ సాయిలో పనిచేస్తూ గావించాలి. క్రొత్త చేనేత వస్త్ర విక్రయశాలలను తెరవాలి. నిమయదారుల అభిరుచులు కనుగుణంగా వస్త్రాలను సరఫరా చేయాలి."

"విదేశీ మార్కెటింగ్ పాలసీ తట్టుకోవాలంటే మారుతున్న పద తులు, అలవాట్లకనుగుణంగా మనలుకోవాలి. అదేవిధంగా ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా నుండుగానే వూహించుకుని కూడా క్రొత్త క్రొత్త సమాహారాలలో బట్టలను వారికి అందజేయాలి."

"ఈ ప్రదర్శన ఎంతో వైవిధ్యం, భిన్నత్వం గల విశాల భారత దేశంలో జాతీయ సమైక్యత పెంపొందించడానికి జరిగిన ప్రయత్నంగా భావిస్తున్నాను. భిన్నప్రాంతాల ప్రజల మధ్య కళలు, చేతివృత్తులకు సంబంధించి పరస్పర అవగాహనావృద్ధి కలిగి సాధనంగా ఉపకరిస్తుంది. యువతరానికి ఈ దుస్తులు ప్రత్యేక ఆకర్షణ. వారికి ఇవి నచ్చుతాయి."

త్రిపురారికి అగ్నిప్రమాదం

కర్నూలు, ఏప్రిల్ 10: కర్నూలు జిల్లా త్రిపురారి గ్రామంలో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఉదంతం శుక్రవారం 15 కి. మీ దూరంలోని దూపాడు, వెల్దుర్తి వద్ద జరిగింది.

EDUCATIONAL

ఎం. ఏ., బి. ఏ., బి. కాం. (మైసూరు) పరీక్షలకు ప్రత్యేకంగా ఎకనామిక్స్ (సంబంధిత సబ్జెక్టులుగా పాఠములు నేర్పబడును. ప్రాస్పెక్టస్ కొరకు రాయండి. ప్రాస్పెక్టస్ రెండు రూపాయలు (ఎం.ఒ. Shanthi Tutorials, Hanumanpet, Vijayawada-3

రేడియో టుయినింగ్

రేడియోమెకానిక్‌గా పనిచేయుటకు రేడియో ట్యూనింగ్ పాసు సర్టిఫికెట్ 10th ఆపైన వారు అడ్మిషన్ పొందుటకు అండ్ ప్రాస్పెక్టస్‌కు రు1 M.O పంపండి. Principal, S.R.E College, Govt Licenced, Donka Road, Guntur.2.

మూలశంకరు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేపనముతో చికిత్సను పొందండి — శస్త్రచికిత్స అవసరములేదు!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖ

Letter No. DB/D3/F.WG/24/JT/1505M dated 31.3.77

మైనరు ఇరిగేషన్ పథకము

టెండరు నోటీసు నెం. 59/76-77

ఈ క్రింది పనులకు వేర్వేరుగా సీలుచేసిన టెండర్లను మేనేజింగ్ డైరెక్టర్ ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు పశ్చిమగోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారికి, వారి కార్యాలయంలో 7—5—77 సా. 3—00 గంటల వరకు రిజిస్టర్డ్ క్లాసు I కాంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. మరియు తేదీరు పై పనులకూ అర్హతగల కాంట్రాక్టర్లనుండి కూడ వారి సామర్థ్యము, యోగ్యతలు తెలియజేస్తూ టెండర్లు పెట్టినచో పరిశీలించబడును.

క్ర.నెం.	పనిపేరు	ఎరావులు			సెక్యూరిటీతో	
		బ్యాంకు డిమాండు డ్రఫ్టు రూపంలో	బ్యాంకు గ్యారంటీ రూపంలో	పూర్తి చేయు కాలము	టెండరు పెడ్యూలు వెల	[illegible]
	జల్లేరు రిజర్వాయరు నుకుము—పశ్చిమ గోదావరి జిల్లా, పోలవరం తాలూకా, అలివేరు సమీపంలో.					
1.	రీచి కి.మీ. 0.00 నుండి 0.30 కి.మీ వరకు [ఎడమ పార్శ్వము] + 219.60 మీ లెవల్ వరకు మట్టి డాము నిర్మాణము.	56000	37000	ఎల్. 15 ఎన్ నెలలు	62—55	
2	—డిటో— —డిటో— రీచి కి.మీ. 0.30 నుండి 0.50 కి.మీ [కుడిపార్శ్వము]	51000	34000	ఎల్ 15 ఎన్ నెలలు	62—55	

1. టెండర్లను సీల్డ్ కవర్లలో మేనేజింగ్ ఇంజినీర్ ఇరిగేషన్ సర్కిల్ ఏలూరు పశ్చిమగోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారి అడ్రసుకు పంపవలెను. టెండరు కవరుపై పనులు టెండరు పేరు, పనిపేరు స్పష్టంగా వ్రాయవలెను.
2. టెండరు పెడ్యూళ్లకు దరఖాస్తులు స్వీకరించుటకు చివరితేది 28—4—1977.
3. టెండరు పెడ్యూళ్ల ఖరీదును 882 P.W. Remittances P. W. III Other Remittances శీర్షికతో ఎక్జిక్యూటివ్ ఇంజినీర్, గోదావరి స్పెషల్ డివిజన్, ఏలూరు పశ్చిమ గోదావరిజిల్లా పేర్న ఒక ప్రామిసరీ నోటుతో జమచేసి, వెలకట్టిన టెండరు పెడ్యూలు కొరకు దరఖాస్తు పంపవలెను. కాంట్రాక్టరు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన రుజువు, టెండరు పెడ్యూళ్లు కోరు సమయానికి దరఖాస్తుకు జతపరచవలెను.
4. టెండరు పెడ్యూళ్ల వివరణగా మేనేజింగ్ ఇంజినీర్ వారి ఆఫీసు, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు వారి కార్యాలయంలో 30—4—77 నుండి 3—5—77 వరకు పనిదినములు.
5. ఏ కారణము చూపకుండా ఏ టె

ఆహార సంస్థ గోదాములకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10: ఇక్కడకు 20 కి. మీ. దూరంలోని కొంపల్లె గ్రామంలో భారత ఆహార సంస్థ (ఎఫ్. సి. ఐ.) సహకారంతో నిర్మితమయిన గోదాముల సముదాయానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సముదాయాన్ని నిర్మాణానికి కృషిచేసిన ఎఫ్.సి.ఐ. సీనియర్ జోనల్ మేనేజరు శ్రీ వేణుగోపాల్‌ను ఆయన అభినందించారు. మనరాష్ట్రం ధాన్యాగారమని ప్రతిష్ఠ చెందింది. ధాన్యం నిల్వచేయటానికి తగినన్ని గోదాములు లేవు. వాణిజ్య బాంకులు ఎఫ్. సి. ఐ. మరిన్ని గోదాములు నిర్మించేందుకు ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు.

1976 లో గణనీయమైన సేవలుచేసిన ఎఫ్. సి. ఐ. ఆంధ్రప్రదేశ్ సిబ్బందికి శ్రీవెంగళరావు ప్రోత్సాహక అవార్డులు బహూకరించారు.

ఈ గోదాముల సముదాయం నాలుగు యూనిట్లు నిర్మితమయ్యాయి. ఒక్కొక్కదాంట్లో 2,500 టన్నుల ధాన్యం నిల్వచేయవచ్చు. దీనికి ఆంధ్రబాంకు ఆర్థిక సహాయం అందజేసింది.

ధాన్యం నిల్వలకు ప్రభుత్వం తగినన్ని గోదాములు నిర్మించలేదు. ఇది పెద్ద సమస్యగా తయారవటంతో ఎఫ్. సి. ఐ. ప్రయివేట్ పారిశ్రామికులను ప్రోత్సహించి వారిచేత గ్రామీణ ప్రాంతాలలో గోదాములు నిర్మింపస్తుంది. వాటిని ఎఫ్.సి.ఐ. వాడుకుంటుంది. ఆ పారిశ్రామికులకు చౌరసు అడుగు ఒకటికి 40 నుండి 50 పైసలు వరకు అద్దె ఇస్తుంది. ఈ పథకం క్రింద ఎఫ్. సి. ఐ. 122 మంది పారిశ్రామికుల చేత్తులతో 7.13 లక్షల టన్నుల ధాన్యం నిలువచేయగల గోదాముల నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకొంది. వాణిజ్య బాంకు వాటి నిర్మాణానికి రుణాలు మంజూరు చేయటానికి సంసిద్ధత వెల్లడించాయి.

విగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎన్.రాజా ఈ కొత్తగా నిర్మింపబడిన గోదాములకు సంబంధించిన సాంకేతిక నివేదిక చదివారు. రాష్ట్ర సివిల్ సప్లయిల కమిషనరు శ్రీ కె. సుబ్రమణ్యం సభకు అధ్యక్షత వహించారు.

ఎఫ్. సి. ఐ. (మద్రాసు) జోనల్ మేనేజరు శ్రీ వి. ఆర్. సుందరవరదన్, ప్రసంగించారు.

ఆంధ్ర బాంకు జనరల్ మేనేజరు శ్రీ కె. జి. కె. మూర్తి సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి రూపాయలు గిడ్డంగుల నిర్మాణానికి ఇవ్వటం జరిగిందన్నారు.

అంతకుముందు ఎఫ్. సి. ఐ. ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది ముఖ్యమంత్రి వరద సహాయానిధికి రు. 11,619—41లు శ్రీ వెంగళరావుకు అందజేసింది.

తొలుత శ్రీ బి. రామరాజు స్వాగతం చెప్పారు.

శ్రీ బి. అచ్యుతరాజు 'మందారమాల' ఆవిష్కరణోత్సవ సభావేదిక. నిడమర్రు నుంచి కుడికి వరుసగా—శ్రీయుతులు అచ్యుతరాజు, రామరాజు, యం. వి. కృష్ణారావు, వానమామలై వరదాచార్యులు, వి. రామచంద్రన్, జి. వి. సుబ్రమణ్యం.

మందారమాల కావ్యావిష్కరణం

హైదరాబాదు, ఏప్రిల్ 9: "ఉత్తమ కవిత్వం పూరకనే చిక్కదు. పూర్వజన్మ పుణ్యం కావాలి, మంచికావ్యం బయటికి వచ్చినపుడు ప్రజలు, ప్రభుత్వం కూడా ఆదరించాలి" అని ఈ నెల 6వ తేదీన సుల్తాన్‌బజార్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీ బి. అచ్యుతరాజు 'మందారమాల' కావ్యావిష్కరణోత్సవ కార్యక్రమానికి అధ్యక్షతవహించిన రాష్ట్ర శాసనమండలి సభ్యులు డా. వానమామలై వరదాచార్యులు అన్నారు. కవి కవిత్వాన్ని వ్యక్తీకరించిన ఆయన ప్రశంసించారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ నుండలి సుంకటకృష్ణారావు కావ్యాన్ని ఆవిష్కరిస్తూ లవ కాశాలు వచ్చినపుడే దేనికైనా రాణింపు వస్తుందని అంటారు కృషి చేయడం మానరాదని అన్నారు. కృతిని అంకితం పుచ్చుకొన్న ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ ఉపాధ్యాయుల్లో పండితులు, కవులు ఉన్నారని వారు పిటాలు మాత్రమే చెప్పకుండా శ్రీ అచ్యుత రాజువలె ఇలాంటి కృషి చేయాలని మాలిచారు. కృతిని అంకితం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో రీడర్ డా. జి. వి. సుబ్రహ్మణ్యం కావ్యాన్ని సమీక్షిస్తూ కవులలో బుద్ధివాదులు, హృదయవాదులు, నిర్వికల్పవాదులు అని మూడు రకాలని శ్రీ అచ్యుతరాజు హృదయవాదియని అన్నారు. శ్రీ రాజు సమాజాన్ని పరిశీలించే విమర్శకుడు, సంఘంలోని లోపాలను మన్నితంగా విమర్శించే హృదయశీలుడు ఉత్తమ అధ్యాపకుడు అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు—

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య డా. బి. రామరాజు ప్రసంగిస్తూ శ్రీ అచ్యుతరాజు ఉత్తమ అధ్యాపకుడు మాత్రమే కాకుండా మంచికవి పండితుడుమరుగున పడివున్న వాణిక్యంవంటి వాడని అన్నారు. నివర శ్రీ అచ్యుతరాజు తమ కావ్యంలోని కొన్ని ఖండికలను శ్రావ్యంగా చదివి వినిపించారు.—తొలత శ్రీ కె. రామచారుల సదస్యులకు స్వాగతం పలికారు.

డీగోగార్సియా వద్ద పనులు త్వరగా ముగింపునకు ప్రయత్నాలు

న్యూయార్క్, ఏప్రిల్ 10: హిందూ మహాసముద్రంలోని డిగోగార్సియా దీవిలో అమెరికా నౌకా నైమానిక స్థావర నిర్మాణం త్వరగా ముగింపదానికి అమరికా నౌకాబలం ప్రయత్నాలు సాగిస్తున్నది. 8వేల అడుగుల రన్‌వే అమర్చారు. ఇంధనం స్టోరేజి టాంకులు నిర్మించారు. ఉపగ్రహ, రేడియో సాధనాల ద్వారా వార్తా ప్రసారాలు జరుగుతున్నాయి.

భారీ విమాన వాహక నౌకలు లాకపోతలను రేవుకు కొద్ది దూరంలో లోతు నీటిలో లంగరు వేసి వుంచడానికి ఏర్పాట్లు సిద్ధమయినవి. నేలను త్రవ్వే కార్యక్రమం నిరంతరం సాగుతున్నది. శక్తి వంతమయిన ఫ్లడ్‌లైటు ఏర్పాటు చేసి రాత్రిళ్లు పనులు జరగడానికి వీలు కల్పిస్తున్నారు.

మొక్కుబడి చెలించిన రాజ్‌నారాయణ

వారణాసి, ఏప్రిల్ 9: కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రాజనారాయణ శుక్రవారం నాడు మీర్జాపూర్ జిల్లాలోని వింధ్యాచల దేవాలయం వద్ద క్షురకర్మ చేయించుకొని పవిత్ర గంగానదిలో స్నానం చేసి తన మొక్కుబడి చెలించుకున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి, వోడించే వరకు క్షురకర్మ చేయించుకొనని ఆయన యింతకుముందే ప్రకటించి వున్నారు. ఆయన యింతకు ముందే మొక్కుబడి చెలించుకొనవలసింది కాని పార్లమెంటు సమావేశం మధ్యలోనే రాకపోయారు.

జనతా-సి.ఎఫ్.డి.ల లీనీకరణ వ్యవహారం: మూర్తిరాజు వైఖరి

హైదరాబాద్, ఏప్రిల్ 9: జనతా—ప్రజాతంత్ర కాంగ్రెసు కొంతకాలం విడిగానే ఉంటాయనీ మాజీమంత్రి శ్రీ చింతల పాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు చెప్పారు రాష్ట్రప్రజాతంత్ర వ్యవస్థ నాయకుడు శ్రీ మూర్తిరాజు ఢిల్లీలో జరిగిన ప్రజాతంత్రజాతీయ స్థాయీ సంఘ సమావేశానికి హాజరై గురువారం హైదరాబాదుకు తిరిగి వచ్చారు.

బుధవారం జరిగిన సభలో చాలామంది జనతా— ప్రజాతంత్ర కాంగ్రెసు వ్యవస్థ విడిగా కొంత కాలం ఉండటమే మంచిదని వెల్లడించారని శ్రీ మూర్తిరాజు అన్నారు.

కాంగ్రెసును వదలి ప్రజాతంత్ర కాంగ్రెసులో చేరేవారికి ఇట్టి వ్యవస్థ ఉండటమే బాగుంటుందనీ, భావి భారత రాజకీయ పరిణామాలకు గూడా వీలుగా ఉంటుందని అందులోఉన్న బహు జవాబిప్రాయంగా అభిజ్ఞవర్గాల వారు చెబుతున్నారు. కాంగ్రెసును వదిలే వారు కొందరు కొంతకాలం విడిగా ఉంటున్నారు. కొందరు వెంటనే ప్రజాతంత్రలో, జనతాలో చేరే కుతూహలాన్ని వెల్లడిస్తున్నారు. ఎవరి భవిష్యత్తు ఎక్కడ ఆశాజనంగా కనిపిస్తే అక్కడ మెల్లిగా సర్దుకుంటున్నారు. జనతాలో చేరేవారికి యోగ్యతార్హతలు నిర్ణయించినట్లే ప్రజాతంత్రలో చేరే వారికి జాతీయ స్థాయీ సంఘం కొన్ని కట్టుబాట్లు పెట్టుకుంటోంది. రాష్ట్రంలో గూడా శేంద్రానికి అనుగుణంగానే నిబంధనలు రూపు తీర్చుకుంటారు. ఢిల్లీ కాంగ్రెసు ప్రజాతంత్ర సభలకువెళ్లిన రాష్ట్రప్రజాతంత్ర పార్టీ అధ్యక్షులు మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ రాజధానికి వచ్చిన తరువాత కాంగ్రెసు ప్రజాతంత్ర రాష్ట్ర స్థాయీసంఘం సమావేశమై పరిస్థితిని సమీక్ష చేస్తుంది.

కొన్నాళ్లు విడిగా ఉంచడం శ్రీ జయప్రకాశ్ చెబుతున్న దానికి భిన్నంగా లేదా అని అడగ్గా శ్రీ మూర్తిరాజు జనతాప్రభుత్వానికి కాంగ్రెసు ప్రజాతంత్ర అండగానే ఉంటుంది గదా అన్నారు. కాంగ్రెసు ప్రజాతంత్ర త్వరగా విలీనమైతే వ్యవస్థ ఒకటిగా నిష్టంగా చేసుకోవచ్చు నని జనతా వారు, తమవ్యవస్థ కొంతకాలం విడిగానే ఉంటే బాగుంటుందని ప్రజాతంత్ర వారు ఎంచుకోవడంలో ఎవరి ఆలోచనలు వారికి వున్నవని పరిశీలకులు భావిస్తున్నారు.



గోదావరి వ్యయ్‌వుడ్స్ పత్రికా నిలేఖకుల సమావేశంలో పాల్గొన్న మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎన్. వెంకయ్య, చైర్మన్ శ్రీ కె. ఎస్. ఆర్. మూర్తి, డైరెక్టర్ శ్రీ దత్, ఆంధ్రా బ్యాంకు జనరల్ మేనేజరు శ్రీ మూర్తి.

ఎమర్జెన్సీలో ఇతర దేశాలలో లైలా ఫెర్నాండెజ్ ఇక్కట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ సతీమణి శ్రీమతి లైలా ఫెర్నాండెజ్ విదేశాలలో తాను ఎన్ని ఇక్కట్లకు గురైంది పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఆమె బుధవారం ఇక్కడకు తిరిగి వచ్చారు. గడచిన పద్దెనిమిది నెలలు తాను తొమ్మిది దేశాలలో గడిపినట్లు ఆమె చెప్పారు.

ఆమె పద్నాలుగు డాలర్లు తీసుకొని భారతను విడిచిపెట్టి కెనడాలోని టోరంటోకు వెళ్లిపోయారు. టోరంటోకు చేరుకునేసరికి ఆమెవద్ద రెండు డాలర్లు మాత్రం మిగిలాయి. కాని అదనపు నిధుల విషయాల అధికారి తనకెంతో సాయం చేశాడని, తను వచ్చిన పనినిటో చెప్పగానే అతడు తన సంచులుకూడా మోశాడని ఆమె తెల్పారు.

భారత్‌ను వదిలిపెట్టేముందు తనను గూడచారి శాఖ వారు విడువకుండా వెన్నాడుతుండేవారని, ఏం ప్రమాదం వస్తుందోనని తాను వియర్ ఇండియా విమానం ఎక్కాలేదని ఆమె చెప్పారు.

వాషింగ్టన్‌లోని భారత స్థానిక మిషన్ సరసను తాను తన భర్త ఎక్కడ ఉన్నదీ చెప్పమని ఎన్నోసార్లు వాకబు చేశానని, కాని ఆయన ఎంతో నిర్లక్ష్యంగా ఉండేవారని, 'ఆయన భారత్‌లో ఉన్నారు' అని మాత్రమే ఆయన జవాబిస్తుండేవారని ఆమె తెలియజేశారు.

ఎన్నికల ఫలితాల గురించి ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించగా చెవులు రిక్కించుకుని రేడియో వింటూఉండే దాన్నని ఆమె చెప్పారు.

ఎవరో తనకు ఫోనుచేసి శ్రీ ఫెర్నాండెజ గెలిచినట్లు, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ సంజయ్ గాంధి వోడిపోయినట్లు చెప్పారని తాను మొదట ఆ విషయాలను నమ్మలేకపోయానని ఆమె తెల్పారు.

గుంటూరు జూట్ మిల్లు కార్మికుల సమ్మె విరమణ

గుంటూరు, ఏప్రిల్ 9: బజరంగ్ జూట్ మిల్లు కార్మికులు శుక్రవారంనాడు సమ్మె విరమించారు. రవాణా మంత్రి శ్రీ వేబోలు హనుమయ్య ఆధ్వర్యం చేసుకొని సమ్మె విరమణకు తోడ్పడ్డారు.

శ్రీ ధారియాకు క్రీడాకారుల సత్కారం

హైదరాబాద్, ఏప్రిల్ 10: కేంద్ర మంత్రి శ్రీ మోహన్ ధారియా ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ ఆటగాళ్ళ సంఘం శుక్రవారం ఫతే మైదాన్ క్లబ్బులోసత్కారం చేసినది. ఆంధ్ర సంఘ అధ్యక్షులు రాష్ట్రమంత్రి శ్రీ జి. రాజారాం, కేంద్ర మంత్రి క్రీడాభిమానాన్ని ప్రశంసిస్తూ ఈసంవత్సరము ఆఖరుకు ఇక్కడ ప్రపంచ పోటీల్లో పాల్గొనే ఆటగాళ్ళ శిక్షణకు కేంద్రం తోడ్పడాలని కోరారు. కేంద్ర మంత్రి శ్రీ ధారియా అధికార పదవినుంచి కారాగారానికి, కారాగారం నుంచి అధికారానికి, మారుతూ వచ్చిన మేటి క్రీడాకారుడని, శ్రీ ధారియా పోటీ ఇచ్చారు.

రైల్వే సౌకర్యం పెంచటానికి చర్యలు: దండావతే వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: రైలు బళ్ళల్లో ఇప్పుడు ఉన్న ఏర్పాట్లను సామాన్యుని ప్రయాణాలను దృష్టిలో ఉంచుకుని మెరుగు పరచడానికి కృషి జరుగుతుందని రైల్వే మంత్రి శ్రీ మధూ దండావతే తెల్పారు.

ఏప్రిల్ 10 నుండి రైల్వే సప్తాహం జరుగనున్న సందర్భంలో ఆయన జాతి నుద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ, రైల్వేల ఆదాయాన్ని ఉద్యోగుల జీతాలు చెల్లించడానికి మాత్రమే పూర్తిగా ఉపయోగించలేమని, ప్రయాణికుల సౌకర్యాలపైన కూడా డబ్బు ఖర్చు పెట్టవలసి ఉన్నదని చెప్పారు. ప్రయాణికులసత్వరావసరాలు, రైల్వే సిబ్బందికోర్కెల మధ్య తుల్యస్థితి ఉండేట్టు చూస్తామని ఆయన తెలియజేశారు.

దేశంలోని అభివృద్ధి చెందిన ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాల మధ్య ఉన్న అసమానతలను తొలగించడం మన ప్రణాళికలోని ప్రముఖమైన లక్ష్యాలలో ఒకటని, ఈ లక్ష్య సాధనకు రైలు మార్గాల రూపంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాతిపదిక సౌకర్యాలను సృష్టించాల్సి ఉన్నదని మంత్రి చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాలలో సర్వేలు జరిగి, నిధులు ఉన్నచోట త్వరగా కొత్త రైలు మార్గాలను నిర్మించడానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. సర్వేలు జరగనిచోట వెంటనే సర్వేలు ప్రారంభింపబడతాయి.

ముడి వస్తువులు సరిశ్రమలకు, పూర్తిగా తయారూ చేయబడిన వస్తువులు వినిమయ దారుల కేంద్రాలకు త్వరగా రవాణా అయ్యేట్లు తమ కార్యకలాపాలను మరింత మెరుగు పరచడానికి రైల్వే అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని మంత్రి తెల్పారు.

దిగుమతి చేసుకుంటున్న రైల్వే పరికరాలను ఉత్పత్తి చేయడానికి స్వదేశీ ఉత్పత్తిదారులకు సకల సౌకర్యాలు అందజేయబడతాయని ఆయన చెప్పారు. దీనివల్ల విదేశీ ద్రవ్యం ఆదా అవుతుందని ఆయన తెలియజేశారు.

రైల్వేలలో అవినీతి ఎక్కడ ఉంటే అక్కడ దానిని ఒక సంస్థ ద్వారా నిర్మూలించే పద్ధతిని అన్వేషిస్తామని, ఇందుకు కార్మిక సంఘాలు, ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రైల్వే వ్యవస్థ పెద్దదిగా ఉండటంవల్ల అనేక అవలోధాలు ఏర్పడి, నిర్ణయాలు జరగకపోవడం, అసమర్థత చోటుచేసుకుంటున్నాయని, ఇందుకు రైల్వే, నిర్వహణలో కొంత స్థాయిలో వికేంద్రీకరణ జరుగుతుందని, అవసరమైతే రైల్వే బోర్డు స్వరూపం తగు విధంగా మార్చబడుతుందని ఆయన తెల్పారు.

రైల్వే సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులను మళ్లీ ఉద్యోగాలలో చేర్చుకోవడానికి తీసుకున్న నిర్ణయాన్ని గురించి ప్రస్తావించి, రైల్వే ఉద్యోగులు ఈ నిర్ణయంవల్ల ఉత్సాహంతో కష్టపడి పనిచేసి రైల్వేలను బాగా పని చేయించాలని, అప్పుడువారు తమ కాళ్లపై తాము నిలబడ గలుగుతారని, అంతేగాక వారు యావత్తు దేశం యొక్క ఆర్థికాభివృద్ధికి తోడ్పడినవారవుతారని ఆయన సూచించారు.

జెయరీకి మొరాక్కో సైన్యాలు: అంగోలా ఖండన

లండన్, ఏప్రిల్ 10: జెయరీకి మొరాక్కో సైన్యాల తరలింపును అంగోలా ఖండించింది.

ఢిల్లీలో రాష్ట్ర స్పెషల్ కమీషనర్‌గా సి. బి. రావు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: శ్రీ సి. బి. రావు ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కమిషనర్ బాధ్యతను శనివారంనాడు శ్రీ సి. ఎస్. శాస్త్రి నుంచి స్వీకరించారు. శ్రీరావు టెలీవల్ దాకా కేంద్ర పారిశ్రామిక శాఖ డైరెక్టరుగా పని చేశారు శ్రీ శాస్త్రి హైదరాబాదులోని పారిశ్రామిక సౌకర్యాల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టరుగా బదిలీ అయిన సంగతి తెలిసిన విషయమే.

శ్రీ రావుకు స్వాగతం అభ్రి, శ్రీ శాస్త్రికి వీడ్కోలు ఇచ్చేందుకు గాను ఆంధ్రప్రదేశ్ అతిథి గృహంలో పెక్కు ఆంధ్ర సంఘాల వారు కలసి సన్మానసభ ఒకదానిని శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. సభకు గ్రామీణ విద్యుదీకరణ సంస్థ అధ్యక్షుడు శ్రీ బుర్రా వెంకటప్పయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ జువ్వాది చొక్కారావు ప్రసంగిస్తూ, ప్రత్యేక కమిషనరుగా శ్రీ శాస్త్రి చేసిన పనిని ప్రస్తుతించారు. ఇక్కడి ఆంధ్ర సంఘాలకు ఆయన వింతగానో తోడ్పడ్డారన్నారు. జాతీయ రాజధానిలోని తెలుగు ప్రజల కార్యకలాపాలయందు శ్రీ సి. బి. రావు కూడా బాగా శ్రద్ధ వహించి, వారికి తోడ్పడ గలరన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

శ్రీ శాస్త్రి తమను సన్మానించిన ఢిల్లీ తెలుగు వారికి కృతజ్ఞత తెలియ జేశారు. ఇక్కడి ఆంధ్ర సంఘాలన్నీ కలసి కేంద్ర సంఘం ఏర్పాటు చేసుకుని తమ కార్యకలాపాలను సమన్వయించుకోడం బాగుంటుందని ఆయన సూచించారు. తెలుగు ప్రజలలో ఐకమత్యానికి కూడా ఇది తోడ్పడగలదన్నారు.

జాతీయ పరిశోధనాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ సి. వి. ఎస్. రత్నం ప్రారంభంలో స్వాగతం చెప్పారు. శ్రీ శంకర్ వందన సమర్పణ చేశారు.

ఖమ్మంజిల్లా బలహీన వర్గాలకు రు. 4.39 కోట్ల రుణాలు పంపిణీ

ఖమ్మం, ఏప్రిల్ 10: 1976—77 సంవత్సరములో ఈ జిల్లాలో బలహీన వర్గాలకు రుణ సహాయం క్రింద రు. 4.39 కోట్లు పంపిణీచేయడం జరిగింది. సహకార పతిగిరి జనాభివృద్ధి సంస్థ, షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ వివిధ వాణిజ్య బాంకుల ద్వారా ఈ రుణాలను అందజేసాయి.

బలహీన వర్గాలకు 28 వేల భూసర్వాల ప్రదానం చేయబడినాయి.

ఖమ్మం పంచాయితీ సమితిలోని సింగరాయపాలెం పంచాయత్ సర్ (ఆఫీసు) జిల్లా కలెక్టరు శ్రీ సి. వి. ఆర్. ప్రసాద్ బుధవారం ప్రారంభోత్సవం చేస్తూ సైనికులకు చెలిమి జేశారు ఈగ్రామంలో భూమిలేని నిరు పేదలకు 43 ఎకరాలు చేయు 43 భూసర్వాలనుకలెక్టరు ప్రదానం చేశారు.

ఆర్థిక సంబంధమైన పథకాల క్రింద ఈ గ్రామంలో బలహీన వర్గాలకు రుణాలు మంజూరు చేస్తానని సభకు అధ్యక్షత వహించిన నాగార్జున గ్రామీణ బాంకు అధ్యక్షుడు శ్రీ ఎస్. మధుర బాబు హామీ ఇచ్చారు.

ధర్మవరంలో గీతామహాయజ్ఞం

అనంతపురం, ఏప్రిల్ 9: ధర్మవరం గ్రామమున సాంస్కృతిక మండలి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యమున పూజ్యపాద శ్రీ శ్రీ శ్రీ విద్యాప్రకాశ నందగిరిస్వాములవారిచే గీతోపన్యాసములు ప్రారంభించారు.

సభకు శ్రీ బి. సి. ఒబులేసు అధ్యక్షత వహించారు. శ్రీ మేడా సుబ్బయ్యశ్రేష్ఠి జ్యోతిని వెలిగించి గీతాయజ్ఞ కార్యక్రమమును ప్రారంభించారు. శ్రీ ఎస్. రామారావు స్వామిని పరిచయం చేసి స్వాగతోపన్యాసం సమర్పించారు.

గీతాయజ్ఞ కార్యక్రమం 18 రోజులు జరుగుతుంది.

స్వామివారి ఆశ్రమ కార్యదర్శి శ్రీ ఈశ్వర్ ప్రసంగిస్తూ, ఉదయం పన్నెండు గీత ప్రవచనములు సాయంకాలము గీతోపన్యాసములు జరుగునని తెలిపారు.

తొలుత శ్రీ హరనాథ్ అధికారులకు స్వాగతం పలికారు. శ్రీ రామసుబ్బారావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

విజయవాడ నగర ప్రజల 80 వ రోజు
విజయవాడ - శ్రీనగర్‌లో
ప్రతిరోజు మధ్యాహ్నం 1-30 గం.
నేతబజార్
ఆదివారం 4 ఆటలు
విజయవాడ ... అప్సర (A.C.)
వైజాగ్ ... మనోరమ (Deluxe)
గుంటూరు ... శ్రీ వెంకట్
కాకినాడ ... శ్రీదేవి (A.C.)
తండ్రి స్మగ్లర్ అయితే కొడుకు భవిష్యత్తు ఏమిటి?
ధర్మపత్నులు
కె.కె. ఫిలింస్ బ్యానర్ పై కె. బయలక్ష్మి

గుడివాడ మునిసిపాలిటీ

టెండరు ప్రకటన

ఈ దిగువ పంతకము చేసిన వారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని, తగిన పాడుపరించిన మనుంక 29—4—77 వ తేది సాయంత్రము 4.00 గంటలవరకు సీలు చేసిన టెండర్లు స్వీకరించి పదరు టెండర్లు అదే రోజు సాయంత్రము 4.15 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు పత్రములకు తేది 20—4—77 లోపుగా నిర్ణయించిన ధర మున్సిపల్ ఖజానాలో చెల్లించి పొందవచ్చును. పదరు తబ్బు బాదు యివ్వబడదు. టెండరు పత్రములు తి. 22—4—77 నుండి 28—4—77 వరకు యివ్వబడును. టెండరు డిపాజిట్లు తి. 28—4—77 లోపుగా మున్సిపల్ ఖజానాలో చెల్లించి, పదరు రశీదును టెండరుకు జతపరచవలయును. అట్లు చేయని టెండర్లు తిరస్కరించబడును. మిగిలిన వివరములు మున్సిపల్ యింజనీరుగారి కార్యాలయమునుండి ఆఫీసు పనిచేయు వేళలో పొందవచ్చును. తరువాత సాయంత్రం మున్సిపల్ ఖజానాలో చెల్లించిన టెండర్లు మాత్రమే తెల్లును. దీనిలోనుండి డ్రాప్పులుగాని, మరి ఊర్డరులు గాని, చెక్కులు గాని చెల్లవు. ధరావత్తు చెల్లించకుండా దాఖలు చేసిన టెండర్లు తిరస్కరించబడును.

షెడ్యూలు

క్ర. సం.	పని పేరు	టెండరు ధరావత్తు	తదుపరి ధరావత్తు	పని పూర్తి చేయు కాలము	షెడ్యూలు ధర
1.	మున్సిపల్ ఆఫీసు బిల్డింగు తాలూకు మొదటి అంతస్తు నిర్మాణము చేయుటకు గాను	రు. 2400	రు. 2400	8 నెలలు	రూ.పై 85.00
2.	స్కావింజర్సు కాలనీ నిర్మాణమునకు గాను	12000	12000	12 నెలలు	35.00

(సం) సి. యస్. రాజశేఖరన్, బి. ఎ.
కమిషనరు & స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ

Letter No. DB/D3/F.15 Y/VS/T/1503/M/dt. 31.3.77

మీడియం ఇరిగేషన్ పథకము

టెండరు నోటీసు నెం. 58/76-77

ఈ క్రింది పనులకు వేర్వేరుగా సీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజినీరు ఇరిగేషన్‌సర్కిల్, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారిచే, వారి కార్యాలయంలో 12—5—77 సా. 3—00 గంటలవరకు రిజిస్టరు క్లాసు 1 కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి. మరియు లేబరుపై మంచికమాండ్‌గలిగి పెచ్చు అనుభవంగల క్లాసు II కంట్రాక్టర్ల నుండికూడ వారి సామర్థ్యము, యోగ్యతలు తెలియజేస్తూ టెండర్లు పెట్టవలసిందిగా కోరికోలించబడుచున్నవి. టెండర్లు అదే దినమున సా. 4 గంటలకు హాజరుకాగోరు టెండరులు, లేక వారి అధికారం పొందిన ప్రతినిధులు సమక్షమున తెరువబడును.

నెంబరు	పనిపేరు	ధరావత్తు: బ్యాంకు డిమాండు డ్రాఫ్టు రూపంలో	ధరావత్తు: బ్యాంకు గ్యారంటీ రూపంలో	ధరావత్తు: కాంట్రాక్టు విధానము	సీల్డుటెండర్లు పూర్తి చేర్చి టెండరు చేయ షెడ్యూలు నలిసిన ఖరీదు. కాలం (వ్యవసరాదా)
వెంగలరాయ సాగరం (ఎర్ర కాల్వ రిజర్వాయరు పథకం) పశ్చిమగోదావరిజిల్లా, కొవ్వూరు తాలూకా కొంగువారిగూడెం సమీపంలో.					

పని పేర్కు

1.	తీచి కి. మీ. 0.90 నుండి 1.20 కి.మీ. వరకు (కుడి పార్శ్వము) + 86.00 మీ. లెవల్ వరకు మట్టి డాము నిర్మాణము.	51000	34000	రు. 15 ఎల్.ఎస్ నెలలు	రు.—పై 62—50
2.	—డిటో— —డిటో— తీచి కి. మీ. 1.20 నుండి 1.60 కి.మీ. (కుడి పార్శ్వం)	60000	40000	15 ఎల్.ఎస్ నెలలు	డిటో

1. టెండర్లను సీలు కవరులో సూపరింటెండింగ్ ఇంజినీరు, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు, పశ్చిమ గోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారి అడ్రసుకు పంపవలెను. టెండరు కవరుపై పని టెండరరు పేరు, పనిపేరు స్పష్టంగా వ్రాయవలెను.
2. టెండరు షెడ్యూళ్లకు దరఖాస్తులు స్వీకరించుటకు చివరితేది 2—5—77.
3. టెండరు షెడ్యూళ్ళ ఖరీదును '882 P.W. Remittances P.W. III Other Remittances' ఖాతాలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, గోదావరి స్పెషల్ డివిజన్, ఏలూరు పశ్చిమగోదావరిజిల్లా, పేర్న ఒక రెజిస్టరీలో జమచేసి, చెలానును టెండరు షెడ్యూలు కోసం పంపుదరఖాస్తుకు జతపర్చవలెను. కాంట్రాక్టరు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన రుజువును, టెండరు షెడ్యూళ్ళకోసం పంపే దరఖాస్తుకు జతపర్చవలెను.
4. టెండరు షెడ్యూళ్ళు స్వయంగా సూపరింటెండింగ్ ఇంజినీర్ వారి ఆఫీసు, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరువారి కార్యాలయంలో 5—5—77 నుండి 7—5—77 వరకు పొందవచ్చును.
5. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను నిరాకరించుటకు సూపరింటెండింగ్ ఇంజినీర్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరువారు హక్కు రిజర్వు చేసుకొనియున్నారు.

(సం) ఎస్. వి. లక్ష్మీపతిరావు,
సూపరింటెండింగ్ ఇంజినీర్,
ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు.

తేది: 31—3—1977.

పుక్కలకులను భక్తి పారవశ్యంలో ఓలలాడిస్తున్న భక్తిరస వర్ణచిత్రం!
పత్రధారి
పూర్ణంబిత్రం



కలకాలం చిత్రచరిత్రలో మానవకావ్యం!
నేటి యువతరం పోకడలకు పెట్టుమేటి సాగా తెలుగు తెర్పై చరిత్ర రూపకల్పన చూడండి!
వెంగమాంబ కథ
సుగుణ బ్యానర్స్